www.velthuru.com RNI TEL TEL/ 2019 / 78609 గురువారం

# వెలుతురు

రంగారెడ్డి। 18, జనవరి 2024

తెలుగు దిన పత్రిక

సంపుటి: 5 సంచిక: 239, పేజీలు: 12, వెల: రూ.5/-



## రన్‌వేపై భోజనం.. ఇండిగోకు 1.2 కోట్ల జరిమానా

**న్యూఢిల్లీ,(వెలుతురు):** ఇండిగోకు ఎదురుదెబ్బ తగిలింది. ఇటీవల ముంబై విమానాశ్రయంలో ఇండిగో విమానం పక్కనే రన్‌వేపై కూర్చుని ప్రయాణికులు ఆహారాన్ని భుజించిన ఘటనపై డీజీసీఏ సీరియస్ అయ్యి ఇండిగోకు రూ.1.20 కోట్లు, బాంబే ఎయిర్‌పోర్టుకు 90 లక్షల జరిమానా విధించింది. నియమాలు ఉల్లంఘించినందుకు జరిమానా విధించినట్టు డీజీసీఏ, బీసీఏఎస్ తెలిపింది. పైలట్ రోస్టరింగ్‌లో లోపాలకు ఎయిరిండియా, స్పైస్‌జెట్ సంస్థలకు తలా రూ.30 లక్షల జరిమానా విధించింది.

# రాష్ట్రానికి భారీ పెట్టుబడులు

**హైదరాబాద్‌లో అదానీ గ్రూప్ భారీ పెట్టుబడి**

**రూ.12,400 కోట్ల పెట్టుబడిని ప్రకటించిన సంస్థ**

**దావోస్ వేదికగా సీఎం సమక్షంలో ఎంవోయూలు**



**హైదరాబాద్,జనవరి17(వెలుతురు):** అదానీ గ్రూప్ తెలంగాణలో భారీ పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధమైంది. రాష్ట్రంలో పలు వ్యాపారాల ద్వారా రూ.12,400 కోట్ల పెట్టుబడిని ప్రకటించినట్లు తెలంగాణ ప్రభుత్వం తాజాగా వెల్లడించింది. ఈ మేరకు స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితో అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ భేటీ అయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడులపై ఇరువురూ చర్చించి నాలుగు ఎంవోయూలు కుదుర్చుకున్నారు. అధికారిక ప్రకటన ప్రకారం, హైదరాబాద్‌లో అదానీ గ్రీన్ ఎనర్జీ 1350 మెగావాట్ల రెండు పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్ట్‌లను ఏర్పాటు చేయడానికి రూ. 5వేల కోట్ల పెట్టుబడి పెట్టనుంది. చందనవెల్లిలో డేటా సెంటర్ క్యాంపస్‌ను ఏర్పాటు చేసేందుకు అదానీకాన్‌ఎక్స్ డేటా సెంటర్ రూ. 5వేలకోట్లు పెట్టుబడి పెట్టనుంది. అంబుజా సిమెంట్స్ లిమిటెడ్ తెలంగాణలో ఏడాదికి 6 మిలియన్ టన్నుల సామర్థ్యంతో సిమెంట్ గ్రైండింగ్ యూనిట్‌లో రూ.14వందల కోట్ల పెట్టుబడి పెట్టనుంది. తెలంగాణలోని హైదరాబాద్‌లోని అదానీ ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ పార్క్‌లోని కౌంటర్ డ్రోన్ సిస్టమ్స్, క్షిపణి అభివృద్ధి, తయారీ కేంద్రాలలో అదానీ గ్రూప్ ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ రూ.1,000 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. ఈ సందర్భంగా

## హైదరాబాద్లో ఆరాజెన్ విస్తరణ

- ఆరాజెన్‌లైఫ్ సైన్సెస్‌తో తాజా ఒప్పందం
- 2వేల కోట్ల పెట్టుబడులకు కంపెనీ అంగీకారం
- 1500మందికి కొత్తగా ఉద్యోగావకాశాలు
- దావోస్‌లో సీఎం రేవంత్ రెడ్డితో కంపెనీ సీఈవో మణి కంటిపూడి భేటీ

**హైదరాబాద్,జనవరి17(వెలుతురు):** దావోస్ పర్యటనలో ఉన్న సిఎం రేవంత్ రెడ్డి తెలంగాణకు పెట్టుబడులు ఆహ్వానించే పనిలో బిజీగా ఉన్నారు. వివిద కంపెనీల ప్రతినిధులతో వరుసగా భేటీ అవుతున్నారు. ఈ క్రమంలో తాజాగా ఆరాజెన్ లైఫ్ సైన్సెస్‌తో ఒప్పందం కుదిరింది. తెలంగాణలో ఔషధాల ఆవిష్కరణ, అభివృద్ధి సేవలను విస్తరించేందుకు ఆరాజెన్ లైఫ్ సైన్సెస్ మరిన్ని పెట్టుబడులకు సిద్ధమవుతోంది. ఈ మేరకు రూ.2,000 కోట్ల కొత్త పెట్టుబడులకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. 1,500 కొత్త ఉద్యోగాలను అందించేలా తమ ప్రాజెక్టులను విస్తరించనుంది. మల్లాపూర్‌లో ప్రస్తుతం ఉన్న సదుపాయాన్ని మరింత పెంచుకోవడానికి కొత్త పెట్టుబడులు పెడుతోంది. దీంతో ఆసియాలోనే ఔషధ పరిశ్రమకు హబ్ గా పేరొందిన హైదరాబాద్ స్థానం మరింత సుస్థిరమవనుంది. దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సులో భాగంగా ఆరాజెన్ లైఫ్ సైన్సెస్ సీఈవో మణి కంటిపూడి, ముఖ్యమంత్రి

మిగతా.. 2లో



## షిప్ బిల్డింగ్ హబ్‌గా కొచ్చి

- కొచ్చిలో రూ.4,000 కోట్ల ప్రాజెక్టులకు శ్రీకారం
- కోస్టల్ సిటీ సామర్థ్యం పెంచేందుకు కృషి
- గురువాయూరు దర్శనం అదృష్టం అన్న మోడీ
- సురేశ్ గోపి కూతురు పెళ్లికి హాజరు

**కొచ్చి,జనవరి17(వెలుతురు):** కేరళలోని కొచ్చిలో రూ.4,000 కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బుధవారంనాడు ప్రారంభించారు. ప్రధాని ప్రారంభించిన మూడు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులలో కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ 'న్యూ డ్రై డాక్, ఇంటర్నేషనల్ షిప్ రిపేర్ ఫెసిలిటీ (ఐఎస్ఆర్ఎఫ్), కొచ్చిలోని పుదువ్యాపీన్ వద్ద ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎల్పీజీ ఇంపోర్ట్ టెర్మినల్ ఉన్నాయి. ఈ సందర్భంగా కొచ్చిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధాని మాట్లాడుతూ, తనకు కేరళలో లభించిన సాదర స్వాగతానికి ప్రజలకు

మిగతా.. 2లో

## ఖాజాగూడా పెద్దచెరువు కబ్జా

- ప్రభుత్వ స్థలంలో అక్రమంగా రోడ్డు
- తక్షణమే నిలిపివేయాలని మంత్రి ఆదేశాలు

**హైదరాబాద్,జనవరి17(వెలుతురు):** నగరంలోని ఖాజాగూడా బయోడైవర్సిటీ పార్కు పెద్ద చెరువు పక్కన ప్రభుత్వ భూముల్లో కొండలను తవ్వి విల్లాలకు రోడ్లు నిర్మిస్తున్న ఘటనపై ప్రభుత్వం

మిగతా.. 2లో



## కెనడాకు తగ్గిన భారతీయ విద్యార్థులు

- ఇరు దేశాల మధ్య సంబంధాల ప్రభావం
- 86శాతం తగ్గుదల నమోదైనట్లు కెనడా వెల్లడి

**ఒట్టావా,జనవరి17(వెలుతురు):** దౌత్యపరమైన వివాదం కారణంగా కెనడాకు వెళ్లే భారతీయ విద్యార్థుల సంఖ్య గణనీయంగా పడిపోయింది. భారతీయ విద్యార్థులకు సంఖ్యను కెనడా భారీగా తగ్గించినట్లు అధికారులు తెలిపారు. గతేడాది నాలుగవ త్రైమాసికంలో భారతీయ విద్యార్థులకు కెనడా జారీ చేసిన స్టడీ పర్మిట్ల సంఖ్య మూడవ త్రైమాసికంతో పోల్చితే ఏకంగా 86 శాతం తగ్గుదల నమోదయింది. గతేడాది డిసెంబర్‌లో కెనడా జారీ చేసిన స్టడీ

మిగతా.. 2లో



## కేసీఆర్‌కే ఎందుకు ఓటేయ్యాలి..?

- పార్లమెంట్ ఎన్నికలపై కెటిఆర్ చర్చ



**హైదరాబాద్,జనవరి17(వెలుతురు):** లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఎందుకు ఓటు వేయాలో కేటీఆర్ తన సోషల్ మీడియా ఖాతాల్లో మరోసారి ప్రకటించారు. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ టీమ్ కేసీఆర్‌కు ఎందుకు ఓటు వేయాలి.. అంటూ వినూత్న క్యాంపెయినింగ్‌కు తెర లేపారు. 16, 17వ లోక్‌సభ గణాంకాలను ఓ సారి పరిశీలిస్తే.. బీఆర్ఎస్ పార్టీ ఎంపీలు తెలంగాణ హక్కులు, ప్రయోజనాల కోసం అవిశ్రాంతంగా పని చేశాని అన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని విధాలను ప్రశ్నించడం, డిమాండ్ చేయడంలో ఎంత బాగా పని చేశారో తెలుస్తుంది. 2014లో ప్రత్యేక రాష్ట్రం సాధించినప్పుడు తెలంగాణకు ఉన్న ఏకైక గొంతుక టీఆర్ఎస్ మాత్రమేనని గుర్తు చేశారు. 2024లో కూడా లోక్‌సభకు తెలంగాణ నుంచి బీఆర్ఎస్ నుంచే ప్రాతినిధ్యం ఉందన్నారు. నాడు.. నేడు.. ఏనాడైనా.. తెలంగాణ గళం.. తెలంగాణ బలం.. తెలంగాణ దళం.. మనమే..అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

## ఎమ్మెల్సీ నామినేషన్లకు నేడే చివరి రోజు

- రెండు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన కాంగ్రెస్
- అద్దంకి దయాకర్ బదులు మహేశ్ కుమార్ గౌడ్
- పిన్న వయసులో బల్మూరి వెంకట్‌కు అవకాశం




**హైదరాబాద్,జనవరి17(వెలుతురు):** ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్లకు గురువారంతో గడువు ముగియనుంది. రెండు స్థానాలకు విడివిడిగా నోటిఫికేషన్లు విడుదల కావడంతో రెండు పదవులకు విడివిడిగా ఎన్నికల ప్రక్రియ జరుగనుంది. ఈ క్రమంలో అధికార కాంగ్రెస్‌కు మాత్రమే ఎమ్మెల్సీ పదవులను గెల్చుకునే అవకాశం ఉంది. రెండు పోస్టులకు కాంగ్రెస్ అధిష్టానం తమ అభ్యర్థులను అదికారికంగా ప్రకటించింది. కాంగ్రెస్ పార్టీ మార్క్ ట్విస్టులు ఎమ్మెల్సీ అభ్యర్థుల జాబితా ఖరారులో కనిపించాయి. ఎమ్మెల్యే కోటాలో రెండు స్థానాలకు అద్దంకి దయాకర్, బలమూరి వెంకట్ పేర్లను ఖరారు చేసినట్లుగా మంగళవారం వారికి ఏఐసీసీ నుంచి సమాచారం వచ్చింది. అయితే బుధవారం విడుదలయిన జాబితాలో మాత్రం బలమూరి వెంకట్ తో పాటు మహేష్ కుమార్ గౌడ్ పేరు ఉంది. దీంతో అద్దంకి దయాకర్‌కు షాక్ తగిలినట్లయింది. అద్దంకి దయాకర్ కు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ లేదా వరంగల్ ఎంపీ టిక్కెట్ ఇస్తారని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. బల్మూరి వెంకట్, మహేష్ కుమార్ గౌడ్ పేర్లను ఖరారు చేస్తూ కాంగ్రెస్ అధిష్టానం ప్రకటన విడుదల చేసింది. గురువారంతో ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్లకు గడువు ముగియనుండగా.. బుధవారం అభ్యర్థులను ప్రకటించింది. అయితే, చివరి వరకు కూడా అద్దంకి

మిగతా.. 2లో

## మరింత ఉన్నతమైన పదవి వస్తుంది

- కాంగ్రెస్ నిర్ణయమే శిరోధార్యం
- ఇందులో ఆందోళన చెందాల్సిన పనిలేదు
- ఎమ్మెల్సీ జాబితాలో పేరు లేకపోవడంపై అద్దంకి దయాకర్



**హైదరాబాద్,జనవరి17(వెలుతురు):** ఎమ్మెల్సీ ఎన్నికల్లో తన పేరు లేకపోవడంపై ఎలాంటి అపోహలు లేదా అనుమానాలు లేవని కాంగ్రెస్ నేత అద్దంకి దయాకర్ అన్నారు. కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయం శరోధార్యమని అన్నారు. తన అనుచరులు, అనుయాయులు కూడా ఇది గమనించాలన్నారు. కాంగ్రెస్‌లో

## రీజినల్ రింగ్‌రోడ్డులో కదలిక

- సీఎం రేవంత్ తాజా ఆదేశాలతో ఊపు
- కొలిక్కి రానున్న భూసేకరణ అంశం



**హైదరాబాద్,జనవరి17(వెలుతురు):** రీజనల్ రింగ్ రోడ్డు ప్రాజెక్టు పనులపై మళ్లీ కదలిక వచ్చింది. దీనికి సంబంధించిన భూసేకరణ పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించడంతో ఇక పనులు ముందుకు రానున్నాయి. ఈ ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణను మూడు నెలల్లో పూర్తి చేయాలని సిఎం తాజాగా సూచించారు. అడ్డంకులన్నీ అధిగమించి, అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఔటర్ రింగ్ రోడ్డు అవతల నిర్మించ తలపెట్టిన రీజినల్

మిగతా.. 2లో



## అయోధ్యకు ఎయిరిండియా తొలి విమానం

- జెండా ఊపిన యోగీ, జ్యోతిరాదిత్య సింధియా

**లక్నో,జనవరి17(వెలుతురు):** అయోధ్యలో రామమందిర ప్రతిష్ఠాపన కార్యక్రమం దగ్గరపడుతున్న తరుణంలో అయోధ్య నుంచి కోల్‌కతా, బెంగళూరును కలుపుతూ ప్రయాణించే తొలి ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ ఫ్లయిట్‌ను కేంద్ర పౌరవిమాన శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ బుధవారంనాడు జెండా ఊపి ప్రారంభించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ నాయకత్వంలో ఉత్తరప్రదేశ్‌లో అభివృద్ధి కొత్తపుంతలు తొక్కిందని సింధియా

మిగతా.. 2లో



## దశలవారీగా రైతుకు రుణమాఫీ

- నెలాఖరుకు రైతుబంధు పంపిణీ
- రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దు
- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు హామీ

**నిజామాబాద్,జనవరి17(వెలుతురు):** రెండు లక్షల రైతుల రుణమాఫీని దశలవారీగా రైతు ఖాతాల్లోకి జమ చేసేందుకు ప్రభుత్వం ప్రణాళిక రూపొందిస్తోందని.. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వ్యవసాయ శాఖ మంత్రి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. అలాగే తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు బంధు నిధులు విడుదల చేసేందుకు సన్నాహాలను ప్రారంభించిందన్నారు. ఈ మేరకు కీలక వివరాలను సేకరించడంతోపాటు.. ఒకేసారి నిధుల విడుదల కోసం కసరత్తులను ప్రారంభించింది. ఈ క్రమంలో నెలాఖరులోగా రాష్ట్ర రైతుల ఖాతాల్లోకి రైతుబంధు నగదు జమవుతుందని వ్యవసాయ శాఖ మంత్రి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టంచేశారు. బుధవారం నిజామాబాద్ జిల్లాలో పర్యటించిన తుమ్మల నాగేశ్వరరావు.. రైతుబంధు నిధుల విడుదలపై మాట్లాడారు. నందమూరి తారక రామారావు స్ఫూర్తితో రేవంత్ రెడ్డి ప్రభుత్వం

మిగతా.. 2లో

# దశలవారీగా రైతుకు రుణమాఫీ

**మొదటిపేజీ తరువాయి..**

రైతాంగ సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. ఆంధ్రానగర్‌లో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ చేసిన మంత్రి తుమ్మల.. నిజామాబాద్ జిల్లా వ్యవసాయానికి పెట్టింది పేరంటూ పేర్కొన్నారు. ఎన్టీఆర్ నేటికీ తన ఆదర్శ నాయకుడంటూ మంత్రి పేర్కొన్నారు. రైతుల సంక్షేమం కోసం ఎన్టీఆర్ ప్రజల్లో చైతన్యాన్ని తీసుకొచ్చారంటూ పేర్కొన్నారు. ఈ సందర్భంగా.. రైతుబంధుతోపాటు.. రుణమాఫీపై కూడా తుమ్మల నాగేశ్వరరావు స్పందించారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా సరే, రైతు డిక్లరేషన్ ను అమలు చేసి తీరుతామని తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఇప్పటికే రెండెకరాల లోపు వ్యవసాయ భూమి కలిగిన 29 లక్షల మంది రైతులకు రైతు బంధు అందించామని, మిగతా రైతులకు కూడా రేపటి నుంచి వారి ఖాతాల్లో రైతు బంధు డబ్బులు జమ అయ్యేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ నెలాఖరు లోపు రైతులందరి ఖాతాల్లో రైతు బంధు నిధులు పడతాయన్నారు.. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, రైతాంగ ప్రయోజనాలే పరమావధిగా పని చేస్తామని అన్నారు. రైతాంగ అవసరాలు, కష్టాలు తెలిసిన వ్యక్తిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతుల సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు నెలకొని ఉన్నప్పటికీ రైతాంగ ప్రయోజనాల విషయంలో ఎంతమాత్రం రాజీ పడబోమని, ఎన్నికల సమయంలో రైతాంగ డిక్లరేషన్ లో పొందుపర్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని మంత్రి భరోసా కల్పించారు. ఇప్పటికే రెండెకరాలలోపు వ్యవసాయ భూమి కలిగిన 29 లక్షల మంది రైతులకు రైతు బంధు అందించామని, మిగతా రైతులకు కూడా రేపటి నుంచి వారి ఖాతాల్లో రైతు బంధు డబ్బులు జమ అయ్యేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ నెలాఖరు లోపు రైతులందరి ఖాతాల్లో రైతు బంధు నిధులు పడతాయని స్పష్టం చేశారు. రైతులకు రుణమాఫీని అమలు చేసే విషయంలో కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో పట్టుదలతో కృషి చేస్తున్నారని అన్నారు. యాసంగి సీజన్‌లో రైతుబంధు వేయడానికి రూ.7,625 కోట్ల నిధులు అవసరం కాగా.. ఇప్పటివరకు ఎకరం లోపు పొలం ఉన్న 21 లక్షల మంది రైతులకు ప్రభుత్వం రూ.1,050 కోట్లు జమ చేసింది. మిగతా రైతులకు మనీ రావాల్సి ఉంది. మిగతా నిధుల కోసం కేంద్రాన్ని రూ.13,500 కోట్ల రుణం తీసుకునేందుకు అనుమతి కోరగా.. కేంద్రం రూ.9 వేల కోట్ల రుణం తీసుకోవడానికి అనుమతి ఇచ్చింది. వాటిలో 2 వేల కోట్లు ఈనెల వచ్చే అవకాశం ఉందని తెలిసింది. ఈ రుణం నుంచి కొంత రైతుబంధు పథకం కింద రైతులకు జమ చేసే అవకాశాలు ఉన్నాయి.

# రీజినల్ రింగ్‌రోడ్డులో కదలిక

**మొదటిపేజీ తరువాయి..**

రింగ్ రోడ్డు భూసేకరణ ప్రక్రియ కొంతకాలంగా పెండింగ్‌లో పడింది. ఈ రోడ్డు నిర్మాణంతో తెలంగాణలో రవాణా వ్యవస్థ మరింత మెరుగు పడనుంది. ఇప్పటికే ఓఆర్ఆర్‌తో అనేక విధాలుగా రవాణా అందుబాటులోకి వచ్చి దూరాభారం తగ్గింది. అలాగే రీజినల్ రింగ్‌రోడ్డుతో ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు దూరం తగ్గడంతో పాటు, హైదరాబాద్‌పై రవాణా భారం కూడా తగ్గనుంది. భారత్ మాల పరియోజన ఫేజ్‌వన్‌లో రీజనల్ రింగ్ రోడ్డు 158.645 కిలోమీటర్ల మేరకు తలపెట్టారు. ఈ ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణకు తెలంగాణ సగం వాటా నిధులు భరించాల్సి ఉంటుంది. ఇప్పటివరకు 1935.35 హెక్టార్ల భూసేకరణ చేయాల్సి ఉండగా.. ఇప్పటి వరకు 1459.28 హెక్టార్ల భూసేకరణ పూర్తయింది. గత ప్రభుత్వం సహాయ నిరాకరణ ధోరణి కారణంగా తొమ్మిది నెలలుగా ఈ ప్రాజెక్టు భూసేకరణలో ఎటువంటి పురోగతి లేదు. నేషనల్ హైవే అథారిటీతో తలెత్తిన చిక్కుముడులను పరిష్కరించే ప్రయత్నం జరగలేదు. దీంతో ఈ ప్రాజెక్టు ఆగిపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రీజనల్ రింగ్ రోడ్డుపై ప్రత్యేకంగా దృష్టి పెట్టింది. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధిని వేగవంతం చేసేందుకు తెలంగాణను మూడు క్లస్టర్లుగా విభజించేందుకు ప్రభుత్వం సన్నద్ధమైంది. అవుటర్ రింగ్ రోడ్డు లోపల అర్బన్ తెలంగాణ, ఔటర్ రింగ్ రోడ్డు చుట్టూ రీజనల్ రింగ్ రోడ్డు వరకు సెమీ అర్బన్ క్లస్టర్, రీజనల్ రింగ్ రోడ్డు తర్వాత ఉన్న ప్రాంతాన్ని రూరల్ క్లస్టర్‌గా గుర్తించి పరిశ్రమల స్థాపనకు కొత్త విధానాన్ని రూపొందిస్తోంది. ఈ మేరకు సిఎం రేవంత్ రెడ్డి పదేపదే ఈ విషయాన్ని తమ ప్రాధాన్యతగా చెప్పారు. ఇందులో భాగంగా రీజనల్ రింగ్ రోడ్డు ప్రాజెక్టును అత్యంత వేగంగా పూర్తి చేయాల్సిన అవశ్యాన్ని సీఎం అధికారులతో చర్చించారు. ఈ రహదారి పూర్తయితే రవాణా సదుపాయాలతో సెమీ అర్బన్ జోన్లో కొత్త పరిశ్రమలు రావటంతో పాటు అభివృద్ధి వేగం పుంజుకుంటుందని అంటున్నారు.

నిలిచిపోయిన భూసేకరణను రాబోయే 3 నెలలలో పూర్తి చేయాలని, భూసేకరణతో పాటే ఆర్ఆర్ఆర్ (పనులకు టెండర్లు పిలవాలని అధికారులను సీఎం తాజాగా ఆదేశించారు. ఆర్ఆర్ఆర్ భాగాన్ని జాతీయ రహదారిగా ప్రకటించాలని, తదుపరి భూసేకరణ ప్రణాళికను రూపొందించాలని కోరారు. రీజనల్ రింగ్ రోడ్డు పూర్తి చేసేందుకు ఆర్థికంగా ఎంత భారమైనా భరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి ఉపయోగపడే ఏ కార్యాన్నైనా నిర్వహించడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో పని చేస్తుందని అన్నారు. ఈ క్రమంలో రీజినల్ రింగ్‌రోడ్డుతో రాష్ట్ర ముఖ స్వరూపం మారనుంది.

# అయోధ్యకు ఎయిరిండియా తొలి విమానం

**మొదటిపేజీ తరువాయి..**

ఈ సందర్భంగా ప్రశంసించారు. భారతదేశ ప్రగతికి భరోసాగా యూపీ నిలిస్తోందని అన్నారు. గత ఏడాది నవంబర్‌లో అందరూ దీపావళి జరుపుకొన్నారని, తమ రాష్ట్రం (మధ్యప్రదేశ్)లో అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం దీపావళి జరుపుకొన్నారని, ఇప్పుడు మరో దీపావళి జనవరి 22న అయోధ్యలో రామాలయ ప్రతిష్ఠాపన ద్వారా వస్తోందని అన్నారు. ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ ఫ్లయిట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. కోల్‌కతా-అయోధ్య మధ్య తొలి ఫ్లయిట్‌కు బోర్డింగ్ పాస్‌ను యోగి అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈనెల 22న అయోధ్యలో రామమందిర ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం జరగనుందని, యావద్దేశం ఎంతో ఆసక్తిగా ఈ ఈవెంట్ కోసం ఎదురుచూస్తోందని అన్నారు. నాలుగైదేళ్ల క్రితం అయోధ్యలో విమానాశ్రయం నిర్మిస్తారని ఏ ఒక్కరూ అనుకోలేదని, అయితే అది ఈరోజు సాకారమైందని చెప్పారు. గత తొమ్మిదేళ్లలో కొత్త విమానాశ్రయాలతో పాటు నాలుగు అంతర్జాతీయ విమానాశ్రయాలు రాష్ట్రానికి వచ్చాయన్నారు. దీంతో ఎయిర్ కనెక్టివిటీలో కీలక రాష్ట్రంగా ఉత్తరప్రదేశ్ మారిందన్నారు. డిసెంబర్ 30న మహర్షి వాల్మీకి విమానాశ్రయానికి ప్రధానమంత్రి ప్రారంభించారని, ఢిల్లీ, ముంబై, అహ్మదాబాద్ విమానాల తర్వాత, అయోధ్య-కోల్‌కతాను కలుపుతూ విమాన సర్వీసు ఈరోజు నుంచి ప్రారంభమైందని చెప్పారు.

# కెనడాకు తగ్గిన భారతీయ విద్యార్థులు

**మొదటిపేజీ తరువాయి..**

పర్మిట్లను కేవలం 14,910 మందికి మాత్రమే అనుమతులిచ్చినట్లు కెనడా ఇమ్మిగ్రేషన్ మంత్రి మార్క్ మిల్లర్ ఓ ప్రకటనలో తెలిపారు. అంతకుముందు త్రైమాసికంలో ఆ సంఖ్య 1,08,940గా ఉంది. గతంతో పోలిస్తే ఆ సంఖ్య దాదాపు 86 శాతానికి పడిపోయినట్లు మార్క్ చెప్పారు. భారతీయులకు స్టడీ పర్మిట్‌ల సంఖ్య త్వరలో పుంజుకునే అవకాశం లేదని మంత్రి పేర్కొన్నారు.

భారత్, కెనడా మధ్య వివాదం ఇంకా సద్దుమణగలేదు. నిజ్జర్ హత్యతో మొదలైన విభేదాలు కొనసాగు తున్నాయి. ఈ ఉద్రిక్తతల కారణంగా కెనడాకి వెళ్లే భారత విద్యార్థుల సంఖ్య గణనీయంగా పడిపోయింది. భారత్‌లోని కెనడా దౌత్యవేత్తలంగా వెంటనే వెళ్లిపోవాలంటూ అప్పట్లో భారత్ తేల్చి చెప్పింది. ఈ మేరకు వాళ్లంతా వెనక్కి వెళ్లిపోయారు.

ఇండియన్ స్టూడెంట్స్‌కి స్టడీ పర్మిట్ ఇవ్వడంపై కెనడా పెద్దగా ఆసక్తి చూపించడం లేదు. కెనడా ఇమిగ్రేషన్ మినిస్టర్ మార్క్ మిల్లర్ ఓ ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్యలు చేశారు. గతేడాది స్టడీ పర్మిట్స్ సంఖ్య బాగా తగ్గిపోయిందని, త్వరలోనే ఇది సాధారణ స్థితికి వచ్చే అవకాశముందని అన్నారు. హర్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్య వెనకాల భారత్ హస్తం ఉందంటూ కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో చేసిన ఆరోపణలు సంచలనమయ్యాయి. అప్పటి నుంచి భారత్, కెనడా మధ్య విభేదాలు మొదలయ్యాయి. ఈ విభేదాలు ఇలాగే కొనసాగితే...ఈ ఏడాది కూడా స్టడీ పర్మిట్స్‌పై ఆ ప్రభావం తప్పకుండా కనిపిస్తుందని మిల్లర్ స్పష్టం చేశారు. భారత్‌తో ప్రస్తుతం కొనసాగుతున్న విభేదాల కారణంగా స్టడీ పర్మిట్స్ సంఖ్య బాగా
తగ్గిపోయింది. గతేడాది అక్టోబర్‌లో భారత్ నుంచి కెనడాకి చెందిన 41 మంది దౌత్యవేత్తల్ని బలవంతంగా వెనక్కి పిలవాల్సి వచ్చింది. ఈ విభేదాలతో కెనడాకి రావాలనుకున్న భారతీయ విద్యార్థుల సంఖ్య తగ్గిపోతోంది. వాళ్లు వేరే దేశాలకు వెళ్లాలనుకుంటున్నారని మార్క్ మిల్లర్ అన్నారు.



# షిప్ బిల్డింగ్ హబ్‌గా కొచ్చి

**మొదటిపేజీ తరువాయి..**

కృతజ్ఞతలు తెలిపారు. కేరళలో ప్రారంభించిన కొత్త ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులపై మాట్లాడుతూ, కొచ్చి వంటి కోస్టల్ సిటీల సామర్థ్యాన్ని పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. దేశానికి 'షిప్ బిల్డింగ్ హబ్'గా కొచ్చి రూపుదిద్దుకోనుందన్నారు. పోర్టుల సామర్థ్యాన్ని పెంచడం, మౌలిక వసతులను మరింత పటిష్టం చేయడం, పోర్టుల అనుసంధానాన్ని పెంచడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు. భారతదేశం అంతర్జాతీయ వాణిజ్యానికి కేంద్రంగా మారుతున్న తరుణంలో మన సముద్ర శక్తిని కూడా పెంచుకుంటున్నామని, ఇందుకు ఉదాహరణగా కొచ్చి అభివృద్ధిని త్వరలోనే చూస్తామని అన్నారు. నూతన మౌలిక వసతుల కల్పన ద్వారా కొచ్చి నౌకాశ్రయం సామర్థ్యం మరింత పెరగనుందని చెప్పారు. నౌకా నిర్మాణం, మరమ్మతులు, ఎల్‌పీజీ టెర్మినల్‌తో దేశంలోని అతిపెద్ద డ్రై డాక్‌గా కొచ్చి నిలుస్తుందన్నారు. త్రిసూర్‌లోని గురువాయూరు ఆలయంలో ప్రత్యేక ప్రార్థనలు చేసే అదృష్టం తనకు దక్కిందన్నారు. కొద్దిరోజుల క్రితం మహర్షి వాల్మీకి అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రారంభించినప్పుడు రామాయణానికి సంబంధించిన నాలుగు స్థలాలు కేరళలో ఉన్న విషయాన్ని ప్రస్తావించాను. అయోధ్యలో ప్రాణప్రతిష్ఠ కార్యక్రమానికి ముందు కేరళ వచ్చి త్రిప్రయర్ శ్రీ రామస్వామి ఆలయంలో ప్రార్థనలు చేసే అవకాశం నాకు దక్కడం అదృష్టంగా భావిస్తున్నా నని అన్నారు. ప్రధాని తన రెండు రోజుల పర్యటనలో భాగంగా బుధవారం ఉదయం త్రిసూరులోని గురువాయూర్ శ్రీకృష్ణస్వామి ఆలయాన్ని దర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. దేవస్థానం ఆఫీస్ బ్యారర్లు ప్రధానికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. నటుడు, బీజేపీ నేత సురేష్ గోపి కుమార్తె వివాహ కార్యక్రమంలోనూ మోదీ పాల్గొన్నారు. కాగా, ప్రధాని మోదీ కేరళలో పర్యటించడం గత రెండు వారాల్లో ఇది రెండవది.

ఈ సందర్భంగా మలయాళ నటుడు సురేష్ గోపీ పెద్ద కూతురు భాగ్య సురేశ్, ప్రముఖ వ్యాపారవేత్త శ్రేయాస్ మోహన్‌ల వివాహం బుధవారం ఉదయం 8.45 గంటలకు త్రిసూర్‌లోని గురువాయూర్ ఆలయంలో ఘనంగా జరిగింది. ఈ వివాహానికి ప్రధాని నరేంద్ర మోదీ హాజరయ్యారు. కేరళ పర్యాటనలో ఉన్న ఆయన త్రిసూర్‌కి వచ్చారు. సురేష్ గోపీ కుమార్తెను, అల్లుడిని ఆశీర్వదించి, వరమాలలు అందించారు. మోదీరాకతో ఆలయం చుట్టూ కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. దీనికి సంబంధించిన వీడియో దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. సురేశ్ గోపి కుటుంబం, కొత్త జంటతో మోదీ మాట్లాడారు. అనంతరం వారితో ఫొటోలు తీసుకున్నారు. ఆ తర్వాత మరో 30 జంటలను ఆశీర్వదించిన మోదీ, వేదిక నుంచి వెళ్లిపోయారు. ఓవైపు అయోధ్యలో రామ మందిరం పూజ కార్యక్రమాలు జరుగుతుండగా.. ప్రధాని సమయాన్ని వెచ్చించి ఈ వివాహానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు ప్రధాని తొలుత కొచ్చి నుంచి హెలికాప్టర్‌లో గురువాయూర్‌కు చేరుకుని, అక్కడి నుంచి రోడ్డు మార్గంలో గురువాయూర్ ఆలయానికి చేరుకున్నారు. వివాహ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన ప్రధాని మోదీ ఆలయాన్ని సందర్శించిన అనంతరం వేదిక వద్దకు చేరుకున్నారు. మోదీ సాంప్రదాయ దుస్తుల్లో ధోతీ, షర్ట్‌లో కనిపించారు. ఈ వివాహ వేడుకకు నటుడు మోహన్‌లాల్, మమ్ముట్టి, దిలీప్, ఖుష్బు వంటి పలువురు ప్రముఖులు హాజరయ్యారు. వీరితోపాటు దుల్కర్ సల్మాన్, టోవినో థామస్, కుంజకో బోబన్ సహా పలువురు సినీ ప్రముఖులు, రాజకీయ నేతలు కూడా వివాహానికి హాజరయ్యారు. వివాహ వేడుకలో వధువు భాగ్య సురేష్ ఎరుపు రంగు కాంచీపురం చీరను ధరించగా, వరుడు శ్రేయాస్ మోహన్ కేరళ ధోతీ, శాలువాలో కనిపించారు. వీరి వివాహం హిందూ సంప్రదాయం ప్రకారం జరిగింది.

# రాష్ట్రానికి భారీ పెట్టుబడులు

**మొదటిపేజీ తరువాయి..**

రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టులకు అవసరమైన సౌకర్యాలు, మౌలిక సదుపాయాలు, సహాయాన్ని అందజేస్తుందని గౌతమ్ అదానీకి ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. రాష్ట్రంలో ఏరో స్పేస్ పార్కుతో పాటు డేటా సెంటర్ ప్రాజెక్టు నెలకొల్పేందుకు అదానీ గ్రూప్ సీఎం రేవంత్‌తో చర్చలు జరిపింది. వీటికి సంబంధించిన పురోగతితో పాటు కొత్త ప్రాజెక్టుల స్థాపనపై సమావేశంలో చర్చించారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో సీఎం రేవంత్‌తో అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ సమావేశమయ్యారు. తెలం గాణలో పెట్టుబడులపై చర్చించారు. రాష్ట్రంలో 12 వేల 400 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు ప్రకటించినట్లు సమాచారం. సిఎం వెంట మంత్రి శ్రీధర్ బాబుతో పాటు, ఉన్నతస్థాయి అధికారుల బృందం కూడా ఉంది.

# హైదరాబాద్లో ఆరాజెన్ విస్తరణ

**మొదటిపేజీ తరువాయి..**


రేవంత్ రెడ్డితో భేటీ అయ్యారు. ఫార్మా రంగంలో గ్లోబల్ లీడర్‌గా ఉన్న ఆరాజెన్ లైఫ్ సైన్సెస్ హైదరాబాద్‌లో భారీ పెట్టుబడి ప్రణాళికలను ఎంచుకోవడంపై సీఎం హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ సంకల్పాన్ని నెరవేర్చేందుకు ఈ పెట్టుబడులు దోహద పడుతాయన్నారు. అద్భుతమైన మౌలిక సదుపాయాలు సిద్ధించటంతో పాటు భవిష్యత్‌కు అవసరమైన శక్తివంతమైన పర్యావరణ వ్యవస్థ ఏర్పడుతుందని పేర్కొన్నారు. కొత్త ఆవిష్కరణలతో ఇక్కడున్న ప్రతిభా నైపుణ్యాలకు మరింత గుర్తింపు వస్తుందని సీఎం అన్నారు. రాబోయే ఐదేళ్లలో తమ సేవలను విస్తరించే ప్రణాళికను ప్రకటించడం సంతోషంగా ఉందని కంపెనీ సీఈవో మణి కంటిపూడి అన్నారు. హైదరాబాద్‌లో రూ.2వేలకోట్ల పెట్టుబడులకు నిర్ణయం తీసుకున్నామన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆరాజెన్ లైఫ్ సైన్సెస్ విస్తరణతో హైదరాబాద్ దేశంలోనే కాంట్రాక్ట్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ హబ్‌గా మారనుంది. కొత్త డ్రగ్స్, డివైజ్‌లను కనుగొనేందుకు, అభివృద్ధి చేసేందుకు ప్రపంచవ్యాప్తంగా 1,000 మందికి పైగా ఆవిష్కర్తలకు హైదరాబాద్ సేవలందిస్తోంది. కొత్త ఔషధాల సృష్టి, అభివృద్ధి, తయారీ సేవల విభాగంలో ఆరాజెన్ కంపెనీకి 20 ఏళ్లకు పైగా అనుభవం ఉన్నది. ఫార్మాస్యూటికల్, బయోటెక్నాలజీ రంగాలకు కాంట్రాక్ట్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సేవలను ఈ కంపెనీ అందిస్తోంది. రాబోయే అయిదేండ్లలో తమ సేవలను విస్తరించే ప్రణాళికను ప్రకటించటం సంతోషంగా ఉందని కంపెనీ సీఈవో మణి కంటిపూడి అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కొత్త ఔషధ ఆవిష్కరణలు, పరిశోధన సంస్థల కేంద్రంగా హైదరాబాద్ జాతీయ స్థాయిలో తనకున్న హోదాను నిలబెట్టుకుంటుందనే విశ్వాసం కలుగుతోం దన్నారు. తమ కంపెనీ విస్తరణకు తగినంత మద్దతు ఇచ్చిన తెలంగాణ ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఆరాజెన్ లైఫ్ సైన్సెస్ విస్తరణతో హైదరాబాద్ దేశంలోనే కాంట్రాక్ట్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ హబ్‌గా మారనుంది. కొత్త డ్రగ్స్, డివైజ్‌లను కను గొనేందుకు, అభివృద్ధి చేసేందుకు ప్రపంచ వ్యాప్తంగా 1,000 మందికి పైగా



నాయకత్వంలో కొత్త ఔషధ ఆవిష్కరణలు, పరిశోధన సంస్థల కేంద్రంగా హైదరాబాద్ జాతీయ స్థాయిలో తనకున్న హోదాను నిలబెట్టుకుంటుందనే విశ్వాసం కలుగుతోందన్నారు. తమ కంపెనీ విస్తరణకు తగినంత మద్దతు ఇచ్చిన ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ క్రమంలో ఆవిష్కర్త లకు హైదరాబాద్ సేవలందిస్తోంది. కొత్త ఔషదాల సృష్టి, అభివృద్ధి, తయారీ సేవల విభాగంలో ఆరాజెన్ కంపెనీకి 20 ఏళ్లకు పైగా అనుభవముంది. ఫార్మాస్యూటికల్, బయోటెక్నాలజీ రంగాలకు కాంట్రాక్ట్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సేవలను ఈ కంపెనీ అందిస్తోంది.

# ధరణి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతాం

- వివరాలు సేకరించి సమస్యలు అధ్యయనం చేస్తాం
- అన్ని అంశాలపై ప్రభుత్వానికి నివేదిక ఇస్తాం..
- ధరణి కమిటీ సభ్యుడు కోదండరెడ్డి



**హైదరాబాద్,జనవరి17(వెలుతురు):** ధరణి కారణంగా భూసమస్యలు పెరిగాయని, వాటికి శాశ్వత పరిష్కారం చూపే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని కిసాన్ కాంగ్రెస్ కమిటీ జాతీయ ఉపాధ్యక్షుడు, ధరణిపై ఏర్పాటైన కమిటీ సభ్యుడు కోదండరెడ్డి చెప్పారు. సచివాలయంలో ధరణి పోర్టల్, రైతులకు కలుగుతున్న ఇబ్బందులపై కమిటీ రెండో సమావేశం జరిగింది. ప్రధానంగా గ్రామాల్లోని సామాన్య రైతులు ధరణి విషయంలో పడుతున్న ఇబ్బందుల పరిష్కారం చూపడంపై కమిటీ దృష్టి సారించిందని కోదండ రెడ్డి చెప్పారు. ఎంతకూ తెగని భూముల పంచాయితీ విషయంలో ఎలా ముందుకు వెళ్లాలనే దానిపైనా త్వరలోనే కమిటీ ప్రభుత్వానికి పలు సూచనలు చేయనుందన్నారు. ధరణి సాఫ్ట్ వేర్ ఏమిటి.. ధరణిలో ఇప్పటి వరకు జరిగిన మార్పులు, చేర్పులపైనా కమిటీ సమగ్రంగా వివరాలు తెప్పించుకొని ప్రభుత్వానికి నివేదిక ఇస్తుందన్నారు. భవిష్యత్తులో సమస్యలు రాకుండా ఉండేందుకు క్షేత్ర స్థాయిలో పర్యటనలు చేసి పరిష్కార మార్గాలు కనుగొంటామని అన్నారు. ధరణి పేరుతో రైతులకు అనేక సమస్యలు తెచ్చిపెట్టిందని కోదండరెడ్డి ఆరోపించారు. ధరణి సమస్యలపై కమిటీ మెంబర్లు.. అధికారులకు సమాచారం అడిగారు. ఇందుకుగానూ వారు సీసీఎల్ఏపవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ధరణితో వచ్చిన భూ సమస్యల పరిష్కారం బుధవారం నుంచే ప్రారంభమైనట్లు కమిటీ సభ్యులు తెలిపారు. సీసీఎల్ఏ కార్యాలయంలో రాబోయే సమావేశాలు ఉంటాయన్నారు. కోదండ రెడ్డి మాట్లాడుతూ.. 'ధరణిలో సమస్యలు గుర్తించే పని మొదలైంది. ఒక్కొక్క సమస్యను పరిష్కరించుకుంటూ వస్తాం. భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు రాకుండా మా కమిటీ పని చేస్తుంది. వచ్చే సోమవారం సీసీఎల్ఏ భేటీ తరువాత పూర్తి వివరాలు వెల్లడిస్తాం. పోర్టల్‌లో 35 సమస్యలున్నట్లు గుర్తించాం. ధరణి స్థానంలో అప్పటి యూపీఏ ప్రభుత్వం పెట్టిన ప్రపోజల్‌పై అధ్యయనం చేయాల్సి ఉంది' అని అన్నారు. సోమవారం రోజున కమిటీ మూడో సమావేశం సీసీఎల్ ఏ ఆఫీసులో జరుగుతుందని, ఆ రోజు తాము తీసుకోబోయే చర్యలపై వెల్లడిస్తామని కోదండరెడ్డి తెలిపారు.

సమావేశంలో ధరణి కమిటీ కన్వీనర్‌గా భూ పరిపాలన ప్రధాన కమిషనర్ నవీన్ మిట్టల్, మాజీ ఐఏఎస్ రేమండ్ పీటర్, భూ చట్టాల నిపుణుడు సునీల్, విశ్రాంత స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ నామినేషన్లకు నేడే చివరి రోజు

**మొదటిపేజీ తరువాయి..**

దయాకర్‌కే ఎమ్మెల్సీ అభ్యర్థిత్వం ఖరారు అని ప్రచారం జరుగగా.. తాజాగా సీన్ రివర్స్ అయ్యింది. అంతేకాదు.. మంగళవారం నాడు పార్టీ పెద్దలు సైతం అద్దంకి దయాకర్‌కు ఫోన్ చేసి నామినేషన్ పత్రాలు సిద్ధం చేసుకోవాలని సూచించారని ప్రచారం సాగింది. దీంతో ఆయన అనుచరులు సంబరాలు చేసుకున్నారు. దయాకర్ కూడా ఆనందం వ్యక్తం చేశారు. కానీ, ఈ సంబరాలు, అనందం గంటల్లో ఆవిరయ్యాయి. కాంగ్రెస్ ప్రకటించిన జాబితాలో దయాకర్ పేరు మిస్ అయ్యి.. మహేష్ కుమార్ గౌడ్ పేరు తెరపైకి వచ్చింది. ఎమ్మెల్యే కోటాలో ఖాళీగా ఉన్న రెండు ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికకు అసెంబ్లీ కార్యదర్శి నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. నామినేషన్ల గడువు గురువారంతో ముగియనుండగా.. 29న రెండు స్థానాలకు పోలింగ్ జరుగనుంది. పోలింగ్ ముగిసిన వెంటనే కౌంటింగ్ నిర్వహించి.. ఫలితాలను ప్రకటిస్తారు. ఒకవేళ ఇద్దరు మాత్రమే నామినేషన్ వేస్తే..ఏకగ్రీవం అయ్యే ఛాన్స్ ఉంది.

# మరింత ఉన్నతమైన పదవి వస్తుంది

**మొదటిపేజీ తరువాయి..**

తనకు ఇంతకన్నా మంచి పదవి దక్కుతుందని ఆశిస్తున్నానని అన్నారు. రెండు ఎమ్మెల్సీ స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా తన పేరు ఉంటుందని భావించిన ఆ పార్టీ నేత అద్దంకి దయాకర్‌కు షాక్‌నిస్తూ అధిష్ఠానం టికెట్ నిరాకరించిన విషయం పై దయాకర్ స్పందించారు. పార్టీ నిర్ణయం తనకు శిరోధార్యమని స్పష్టం చేశారు. టికెట్ ఇచ్చినా, ఇవ్వకున్నా కార్యకర్తగా పని చేస్తానని అన్నారు. అధిష్ఠానం తనపై పాజిటీవ్‌గా ఉందని.. మరింత మంచి స్థానాన్ని కట్టబెడుతుందని భావిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ ఎమ్మెల్సీ అభ్యర్థులను బుధవారం సాయంత్రం కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించింది. బల్మూరి వెంకట్, మహేష్ కుమార్ గౌడ్ పేర్లను ఖరారు చేసింది. దీంతో ఈ ఇద్దరు నేతలు ఎమ్మెల్సీగా నామినేషన్ దాఖలు చేయనున్నారు. గురువారంతో ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్లకు గడువు ముగియనుండగా.. బుధవారం అభ్యర్థులను ప్రకటించింది. అయితే, నిన్నటి వరకు కూడా అద్దంకి దయాకర్‌కే ఎమ్మెల్సీ అభ్యర్థిత్వం ఖరారు అని ప్రచారం జరిగింది.

మంగళవారం నాడు పార్టీ పెద్దలు సైతం అద్దంకి దయాకర్‌కు ఫోన్ చేసి నామినేషన్ పత్రాలు సిద్ధం చేసుకోవాలని సూచించారని సమాచారం. దీంతో ఆయన అనుచరులు సంబరాలు చేసుకున్నారు. దయాకర్ కూడా ఆనందం వ్యక్తం చేశారు. కానీ, ఈ సంబరాలు, అనందం గంటల్లో ఆవిరయ్యాయి. కాంగ్రెస్ ప్రకటించిన జాబితాలో దయాకర్ పేరు బదుల మహేష్ కుమార్ గౌడ్ పేరు తెరపైకి వచ్చింది. అయితే అధిష్ఠానం తనకు మరింత మంచి హోదా కట్టబెడుతుందని దయాకర్ భావిస్తున్నారు. కాంగ్రెస్ ప్రాజపాలన అందిస్తున్నదని, కార్యకర్తలకు న్యాయం జరుగుతుందని అన్నారు.

# ఖాజాగూడా పెద్దచెరువు కబ్జా

**మొదటిపేజీ తరువాయి..**

సీరియస్ అయ్యింది. దీనికి సంబంధించి జరుగుతున్న పనులు, ప్రబుత్వ భూమి కబ్జాలపై రోడ్లు భవనాల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పందించారు. ఇలాంటి అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు ఉంటాయని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే రోడ్ల నిర్మాణం పనులు ఆపించాలని మంత్రి అధికారులను ఆదేశాలు జారీ చేశారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని చీఫ్ సెక్రటరీ, రెవెన్యూ సెక్రటరీ, రంగారెడ్డి కలెక్టర్‌ను ఆదేశించారు. రోడ్ల నిర్మాణానికి సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. గత ప్రభుత్వంలో కీలక మంత్రి బామ్మర్దికి విల్లా ప్రాజెక్టుతో సంబంధాలు ఉన్నాయని.. అదే విల్లాలో మాజీ మంత్రి ఉంటున్నట్లు సమాచారం. అయితే ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం చేస్తే ఉపేక్షించేది లేదని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. ఖాజాగూడ పెద్ద చెరువు చుట్టూ జీహెచ్ఎంసీ, సాగునీటి శాఖ అధికారులు సుందరీకరణ పేరుతో వాకింగ్ ట్రాక్ నిర్మాణం చేపట్టారు. రోడా మిస్త్రి కళాశాల నుంచి రెండు కిలోమీటర్ల పొడవున 30 అడగుల వెడల్పుతో వాకింగ్ ట్రాక్ నిర్మాణం కోసం ఇప్పటికే పెద్దఎత్తున చెరువును పూడ్చేశారు. ఫుల్ ట్యాంక్ లెవల్ ప్రకారం ఖాజాగూడ పెద్ద చెరువు విస్తీర్ణం 38 ఎకరాలు. రాళ్లు, మట్టి చుట్టురా పోయడంతో అది కుంచించుకుపోతోంది. దీనిపై ఇప్పటికే పలువురు పర్యావరణవేత్తలు ఆందోళన చేపట్టారు. కోర్టులను ఆశ్రయించారు. ప్రస్తుతం రోడ్డు పనులు జరుగుతున్న చోట ఎకరం విలువ కనీసం రూ.150 కోట్లు ఉంటుంది. వంద అడుగుల రోడ్డు 400 మీటర్ల పొడవున నిర్మిస్తున్నారు. అంటే కనీసం మూడు ఎకరాలు. రూ.450 కోట్ల విలువైన ప్రభుత్వ భూమి. పైగా హెరిటేజ్ విలువ కలిగిన కొండలను తవ్వేస్తున్నారు. ప్రైవేటు స్థలంలో చిన్న నిర్మాణం చేపట్టాలన్నా ప్రభుత్వ అనుమతులు అవసరం. ప్రయివేటు భూమిలో రోడ్డు వేయాలన్నా అనుమతి ఉండాలి. ఈ రోడ్డుకు ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని జీహెచ్ఎంసీ, రెవెన్యూ అధికారులు చెబుతున్నారు. ఇది ప్రయివేటుదే అనుకున్నా రోడ్డుకు అనుమతి ఉండాల్సిందే. పర్యావరణ సమతుల్యాన్ని దెబ్బతీసే పనులకు అనుమతి విషయంలో మరింత జాగ్రత్త పాటించాలి. ఆ కోణంలో అధికారులెవరూ జోక్యం చేసుకోవడం లేదు. ప్రభుత్వ భూమిలో ఎలా రోడ్డు వేస్తారని కనీసం ప్రశ్నించి నోటీసులిచ్చే వారు కరువయ్యారు. పెద్ద చెరువు ఫుల్ ట్యాంక్ లెవల్ లోపల వాకింగ్ ట్రాక్ పేరుతో ఇప్పటికే పూడ్చేశారు. దీనిపై హైకోర్టులో పిల్ వేశాను. హైకోర్టులో విచారణ సాగుతోంది. ఎన్నికల ముందు సర్వే చేసి హైకోర్టుకు నివేదిక కూడా ఇచ్చాను.

దీనికి అదనంగా ఇప్పుడు రోడామిస్త్రీ కాలేజీ నుంచి చెరువు లోపల భాగం నుంచి విల్లాల వైపు రోడ్డేస్తున్నారు. విల్లాలకు ఈ రోడ్డును అనుసంధానం చేస్తున్నారు. పెద్ద చెరువు వెంట వ్యక్తుల ప్రయోజనం కోసం సాగుతున్న విధ్వంసాన్ని వెంటనే ఆపాలి. కొత్తగా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం చెరువును కాపాడే విధంగా చర్యలు చేపట్టాలని స్థానికులు, పర్యావరణవేత్తలు కోరుతున్నారు.



## ప్రజా కలం తెలుగు దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించిన పోలీసుల బృందం...

నర్సంపేట వెలుతురు జనవరి 17: నర్సంపేటలో నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన ఈస్ట్ జోన్ టీసీపీ రవీందర్. ఆయన మాట్లాడుతూ..నిజాన్ని నిర్భయంగా ధైర్యంగా ప్రశ్నిస్తున్న పత్రిక ప్రజా కలం తెలుగు దినపత్రిక అని వరంగల్.ఈస్ట్ జోన్ డిసిపి రవీందర్ అన్నారు. మంగళవారం సాయంత్రం నర్సంపేటలో ఏసీపీ తిరుమల. సీఐ. రవికుమార్. ఎస్సై రవి. ఆధ్వర్యంలో ప్రజాకలం 2024. తెలుగు దినపత్రికను ఆవిష్కరించారు ప్రజా కలం తెలుగు దినపత్రిక నూతనంగా వెలువడే క్యాలెండర్ చాలా ఆకర్షణంగా ఉందని అనతి కాలంలోనే ప్రజా ప్రతినిధులకు చేరువ కావడం సంతోష నియమని ఈస్ట్ జోన్ డిసిపి రవీందర్ అన్నారు ఇదే ఉత్సాహంతో ప్రజలకు మరింత చేరువ కావాలని కోరుకుంటూ ప్రజా కలం తెలుగు దినపత్రిక నర్సంపేట ఆర్సి ఇబ్రహీం కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉదయ అక్షరం. విలేకర్. వెంకట్ నారాయణ గౌడ్, ఉదయం పత్రిక విలేకర్ జూలూరి నరేష్. పాల్గొన్నారు

## అందరి ఆధార అభిమానాలు పొందుతున్న ప్రజా కలం దినపత్రిక : ఎస్ఐ చిరంజీవి

మెట్‌పల్లి వెలుతురు జనవరి 17: నిజాలను నిర్భయంగా రాస్తూ ప్రజా కలం దినపత్రిక ప్రజల ఆధార అభిమానాలు పొందుతుందని ఎస్ ఐ చిరంజీవి అన్నారు. మంగళవారం పట్టణంలోని పోలీస్ స్టేషన్ లో ప్రజా కలం దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను ఎస్ ఐ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పాత్రికేయులు ప్రజలకు



ప్రజాస్వామ్యానికి మధ్య వారదులుగా ఉంటారని. పత్రికలు అవినీతిని వెలికితీయడంలో ముందుంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా అధ్యక్షుడు ఆగ సురేష్, ప్రధాన కార్యదర్శి భూరం సంజీవ్, ఉపాధ్యక్షుడు, ప్రజా కలం దినపత్రిక నియోజకవర్గ ఇంచార్జ్ మహ్మద్ అజీమ్, సంయుక్త కార్యదర్శి జంగం విజయ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ జోరుగేల శ్రీనివాస్, పింజారీ శివ కుమార్, బొల్లం రాజ్, చిలుముల హరీష్ తదితరులు పాల్గొన్నారు.



ఖమ్మం జిల్లా వెలుతురు జనవరి 17: ఖమ్మం జిల్లా వెంశూర్ మండలము పల్లిపాడు గ్రామంలో జరిగిన వికసిత భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈవీ రమేష్







# మహనీయులే మనకు ఆదర్శం..

### అంబేద్కర్, శివాజీ, బతుకమ్మ విగ్రహాలను ఆవిష్కరించిన బండి సంజయ్

### డబ్బు తిమ్మయ్యపల్లెలో స్వయంగా గోడపై పువ్వు గుర్తు వేసిన బండి

### అయోధ్య రామ మందిర కార్యక్రమాన్ని వివాదం చేయొద్దని మనవి

కొడిమ్యల మండలం, వెలుతురు జనవరి 17: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, హిందూ హృదయ సామ్రాట్ ఛత్రపతి శివాజీ మహారాజ్, తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ ఆశయాలే మనందరికీ స్ఫూర్తిదాయకమని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ అన్నారు.

బుధవారం రోజున సాయంత్రం చొప్పదండి నియోజకవర్గం కొడిమ్యల మండలంలోని డబ్బుతిమ్మయపల్లెలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, ఛత్రపతి శివాజీ మహారాజ్, బతుకమ్మ విగ్రహాలను బండి సంజయ్ ఆవిష్కరించారు. ఆయా విగ్రహాలకు పూలమాల వేయడంతోపాటు పాదాలపై పూలు జల్లి అంజలి ఘటించారు.

అట్లాగే డబ్బు తిమ్మయ్యపల్లెలో స్వయంగా గోడపై బీజేపీ ఎన్నికల చిహ్నమైన కమలం పువ్వు బొమ్మను గీసిన బండి సంజయ్ "మరోసారి నరేంద్ర మోదీ ప్రభుత్వం" అనే నినాదాన్ని రాశారు. దీంతో అక్కడున్న స్థానికులంతా నరేంద్ర మోదీ నాయకత్వం వర్ధిల్లాలి... ఫర్ ఎక్ బార్ మోదీ సర్కార్ అంటూ నినాదించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, ఛత్రపతి శివాజీ మహారాజ్ తోపాటు తెలంగాణ సంస్కృతి, సాంప్రదా యాల ప్రతీక బతుకమ్మ విగ్రహాలను తన చేతుల మీదుగా ఆవిష్కరించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఏ లక్ష్యం కోసం ఆ మహనీయులు కష్టపడి పనిచేశారో.. వారి ఆశయాలను కొనసాగించాలని కోరారు. ఈనెల 22న జరిగే అయోధ్య రాముడు, అందాల రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ప్రపంచమంతా ఎదురు చూస్తున్న అయోధ్య రామమందిర ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం ఒక్క పార్టీకో పరిమితం కాదని, దయచేసి దీనిని వివాదాస్పదం చేయొద్దని కోరారు. ముస్లింలు సైతం అయోధ్య అక్షింతలు మోస్తూ తిరుగుతున్న విషయాన్ని ఈ సందర్భంగా బండి సంజయ్ గుర్తు చేస్తూ ప్రతి ఒక్కరూ ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎంపీ బండి సంజయ్ కుమార్ బహిరంగ లేఖ

**సంక్షోభంలో ఉన్న సిరిసిల్ల చేనేత కార్మికులను ఆదుకోవాలని కోరిన బండి సంజయ్.**

**సిరిసిల్ల జిల్లాలో వస్త్ర పరిశ్రమ తీవ్రమైన సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోందని ఆందోళన.**

**ఈ రంగంపై ఆధారపడ్డ 20 వేల మంది కార్మికులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన.**

**ఉత్పత్తి వ్యయం పెరగడం, పాలిస్టర్ బట్టకు గిట్టుబాటు ధర, సరైన మార్కెట్ లేకపోవడంతో సిరిసిల్లలో సాంచాలను బంద్ పెట్టారని వెల్లడి**

**సిరిసిల్ల సంక్షోభానికి ప్రధాన కారణం గత బీఆర్ఎస్ ప్రభుత్వంతోపాటు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలేనని వెల్లడి.**

**గత ఏడేళ్లుగా ప్రభుత్వ ఆర్డర్లపైనే ఆధార పడి సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ మనుగడ సాగిస్తోంది.**

**బతుకమ్మ చీరల బకాయిల సొమ్ము రూ.220 కోట్లను ప్రభుత్వం చెల్లించకపోవడంవల్లే ఈ దుస్థితి.**

**కార్మికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని తక్షణమే మొత్తం బకాయిలను వెంటనే చెల్లించండి.**

**మీరు ప్రత్యేక చొరవ తీసుకొని భారీగా ప్రభుత్వ ఆర్డర్లను ఇచ్చి సిరిసిల్ల కార్మికులను ఆదుకోవాలి.**

**"వర్కర్ టు ఓనర్" పథకానికి నిధులు మంజూరు చేసి సంపూర్ణంగా అమలు చేయాలి.**

**సిరిసిల్లలో మరమగ్గాల ఆధునీకరణకు అవసరమైన నిధులు కేటాయించండి.**

**సిరిసిల్లలో మెగా పవర్ లూమ్ క్లస్టర్ ఏర్పాటు కోసం ప్రతిపాదనలు పంపితే కేంద్రం దృష్టికి తీసుకెళతానని హామీ.**



**కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్**

కరీంనగర్ వెలుతురు జనవరి 17: సిరిసిల్ల జిల్లాలో వస్త్ర పరిశ్రమ తీవ్రమైన సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోంది. ఈ రంగంపై ఆధారపడ్డ 20 వేల మంది కార్మికులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ ప్రాంతంలో మొత్తం 33 వేల మరమగ్గాలుండగా, ఇందులో 28 వేల మగ్గాలపై పాలిస్టర్ వస్త్రాలు, 5 వేల మగ్గాలపై కాటన్ వస్త్రాలు తయారవుతున్నాయి. ఉత్పత్తి వ్యయం పెరగడం, పాలిస్టర్ బట్టకు గిట్టుబాటు ధర, సరైన మార్కెట్ లేకపోవడంతో సిరిసిల్లలో సాంచాలను బంద్ పెట్టారు. దీనికి ప్రధాన కారణం గత బీఆర్ఎస్ ప్రభుత్వంతోపాటు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలే.

గత ఏడేళ్లుగా ప్రభుత్వ ఆర్డర్లపైనే ఆధార పడి సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ మనుగడ సాగిస్తోంది. వస్త్రోత్పత్తిదారులు సొంతంగా వస్త్ర వ్యాపారం చేయడం లేదు. ప్రధానంగా బతుకమ్మ చీరలకు సంబంధించి గత బీఆర్ఎస్ ప్రభుత్వం కార్మికులకు రూ.220 కోట్లను బకాయి పెట్టింది. ఈ బకాయిలు రాకపోవడంతో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ బకాయిలను చెల్లిస్తామని అప్పటి మంత్రి, స్థానిక శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు గారు పలుమార్లు హామీ ఇచ్చినా చెల్లించలేదు. చివరకు ఎన్నికల కోడ్‌ను సాకుగా చూపి బకాయిలు చెల్లించలేదు. కార్మికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని మీరు ఈ మొత్తం బకాయిలను వెంటనే చెల్లించాలని కోరుతున్నా. అట్లాగే ప్రభుత్వ ఆర్డర్లతో సిరిసిల్ల కార్మికులు ఉపాధి పొందుతున్న నేపథ్యంలో మీరు ప్రత్యేక చొరవ తీసుకొని భారీగా ప్రభుత్వ ఆర్డర్లను ఇచ్చి సిరిసిల్ల కార్మికులను ఆదుకోవాలని కోరుతున్నా.

సిరిసిల్లలో నేత కార్మికులను ఓనర్లుగా మార్చేందుకు 2017 అక్టోబర్ 11న అప్పటి సీఎం కల్వకుంట్ల చంద్రశేఖరరావు గారు "వర్కర్ టు ఓనర్" పథకం కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. తొలి విడతలో ఈ కార్యక్రమానికి రూ.220 కోట్లను కేటాయిస్తున్నామని, 1104 మంది కార్మికులను మొదటి దశలో ఓనర్లుగా మారుస్తామని ప్రకటించారు. కానీ ఇంతవరకు ఇవి అమలు కాలేదు. మీరు కార్మికుల సంక్షేమం కోసం తక్షణమే ఆ నిధులు కేటాయించి నేత వర్కర్లను ఓనర్లుగా చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని కోరుతున్నా.

సిరిసిల్లలో మరమగ్గాలను ఆధునీకరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మరమగ్గాల ఆధునీకరణకు అవసరమైన నిధులు కేటాయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. అట్లాగే సిరిసిల్లలో మెగా పవర్ లూమ్ క్లస్టర్ ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం తగిన ప్రతిపాదనలు పంపితే దీన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరగా మంజూరు చేయించేందుకు నా వంతు కృషి చేస్తాను.



## దేవరకొండ నియోజకవర్గంలో కల్యాణలక్ష్మీ చెక్‌ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్, ఆర్డీఓ



దేవరకొండ వెలుతురు జనవరి 17: బుధవారం రోజున దేవరకొండ నియోజకవర్గంలో కల్యాణలక్ష్మీ చేక్‌ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్, ఆర్డీఓ గారు, మండల తహసీల్దార్, చందం పేట జడ్పీటీసీ, తాటికోల్ సర్పంచ్ రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరమ్ మహిళా అధ్యక్షురాలు, భరత్ జోడో యాత్రీ,స్టేట్ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ, జూలూరి ధనలక్ష్మి బాల్ నారాయణా గౌడ్.

# వనదేవతలను దర్శించుకున్న మంత్రులు

### ప్రత్యేక అతిథి గృహసముదాయం పనులకు శ్రీకారం

ములుగు,జనవరి17(వెలుతురు): మేడారం జాతరలో పూజారులు పాత్ర కీలకంగా ఉంటుందని, పూజారుల కోసం నూతనంగా ప్రత్యేక అతిథి గృహాన్ని నిర్మిస్తున్నామని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. జిల్లాలోని తాడ్వాయి మండలం మేడారంలో పూజారులు అతిథి గృహం సముదాయ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. దేవాదాయ శాఖ మంత్రి హోదాలో మొదటి సారిగా ఆమె మేడారంలోని వన దేవతలను సందర్శించుకున్నారు. 1.5 కోట్ల రూపాయలతో మేడారం పూజారుల కోసం నూతనంగా నిర్మించే ప్రత్యేక అతిథి గృహ సముదాయ పనులకు శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క హాజరు అయ్యారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ.. మేడారం గిరిజన జాతరలో పూజారులు పాత్ర కీలకంగా ఉంటుం దన్నారు. వారి కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా అతిథి గృహ నిర్మాణం చేపడుతుందన్నారు. వచ్చే జాతర సమయానికి ఈ అతిథి గృహం అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. నిర్మాణ పనుల్లో రాజీపడొద్దని, నాణ్యతా ప్రమాణాలు పాటించాలని అధికారులను ఆదేశించారు.




# సంపాదకీయం..

## సమగ్ర పంటల విధానం ఏదీ!

సంక్రాంతి సందర్భంగా అన్నదాతలను పొగడడం..రైతు ప్రభుత్వమని చెప్పుకోవడం మినహా సంపూర్ణంగా రైతులకు మేలు జరగడం లేదు. ఏటా వారు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్తాయిలో ఆలోచన చేయడం లేదు. కేంద్ర రాష్ట్రాలు ఉమ్మడి కార్యాచరణ అమలు చేయాల్సి ఉంది. పంట వేయడం మొదలు..కొనుగోళ్ల వరకు వారికి సాయంగా ఉండాల్సిన వ్యవసాయ శాఖ నిర్వీర్యంగా మారింది. పంటలు ఏవి వేయాలో..ఏవి వేయరకూడదో తెలియచేస్తూ ముందుకు సాగాల్సి ఉంది. బియ్యం ధరలు అనూహ్యంగా పెరుగుతున్నా..రైతులకు మాత్రం గిట్టుబాటు ధరలు దక్కడం లేదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పంటల కొనుగోళ్లు అనేవి ఏటా ఓ ప్రహసనంగా మారుతున్నాయి. పంటలను సకాలంలో కొనుగోలు చేసి వారికి డబ్బులు చెల్లించే పక్కా ఏర్పాట్లు జరగడం లేదు. కేంద్రం ఈ–నామ్ ప్రవేశ పెట్టినా రైతుల కష్టాలు తీరడం లేదు. పంటలకు జాతీయస్థాయిలో ధరలు వస్తాయని, కొనుగోళ్లు జరుగుతాయని అంతా భావించారు. మోడీ ఇచ్చిన హామీలు ఏవీ అమలు జరగడం లేదు.దీంతో ఏటా పంట ఉత్పత్తులు అమ్ముకోవడంలో అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పంటలు ఏవైనా ఈ నామ్ కింద వ్యాపారులు తీసు కోవడం లేదు. మొన్నటికి మొన్న ఖమ్మంలో మిర్చి అమ్ముకోవడానికి రైతులు నానాయాతన పడ్డారు. ఏటా ఈ ప్రహసనం జరుగుతున్నా కఠిన చర్యలకు ఉపక్రమించడం లేదు. మార్కెట్ కమిటీలు ఉత్సవ విగ్రహాల్లా మారాయి. మార్కెట్లలో కూడా పక్కాగా నిబంధనలు అమలు జరగడం లేదు. తెలంగాణలో గోదాముల సంఖ్య పెరిగి నా అందుకు తగ్గట్లుగా మార్క్‌ఫెడ్ కొనుగోళ్లు పెరగడం లేదు. ఈ పరిస్థితి తెలుగు రాష్ట్రాలకు సంబంధించి నదే కాదు..దేశ వ్యాప్తంగా ఇదే తీరుగా ఉంది. జిల్లాల్లో రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు ఒక ప్రహసనంగా మారింది. అధికారులు చెబుతున్న మాటలకు, క్షేత్రస్థాయి నెలకొన్న పరిస్థితులకు పొంతన ఉంటడం లేదు. మిల్లర్లే నేరుగా కొనుగోలు చేస్తున్న పరిస్థితులు కన్పిస్తున్నాయి. రైతు భరోసాకేంద్రాలకు వచ్చిన రైతులను కూడా మిల్లర్ల వద్దకు పంపుతుండగా వారు తేమశాతంపై మరోసారి పరీక్ష చేస్తున్నారు. మరో వైపు ప్రభుత్వ లక్ష్యం చాలా తక్కువగా ఉండటం వల్ల జిల్లాలో పండిన ధాన్యంలో దాదాపు 75 శాతం మిల్లర్లు నేరుగా రైతుల నుంచి కొనుగోలు చేస్తున్న పరిస్థితులు కన్పిస్తున్నాయి. రబీ పంటలు సాగు పూర్తయిన తరువాత కుప్పలను నూర్పిడి చేసి విక్రయించుకునేలా సిద్ధం అవుతున్నారు. ప్రధానంగా మద్దతు ధరలు దకకడం లేదు. అలాగే తేమశాతం పేరుతో తరుగు దోపిడీ సాగుతోంది. దడవాయి కూడా తప్పడం లేదు. ప్రభుత్వం నుంచి నిధులు ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితి, ప్రభుత్వం ఆంక్షలు, రవాణా ఛార్జీలు,నిల్వ చేసుకునే అవకాశం లేని వారు పొలాల్లోనే విక్రయిస్తున్నారు. ప్రధానంగా వ్యాపారులు బిపిటి ధాన్యం కొనుగోలుకు ఆసక్తి కనబరుస్తున్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో బియ్యం ధరలు కూడా భారీగా పెరగడంతో తెలంగాణ వ్యాపారులు జిల్లాకుపెద్ద సంఖ్యలో వస్తున్నారని తెలిసింది. జిల్లాకు చెందిన మిల్లర్లు తేమశాతం నిబంధనతో ఆంక్షలుపెట్టడం వల్ల రైతులు ధాన్యం ఆరబెట్టుకునేందుకు నానా తంటాలు పడాల్సి వస్తోంది. దీంతో రైతులు మిల్లర్లు, వ్యాపారులకు పొలాల్లోనే విక్రయించుకుంటున్నారు. డెల్టా ప్రాంతంలో ఎక్కువ మంది రైతులు పొలాల్లో కుప్పలు వేసి రెండో పంట వేశారు. మంచి ధర వచ్చినప్పుడు విక్రయించు కోవాలన్న లక్ష్యంతో వరిని కోసి కుప్పలు వేసి రబీ సాగు వైపు మొగ్గుచూపారు. ధాన్యం కొనుగోలులో మిల్లర్ల ఆధిపత్యం తగ్గించాలని, ఆర్‌బికె సిబ్బంది బాధ్యత తీసుకుని ఖచ్చితంగా కొనుగోలు చేస్తారని నిర్ధారణ అయిన తరువాతనే మిల్లర్ వద్దకు పంపాలని కోరారు. మాండూస్ తుపాను వల్ల నష్టపోయిన పైర్లకు సంబంధించి రైతులకు వెంటనే ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు. ఇకపోతే తెలంగాణలో పలు జిల్లాల్లో కంది రైతులకు వారు పండించిన కందులను మార్కెట్‌లో అమ్మడం ఇప్పుడు ఒక పరీక్షలా మారింది.మరోవైపు మద్దతు ధరలు పలకడం లేదు. మద్దతు ధర అందక ప్రైవేట్ వ్యాపారులకు కందులను తెగనమ్మకుంటు న్నారు. మిర్చి, పత్తిరైతుల పరిస్తితి కూడా ఇందుకు భిన్నంగా లేదు. మార్కెటింగ్ శాఖ అధికారులు పదేపదే చెబుతున్నా క్షేత్రస్థాయిలో మాత్రం మార్పులు కానరావడం లేదు. మార్కెట్లో అమ్మకానికి సిద్దంగా ఉన్న నిల్వలు అమ్ముకోలేక అన్నదాతల్లో ఆందోళన నెలకొంది. మిర్చి,పత్తి రైతులు కూడా ఇదే రకమైన ఆందోళనలో ఉన్నారు. ఓ వైపు ధరలు లేక మరోవైపు కొనుగోళ్లు సాగక ఆందోళనగా చూస్తున్నారు. సంక్రాంతి వేళ ఆనందంగా ఉండాల్సిన అన్నదాతలు కొనుగోళ్లు లేక మరికొన్నిచోట్ల తీవ్ర ఆందోళనతో ఉన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను అమ్ము కోవడం తలకుమించిన భారం అవుతోంది. దీనికితోడు గన్నీబ్యాగుల కొరత వారిని వేధిస్తోంది. ఇకపోతే నిల్వ చేయడానికి సరిపడా గోదాంలు లేవన్న ఆరోపణలు ఉన్నాయి. రైతులకు వ్యవసాయ మార్కెట్‌లో తిప్పలు తప్పడంలేదు. ఇప్పటికైనా ఇబ్బందులు లేకుండా చూడాలని రైతులు కోరుతున్నారు. 'ఈ–నామ్' విధానం పటిష్టపరచి జాతీయ స్థాయిలో ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి స్పష్టమైన ప్రణాళిక అమలు చేయాల్సి ఉంది. ఉన్నతాధి కారులు ఇప్పటికైనా సరైన నిర్ణయం తీసుకొని ఇబ్బంది లేకుండా చూడాలని రైతులు కోరుతున్నారు. మిరప, పసుపు పంటలకు ప్రభుత్వం మద్దతు ధరలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఫసల్ బీమా యోజనలో రైతులకు న్యాయం జరగగడం లేదు. మొత్తంగా సమస్యలను వదిలి పాలకులు తమ సొంత విధానాలను రుద్దతున్నారు. అలా కాకుండా క్షేత్రస్థాయి అవగాహనతో రైతు సంక్షేమకార్యక్రమాలు అమలుజరగాల్సిన అవసరం ఉంది.

## రాజకీయాల్లో చరిత్ర సృష్టించిన ఎన్టీఆర్

తెలుగు రాజకీయాల్లో చరిత్ర సృష్టించిన మహానటుడు, ఆధునిక సామాజికవేత్త నందమూరి తారకరాముడు. రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్న నాయకుడిగా చరిత్ర కెక్కారు. ఆయన రాజకీయాల్లోకి రాకముందు స్తబ్దుగా ఉన్న రాజకీయరంగంలో కొత్త తరం ఉద్భవించింది. కొత్తవారు రాజకీయంగా పైకి వచ్చారు. ఎందరినో మంత్రులను, ఎంపిలను చేసిన గనత నాటి సిఎంగా ఎన్టీఆర్‌కు దక్కింది. అణగారిన కులాలను, వర్గాలను అక్కున చేర్చుకుని వారికి రాజకీయంగా పదవులను కట్టబెట్టారు. 1996 జనవరి జనవరి18న ఎన్టీఆర్ మహాభినిష్క్రమణ చేసి అప్పుడే ఇరవై ఎనిమిదేళ్లు దాటింది. అయినా నేటికీ ఆయన జనం గుండెల్లో చిరస్థాయిగా



నిలిచపోయారు. ఉమ్మడి ఎపిలో ఆయన తెలుగుదేశం పార్టీని పెట్టి, 9నెలల స్వల్పకాలంలోనే కాంగ్రెస్ పార్టీని కూకటివేళ్లతో పెకిలించారు. ఆనాటి రాజకీయాల్లో ఆయన చరిత్ర సృష్టించారు. అన్నగా జనం గుండెల్లో నిలిచారు. ఇక చిత్రసీమలోనూ ఎందరికో చేయూతనిచ్చి ఆదుకున్నారు. అందుకే ఈ నాటికీ రామారావు జనం మదిలో అన్నగా కొలువై ఉన్నారు. తెలుగు చిత్రపరిశ్రమకు 'పెద్దాయన'గా నిలచిన నటరత్న యన్టీఆర్ నా అనుకున్నవారిని ఆదుకున్న తీరును ఈనాటికీ సినీజనం తలచుకుంటూ ఉన్నారు. అలా ఆయన అభిమానంతో వెలుగులు విరజిమ్మిన వారెందరో. తెరపై అనేక మార్లు శ్రీకృష్ణ పరమాత్మగా నటించి అలరించారు రామారావు. ఆపదలో ఉన్న భక్తులను ఆదుకొనే కన్నయ్యగా నటించడమే కాదు, నిజజీవితంలోనూ యన్టీఆర్ అదే తీరున సాగడం విశేషం.

యన్టీఆర్ ఓ సారి నమ్మితే వారి కోసం ప్రాణమిస్తారని ప్రతీతి. యన్టీఆర్ విజయవాడలో చదువుకొనే రోజుల్లో నాటకాలు వేశారు. తాను సినిమా రంగంలో అడుగుపెట్టగానే, తన తమ్ముడు త్రివిక్రమరావును, పుండరీకాక్షయ్యను మదరాసు పిలిపించుకొని వారిద్దరినీ భాగస్వాములుగా చేసి ఎన్.ఏ.టి. సంస్థపై చిత్రాలను నిర్మించారు... ఆ తరువాత పుండరీకాక్షయ్యను సోలో ప్రొడ్యూసర్ గానూ చేశారు. రామారావుతో పుండరీకాక్షయ్య 'శ్రీకృష్ణావతారం, భలేతమ్ముడు, ఆరాధన' వంటి అనేక విజయవంతమైన చిత్రాలు నిర్మించారు. అలాగే తనతో ఎన్నో చిత్రాల్లో నటించిన సత్యనారాయణకూ 'గజదొంగ'కు కాల్ షీట్స్ ఇచ్చారు. ఆ సినిమా ఎంత పెద్ద హిట్టో చెప్పక్కర్లేదు... ఇక యన్టీఆర్ తో 'సంసారం, దాసి' చిత్రాల్లో నాయికగా నటించిన లక్ష్మీరాజ్యం అడగ్గానే 'నర్తనశాల'లో అర్జున, బృహన్నల పాత్రల్లో అభినయించి అలరించిన తీరును ఎవరు మాత్రం మరచి పోగలరు? తరువాతి రోజుల్లో ఆమె నిర్మించిన 'మగాడు'లోనూ యన్టీఆర్ నటించారు. అలాగే తనతో పలు చిత్రాల్లో నటించిన భానుమతి సొంత చిత్రాల్లో నటించారు రామారావు. యన్టీఆర్ 'తాతమ్మకల'లో నటించినందుకు భానుమతి కోరగానే ఆమెకు కాల్ షీట్స్ ఇచ్చారు... యన్టీఆర్ వంటి సూపర్ స్టార్ కాల్ షీట్స్ ఇచ్చినా 'అమ్మాయి పెళ్ళి' అనే సాధారణ చిత్రం తీశారు భానుమతి. తన 'పల్లెటూరు'తోనే నాయికగా పరిచయమైన సావిత్రి దర్శకత్వం వహించిన 'మాతృదేవత'లో నటించి, ఆమెను డైరెక్టర్ గా ప్రోత్సహించారు. ఎన్టీఆర్ ఇటు రాజకీయ,చిత్రరంగాల్లో తనదైన ముద్రవేయడమే గాకుండా చరిత్ర సృష్టించిన మహనీయుడు. తెలుగు రాజకీయాల్లో చెరగని ముద్రవేసిన నాయకుడు ఎన్టీఆర్. ఆయన రాజకీయాల్లో కొత్త ఒరవడిని సృష్టించారు.

# అందరికీ ఆరోగ్య హక్కు...

75 సంవత్సరాల స్వాతంత్ర్య భారత్‌లో రాజ్యాంగ లక్ష్యమైన అందరికీ విద్య, ఆరోగ్యం ఒక నినాదంగానే మిగిలింది. వైద్యం, ఆరోగ్య రంగంలో సాధించిన ప్రగతి ఫలాలు పేద వర్గాలకు చేరువకాకపోవడంవల్ల ఆధునిక వైద్యసేవలు అందని ద్రాక్షలయ్యాయి.ఉచిత వైద్య ఆరోగ్య సేవలు పేదవర్గాలకు ఆశించిన మేరకు అందుబాటులో లేవు.అందరికీ ఆరోగ్యం దిశగా అడుగులు వేయడానికి ప్రపంచ దేశాలన్నీ ప్రాథమిక ఆరోగ్యపై దృష్టి సారించాలి. ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ అంటే ప్రజలందరికీ (కుల, మత, ప్రాంత, వర్గభేదాలు లేకుండా) సమానమైన, నాణ్యమైన కనీస ఆరోగ్య సేవలు ఇంటికి దగ్గరగా, అది తక్కువ ధరలో అందుబాటులోకి రావాలి. ప్రాథమికంగా అందించే వైద్యసేవలు సాంస్కృతికంగా ప్రజలకు ఆమోదయోగ్యమై వుండాలి. ప్రజలు అనారోగ్యానికి కారణం అవుతున్న వివిధ రంగాలను సమన్వయపరిచి ఒకే వేదికపైకి తీసుకు రావాలని ఉద్దేశంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రపంచ దేశాలన్నీ అందరికీ ఆరోగ్యాన్ని అందించాలనే లక్ష్యం చేరుకోవడానికి ప్రపంచ దేశాల ప్రభుత్వాల సమన్వయంతో ఏప్రిల్ 7 వ తేదీన ప్రపంచ ఆరోగ్యదినోత్సవాన్ని సభ్యదేశాలలో నిర్వహిస్తుంది.

ఆరోగ్యం అంటే ఏ రోగం లేకుండా వుండటం మాత్రమే కాదు ఆరోగ్యం అంటే ఒక సంపూర్ణమైన, ఆరోగ్యకరమైన శారీరక, మానసికస్థితి.సామాజిక సాంస్కృతికంగా ఉత్తమ మనుషులుగా వుండి సాటివారి ప్రాణాలకు ఉపయోగపడటం. శారీరక వ్యాయామం, యోగ జీవనశైలిలో భాగం కావాలి. ఆరోగ్యకరమైన జీవనశైలి పాటించకపోవడం వల్ల రోగాలు మన జీవితాలను శాసిస్తున్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ 1948లో ప్రజల ఆరోగ్యాన్ని పెంపొందించడానికి, ప్రపంచ ప్రజలను వ్యాధుల బారి నుండి సురక్షితంగా ఉంచడానికి, బలహీనవర్గాల ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడానికి, ప్రపంచంలో ఎవరు, ఏ మూల వున్నా కూడా వారికి అత్యున్నత ఆరోగ్యం అందించాలని ఐక్యరాజ్యసమితి పని చేస్తుంది. కరోనా వంటి అత్యవసర ఆరోగ్య పరిస్థితుల్లో అన్ని దేశాలకు దిశానిర్దేశం చేసి ఆరోగ్య సేవలను సమన్వయ పరిచింది. ప్రస్తుతం ప్రపంచంలోని 194 దేశాలలో ఈ సంస్థ పని చేస్తుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ 75 వ వార్షికోత్సవం జరుపుకొంటున్నది. డబ్లుటిఒ అందరికీ ఆరోగ్యం అనే నినాదాన్ని ఎంచుకున్నది. ప్రపంచ వ్యాప్తంగా ఆరోగ్యంపై అవగాహన పెంచడానికి కృషి చేస్తున్నది.

భారత దేశంలో ప్రజారోగ్యం దక్షిణ రాష్ట్రాలు కేరళ, తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్రలో ఆరోగ్య సూచీలు ఉత్తరాది రాష్ట్రాల కంటే మెరుగ్గా వున్నాయి. ఇక్కడ ప్రజల్లో చైతన్యం, విద్యావిధానం అందుబాటులో వున్నవనరులు కారణమని చెప్పవచ్చు. ప్రభుత్వం విడుదల చేసిన ఎన్ఎఫ్‌హెచ్ఎస్‌వి లెక్కల ప్రకారం మన రాష్ట్రంలో 69% మంది గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్నారు. ఆరోగ్యానికి ముఖ్యమైన మంచి నీటి సరఫరా సదుపాయం కేవలం 22% మందికి మాత్రమే అందుబాటులో వుంది. ఇంకా సురక్షితం కానీ పోయి మీద (కట్టెలు, బొగ్గు, పిడకలు) ఉపయోగించి వంట చేసుకునే ఇండ్లు 16% వున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో 22% ప్రజలు బహిరంగ ప్రదేశాల్లో మలమూత్ర విసర్జన చేస్తున్నారు. మహిళల ఆరోగ్య విషయంలో 30% మంది మహిళలకు 18 సం? నిండకుండానే పెళ్లిళ్ళు అవుతున్నాయి.

ఈ వయసులో ప్రత్యుత్పత్తి అవయవాలు పూర్తిగా అభివృద్ధి చెందకుండా గర్భం దాల్చుతున్నారు. దీని వలన నవజాత శిశువుల మరణాల సంఖ్య పెరుగుతున్నది. మహిళల్లో 15% మంది పోషకాహార లోపంతో, 36% మంది అధిక బరువుతో బాధపడుతున్నారు.

రెండు సంవత్సరాలలోపు వయసు వున్న పిల్లలకు 25% టీకాలు అందడం లేదు. ఐదు సంవత్సరాల లోపు వున్న పిల్లల్లో 30% మంది పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. పురుషుల్లో ప్రతి ఐదుగురిలో ఒకరికి, మహిళల్లో ప్రతి పది మందిలో ఒకరికి అధిక రక్తపోటు వుంది. ప్రతి పది మందిలో



ఒకరికి మధుమేహం వుంది. ప్రతి ఐదుగురు పురుషుల్లో పొగతాగడం, పొగాకు తినే అలవాటు వుంది. ప్రతి ముగ్గురిలో ఒకరికి మందు తాగే అలవాటు వుందని సర్వేలు చెబుతున్నాయి. పెట్టుబడిదారీ విధానంలో ప్రజారోగ్యం కార్పొరేట్ సంస్థలకు లాభం చేకూర్చే మార్కెట్ సరుకుగా మారింది. కరోనా కాలంలో జనాల ప్రాణాలను కాపాడడానికి ఆక్సిజన్ కోసం పడ్డ ఇబ్బందులు చూసి రాజస్థాన్ ప్రభుత్వం తెచ్చిన ఆరోగ్య హక్కు హర్షణీయం. మనిషికి సంపూర్ణ ఆరోగ్యం వుండాలంటే ఆరోగ్యవంతమైన జీవితం గడపాలి. చుట్టూ వుండే గాలి, నీరు, కాలుష్యం ఉత్పత్తి చేసే ఫ్యాక్టరీలు, ఇండస్ట్రీలు ఉన్నంత కాలం, ప్రజలను ఉద్యోగం పేరుతో, పోటీ పేరుతో ఆందోళనకు గురి చేసే కార్పొరేట్ సంస్థ ఉన్నంత కాలం, అసలు కనీస ఆహారం, నివాసం, పని, ఆరోగ్య సేవలు కల్పించ లేని ప్రభుత్వాలు వున్నంత కాలం సంపూర శారీరక, మానసిక, సామాజిక ఆరోగ్యం సాధ్యపడదు.

అందుకే ఆరోగ్యమనేది నినాదంగా వుండి పోకుండా అది నిజం కావాలంటే ప్రభుత్వం సామ్యవాద సమాజం వైపు అడుగులు వేయాలి. ప్రతి ఒక్కరూ ఏ రకమైన ఆర్థిక ఇబ్బందులు లేకుండా, ఆరోగ్య సేవలు ఎక్కడ కావాలంటే అక్కడ, ఎప్పుడు కావాలంటే అప్పుడు పొందే అవకాశం వుండాలి. ప్రపంచంలో 30% ప్రజలకు అత్యవసర సేవలు అందుబాటులో లేవు. ప్రతి సంవత్సరం ఆరోగ్యంపై చేసే ఖర్చులతో 20 లక్షల మంది దారిద్ర్య రేఖ దిగువకు జారిపోతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రాజస్థాన్ ప్రభుత్వం దేశంలో మొట్టమొదటి సారిగా ఆరోగ్య హక్కు చట్టం తేవడం హర్షణీయం. మనిషికి ఈ చట్టం కింద వ్యక్తి వుండే రకరకాల ఆరోగ్య హక్కులను పేర్కొన్నారు. వ్యాధి నిర్ధారణ ఆసుపత్రి వర్గాల నుండి తెలుసుకునే హక్కు, అత్యవసర సేవలు పొందడానికి అందుబాటులో వున్న ప్రైవేటు ఆసుపత్రిలో ముందస్తు డబ్బులు చెల్లించకుండానే వినియోగించుకునే హక్కు, అధిక ప్రమాణాలతో చికిత్స, ఉచిత రవాణా హక్కు, పేషెంట్ మరణించినప్పుడు ఆస్పత్రి ఖర్చులు చెల్లించారా లేదా అనే దాంతో సంబంధం లేకుండా మృతదేహాన్ని కుటుంబ సభ్యులు తీసుకు వెళ్లే హక్కు మొదలైనవి ఇందులో కల్పించారు.

ఈ హక్కులకు సంబంధించిన మొత్తం వ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుంది. కార్పొరేట్ ఆసుపత్రి నిర్వాహకులు ఈ చట్టం పట్ల నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఈ చట్టం అమలు అయితే అందరికీ ఆరోగ్యం అనేది నినాదం కాకుండా ఒక విధానంగా కొనసాగుతుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా ప్రజారోగ్యం మీద బడ్జెట్ ఎక్కువ కేటాయించి మానవ వనరుల సంరక్షణకు సమగ్రమైన ప్రజారోగ్య అభివృద్ధి వ్యూహాలను రూపొందించి అమలు చేయాలి.డ్రగ్ కంట్రోలర్ జనరల్ ఆఫ్ ఇండియా నాణ్యమైన మందుల తయారీకి బాధ్యత వహించాలి. నకిలీ మందుల తయారీని అడ్డుకోవాలి. మందుల విక్రయాల మీద ప్రభుత్వ అధికారుల నిఘా వుండాలి. జనరిక్ పేరుతో మాత్రమే మందులు విక్రయించే విధానం అమలు చెయ్యాలి. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యవసర మందులు అందుబాటులో వుంచాలి. గ్రామ పంచాయితీలలో వైద్య ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ మహిళా సంఘాలు, ఆరోగ్యకార్యకర్తలు ప్రతి వారం ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహించి ప్రజలకు ఆరోగ్య సూత్రాల పట్ల అవగాహన కల్పించాలి. ప్రభుత్వం ఉచితవైద్యం, ఉచిత విద్యను ప్రాధాన్య రంగంగా ఎంపిక చేసుకొని అభివృద్ధి పరచాలి.ప్రజారోగ్యంతోనే మానవ మనుగడకు ఉపక్రమించాలి.

# మోడీకి గెలుపు శాశ్వతం కాదు...

నరేంద్ర మోడీ 2014లో ప్రధాని అయినప్పటి నుంచి, ప్రధానంగా 2019లో రెండోసారి గెలిచినప్పటి నుంచి, భారత ప్రజాస్వామ్య వ్యవస్థపైన ఒత్తిడి ఎక్కువైంది. మోడీ ప్రభుత్వం ఎన్నికల పర్యవేక్షణ వ్యవస్థను బలహీనపరిచింది. తనకు అను కూలంగా తీర్పులు ఇచ్చే విధంగా న్యాయమూర్తులను సుముఖం చేసుకున్నది. చట్టాన్ని అమలు చేసే సంస్థలను ప్రత్యర్థులపైన ప్రయోగించడం నేర్చుకొని భారత మీడియా వ్యవస్థపైన అదుపు సాధించింది. గత సంవత్సర కాలంలోనే ప్రధాని పైన ఏదో సర దాగా జోక్ చేసినందుకు ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీకి రెండేళ్ళ జైలు శిక్ష విధించి, పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయిం చింది. కుయుక్తులలో నిష్ణాతుడైన బడా పారిశ్రామికవేత్త అదానీ చేత అంతవరకూ స్వతంత్రంగా వ్యవహరిస్తున్న ఎన్‌డిటివి ఛాన ల్‌ని కొనుగోలు చేయించింది. ప్రభుత్వాన్ని విమర్శించే పోస్టిం గులను సోషల్ మీడియా నుంచి తొలగించేందుకు నిఘా సంఘాన్ని నియమించింది. ఢిల్లీ, ముంబైలో బిబిసి కార్యాలయా లపై చట్టాలను అమలు చేసే సంస్థల చేత దాడులు చేయించింది.

మోడీని విమర్శిస్తూ డాక్యుమెంటరీ నిర్మించి ప్రదర్శించినం దుకు బిబిసిపైన కక్ష తీసుకోవడానికే దాడులు జరిపింది. వీటన్ని ంటికీ అధికారంలో ఉండడం వల్ల మోడీ శక్తి పెరిగింది. ఎన్ని కలలో విజయాలను ప్రత్యర్థుల నోళ్ళు మూయించేందుకు వినియోగించుకోవడంలో భారతీయ జనతా పార్టీ ప్రావీణ్యం సంపాదించి, 2024 లో జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో కూడా గెలుపు ప్రతిపక్షాలకు అసాధ్యమయ్యే విధంగా పావులు కదిపుతోంది. అయితే భారత ప్రజాస్వామ్యానికి ప్రాణభిక్ష పెట్టే ఓటు ఏమి చేస్తుందోనని ప్రజలు నేడు ఎదురు చూస్తున్నారు. గుజరాత్‌లో 2002లో ముస్లింలపైన జరిగిన దాడులను ప్రోత్సహించారన్న అభిప్రాయంతో నరేంద్ర మోడీ అమెరికాలో అడుగు పెట్టడాన్ని 2005లో నిషేధించారు. కానీ ఇప్పుడాయన అమెరికాలో అత్యంత విలువైన అతిథి. భారత ప్రజాస్వామ్యంలో ప్రస్తుతం నెలకొన్న సంక్షోభాన్ని అర్థం చేసుకోవాలంటే బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ గురించి తెలుసుకోవాలి. ఒకప్పుడు గాంధీ నాయకత్వంలో దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా కుదురుకున్న రాజకీయ పార్టీ బిజెపి,

దాని వెనుక దన్నుగా సిద్ధాంత బలం కలిగిన ఆర్‌ఎస్‌ఎస్ ఉంది. కాంగ్రెస్ ఉదారవాద లౌకిక వ్యవస్థను కోరుకుంటే ఆర్‌ఎస్‌ఎస్ హిందూ మతవాదాన్ని అనుసరించే భారత దేశాన్ని అపేక్షిస్తున్నది. హిందువుల కోసం, హిందువులు పాలించే హిందూ రాష్ట్ర కావాలనేది ఆర్‌ఎస్‌ఎస్ అభిప్రాయం. ప్రధాని అయిన తర్వాత మోడీకి మౌలికమైన సవాల్ కట్టెదుట నిలిచింది. మధ్యే మార్గంగా ప్రభుత్వం వ్యవహరించే విధంగా పరిమితులు ఉన్నప్పుడు తన హిందూత్వ అజెండాను ఎట్లా అమలు చేయాలన్నదే ప్రశ్న. ఆ పరిమితులను తొలగించడం ఒక్కటే మార్గం. అయితే ఆయన ఎంచుకున్న వ్యూహం భారత ప్రజా స్వామ్య హృదయాన్ని గాయపరుస్తుంది. భారత లౌకిక వాదాన్నీ, ప్రజాస్వామ్యాన్ని మోడీ కాలరాశారు. మోడీ ఇండియాలో ఏమి చేశారో అర్థం చేసుకోవాలంటే రెండు అజెండాలను కలిపి అమలు జరిపితే ఏమి అవుతుందో ఊహిస్తే చాలు. వాటిలో మొదటి అజెండా ప్రధాన మంత్రిగా హిందూత్వ సిద్ధాంతాన్ని ప్రచారం చేసి హిందువుల సమాజాన్నీ, ఓటర్లనూ విభజించడం. రెండవది న్యాయవ్యవస్థ, పర్యవేక్షక సంస్థలు, స్వేచ్ఛాయుతమైన మీడియా, ప్రతిపక్షాలను బలహీనపరిచే విధంగా తన చేతుల్లో సర్వశక్తులనూ కేంద్రీకృతం చేసుకోవడం.

ఈ రెండింటిలో ఒక అజెండా మరో అజెండాకు శక్తి ప్రసాదిస్తుంది. హిందువులలో ఎంత మంది తన హిందూత్వ వాదాన్ని ఆమోదిస్తారో మోడీ ప్రాబల్యం అంతగా పెరుగుతుంది. ఫలితంగా న్యాయమూర్తులపైనా, ఉన్నతాధికారులపైనా, విలేఖరులపైన యథేచ్ఛగా దాడులు కొనసాగడానికి అవసరమైన



శక్తిసామర్థ్యాలు సమకూరుతాయి. ప్రభుత్వాధికారాలనూ, మీడియాను తన గుప్పెటలో ఎంత గట్టిగా బంధిస్తే అంత తేలికగా హిందూత్వ వాదనను ప్రచారం చేయవచ్చు. ఈ అజెండాల అమలు ఫలితంగా ప్రభుత్వాలు మధ్యస్థంగా వ్యవహరించాలనే నియమం నీరుగారిపోతుంది. అధికార పార్టీకి అనుకూలమైన వ్యవస్థలో ఎన్నికలు జరుగుతూ ఉంటాయి. దీనితో అధికార పార్టీ గెలుస్తూ ప్రతిపక్షం నిర్వీర్యం అవుతూ వస్తుంది. మోడీ ఎదుగుదలకు ముందు బిజెపి ఎన్నికల విజయాలు పరిమితమైనవి. సమాజంలో సంపన్నులూ, కాషాయ పార్టీ ఆర్థిక విధానాలనూ, సామాజిక ధోరణులనూ సమర్థించేవారు మాత్రమే బిజెపికి ఓటు చేసేవారు.

విద్యా సంస్థలలోనూ, ప్రభుత్వ ఉద్యోగాలలోనూ రిజర్వేషన్లు అమలు చేసి చారిత్రకంగా పీడనకు గురైన వర్గాల సంక్షేమం కోసం కొనసాగుతున్న ప్రయత్నాలను సహించని అగ్రవర్ణాల వారిలో కొందరు బిజెపి సమర్థకులలో ఉన్నారు. కుల వ్యవస్థను రూపుమాపడానికి జరిగే ప్రయత్నాలనూ, రిజర్వేషన్లనూ బిజెపి వ్యతిరేకిస్తుంది. మోడీ హయాంలో బిజెపి పేద, నిమ్న వర్గాల హిందువులలో కొంతవరకూ వేళ్ళూనింది. కానీ దాని అసలు పునాది అయిన అగ్రవర్ణాలను వదులుకోలేదు. 2019 నాటికి పేద హిందువులు కూడా సంపన్న హిందువులతో పాటు బిజెపికి ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారు. మోడీ అధికారంలోకి వచ్చిన అనంతరం హిందూత్వ భావజాలాన్ని వ్యాప్తి చేయడంలో సాధించిన విజయం కీలకమైనది. ఇవి కాక ఇతర విషయాలు కూడా ముఖ్యమైనవి ఉన్నాయి. మోడీ, రాష్ట్ర స్థాయి బిజెపి నాయకులు హిందూత్వ సిద్ధాంతాన్ని తమ ఉపన్యాసాలలో పదేపదే ఉటంకిస్తున్నారు. ముస్లింల హక్కులకు కావాలనే భంగం కలిగిస్తున్నారు. పొరుగున ఉన్న ముస్లింలు ఏమి చేస్తారోనన్న ఆందోళన హిందువులలో పెరిగే విధంగా మాట్లాడటం, చేయడం బిజెపి నాయకుల వ్యూహం. ఇంత వరకూ బిజెపి సాధించిన విజయాలు భావజాలానికి సంబంధించినవే.


పౌరసత్వ సవరణ చట్టం, కశ్మీర్ ప్రత్యేక ప్రతిపత్తిని తొలగించే చట్టం, పాఠ్యాంశాలలో భారత చరిత్రలో ముస్లింల పాత్రను తగ్గించడం లేదా ఎత్తివేయడం లాంటివి అన్నీ బిజెపి సైద్ధాంతిక పోకడలకు నిదర్శనాలు. జమ్మూ–కశ్మీర్ ఒక్కటే ముస్లింలు మెజారిటీ ఉన్న రాష్ట్రం. పాకిస్తాన్‌తో వివాదం ఉన్న రాష్ట్రం కూడా అదే. 2019లో మోడీ రద్దు చేసే వరకూ జమ్మూ–కశ్మీర్‌కి ప్రత్యేక ప్రతిపత్తి ఉండేది. వాస్తవానికి హిందువులలో విభేదాల పరిష్కారం చేయడం కంటే కూడా ప్రధానమైనది ముస్లింలతో హిందువులకు ఉన్న విభేదాలనే విషయాన్ని ప్రచారం చేయడంలో బిజెపి రాజ్యశక్తిని వినియోగించింది. ఇటువంటి ప్రచారానికి లవ్ జిహాద్ ఒక ఉదాహరణ. హిందువుల అమ్మాయిలను ప్రేమ పేరుతో వంచించి, పెళ్ళి చేసుకొని వారిని ఇస్లాంలోకి మార్చడం ద్వారా దేశంలో మెజారిటీగా ఉన్న హిందువులను మైనారిటీలుగా మార్చాలనే కుట్ర లవ్ జిహాద్ అని ప్రచారం. ఈ కారణంగా కొందరు ముస్లిం యువకులను అరెస్టు చేశారు.

ఇదే ఇతివృత్తంతో వచ్చిన కేరళ స్టోరీ సినిమాను హిందూత్వ వాదులూ, బిజెపి ప్రభుత్వాలూ ప్రోత్సహించాయి. ముస్లిం వ్యతిరేకతను ప్రచారం చేయడం వల్ల ప్రజల వైఖరిలో మార్పు వచ్చినట్టు అధ్యయనాలు తెలుపుతున్నాయి. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముస్లింలను లాగికొట్టి చంపే ఘటనల సంఖ్య పెరిగిందని వర్షణే తయారు చేసిన 2022 పరిశోధనాపత్రం స్పష్టం చేసింది. తమ పైన రాజ్యం చర్య తీసుకోదనే భరోసా నిందితులకు ఉన్నప్పుడే ముస్లింలను కొట్టి చంపడం సాధ్యం అవుతుంది అని వర్షణే అంటారు. భారత ప్రజాస్వామ్యం సంక్షోభంలో పడటం ఇదే మొదటిసారి కాదు. అంతర్యుద్ధం పోకడలు స్పష్టంగా కనిపిస్తున్న దశలో మోడీలాగానే ప్రజలలో ప్రాబల్యం కలిగిన కాంగ్రెస్ ప్రధాని ఇందిరాగాంధీ ఆత్యయిక పరిస్థితి (ఎమర్జెన్సీ)ని 1975 జూన్‌లో ప్రకటించారు. అన్ని ప్రాథ మిక హక్కులనూ, స్వేచ్ఛలనూ హరించారు. దాదాపు రెండేళ్ళ పాటు భారత నియంతత్వ పాలనలో మగ్గింది.

ఆర్‌ఎస్‌ఎస్ నాయకులతో సహా ఇందిరా గాంధీ రాజకీయ ప్రత్యర్థులను అరెస్టు చేసి జైల్లో కుక్కించారు. మార్చి 1977లో అత్యయిక పరిస్థితిని అకస్మాత్తుగా ఎత్తివేశారు. ఇందిరాగాంధీ ఎన్నికలు ప్రకటించారు. కాంగ్రెస్ ఓడిపోయింది. ఐచ్ఛికంగానే ఇందిర అధికారం నుంచి తప్పుకున్నారు. తర్వాత జరిగిన ఎన్నికలలో ఘన విజయం సాధించి మళ్ళీ అధికారంలోకి వచ్చారు. అప్పటి నుంచి కాంగ్రెస్ ఆధిక్యం గల వ్యవస్థ పోయి ఆరోగ్యకరమైన బహు పార్టీల వ్యవస్థ అమలులోకి వచ్చింది. మోడీ కూడా అంతే ఆకస్మికంగా, అంతే ఆశ్చర్యకరంగా అధికారం కోల్పోవచ్చు. తక్షణ సమస్యలకు స్పందిస్తూ ఆత్యయిక పరిస్థితిని ఇందిరా గాంధీ విధించారు. ఇందుకు భిన్నంగా మోడీ అనేక సంవత్సరాలుగా వ్యవస్థలను భ్రష్టుపట్టించి ఒక పద్ధతి ప్రకారం అప్రకటిత నియంతత్వాన్ని ప్రవేశపెట్టారు. అయితే ప్రస్తుత పరిస్థితిని ఎమర్జెన్సీ పరిస్థితితో పోల్చడం సరైనదో కాదో చెప్పలేము కానీ భారత ప్రజాస్వామ్యం ఇంకా చచ్చిపోలేదనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలి.

ఎందుకంటే 2024లో సార్వత్రిక ఎన్నికలు జరుగనున్నాయి. అమెరికాలో ట్రంప్ లాగా, బ్రెజిల్‌లో జాయిర్ బోల్సోనారో లాగానే మోడీ కూడా పరాజయం పొందవచ్చు. బిజెపిని ఓడించివచ్చని ఇటీవల పశ్చిమ బెంగాల్‌లో, కర్ణాటకలో ప్రజలు నిరూపించారు. భారత సమాఖ్య వ్యవస్థలో రాష్ట్ర ప్రభుత్వాలకు బలం ఉంటుంది. జాతీయ స్థాయిలో సైతం ప్రజలకు సందేశం పంపించగల శక్తి ప్రతిపక్షాలకు లేకపోలేదు.

## శ్రీరాముని విగ్రహ ప్రతిష్ఠాపనకు బర్దిపూర్ శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధిపతికి ఆహ్వానం



**జహీరాబాద్, 17 జనవరి, వెలుతురు :** జనవరి 22న అయోధ్య లో శ్రీరాం మందిర్ లో బలరాముని విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలకు సంగారెడ్డి జిల్లా ఝరా సంగం మండలంలోని బర్దిపూర్ శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధిపతి సిద్దేశ్వరానందగిరి మహారాజ్ కు ఆహ్వానం లభించింది. ఈ మేరకు శ్రీ దత్తగిరి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అల్లాడి వీరేశం, గ్రామస్తుల ఆధ్వర్యంలో వివరాలను వెల్లడించారు. దత్త గిరి మహారాజ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విశ్వ మానవ ధర్మ ప్రచారం, వైదిక సేవ, ధర్మ ప్రచారాలను గుర్తించి అయోధ్య శ్రీరామ జన్మభూమి ట్రస్ట్ వారు ఆహ్వానించడం ఆనందదాయకమని తమ అదృష్టంగా భావిస్తున్నామని ఆశ్రమ పీఠాధిపతి అవధూత గిరి మహారాజ్, ట్రస్ట్ చైర్మన్ అల్లాడి వీరేశం పేర్కొన్నారు.

## ఆడిటోరియంలో కళ్యాణలక్ష్మి చెక్‌ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా.పట్లోల సంజీవ రెడ్డి

**వెలుతురు, నారాయణఖేడ్ జనవరి 17:** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో ఆడిటో రియం సమావేశం కళ్యాణ లక్ష్మి చెక్ పంపిణిలో ప్రజా సంక్షేమం దృష్ట్యా మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల అనుసరం కాంగ్రెస్ పాలనలో అందరికి సంక్షేమ ఫలాలు అందాలన్నదే తమ




పాల్గొన్న ఎమ్మెల్యే పట్లోల సంజీవ రెడ్డి కాంగ్రెస్ పాలనలో పార్టీలకు అతీతంగా ప్రజలకు కళ్యాణ లక్ష్మి చెక్‌లు పంపిణి చేయడం జరిగింది. గత ప్రభుత్వం లీడర్ లు ప్రజలకు అప్పిన చెక్ లు లక్ష్యం అని వారు తెలిపారు .మండలం పార్టీ అధ్యక్షులు . సర్పంచ్ లు. ఎంపీటీసీ లు అధికారులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భావితరాలకు అయోధ్య చరిత్రను వివరించాలి

### ఆర్ ఎస్ ఎస్ బాధ్యులు సామల కిరణ్, శంకరయ్య..

**తిమ్మాపూర్ మండలం వెలుతురు జనవరి 17:** అయోధ్య రాంమందిర్ నిర్మాణం కోసం హైందవ జాతి పై



జరిగిన ఆకృత్యాలను భావితరాలకు వివరించాలని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ విభాగ్ శారీరక్ ప్రముఖ్ సామల కిరణ్, విభాగ్ ప్రచార ప్రముఖ్ శంకరయ్య సూచించారు.అయోధ్య రామ మందిరంలో ఈనెల 22 న ప్రాణప్రతిష్ట ఘట్టం జరగనున్న నేపథ్యంలో గ్రామాల్లోని ఆలయాల్లో మహత్తర కార్యక్రమాన్ని భక్తులు వీక్షించడానికి చేపట్టాల్సిన ఏర్పాట్ల కోసం బుధవారం తిమ్మాపూర్ మండలంలోని కొత్తపల్లిలో గల ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో తిమ్మాపూర్ ఖండ ( తిమ్మాపూర్ , చిగురుమామిడి, గన్నేరువరం మండలాలు ) సన్నాహక సమావేశం



నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న వారు మాట్లాడుతూ అయోధ్య లో రాముని గుడి నిర్మాణానికి ఏర్పడ్డ ఎన్నో అడ్డంకులు, ఆలయ నిర్మాణం కోసం ఎంతోమంది చేసిన ప్రాణ త్యాగాలు , కోర్టు వివాదాలు, రాజకీయ పార్టీల యొక్క కుతంత్రాలు, అయోధ్య రామ మందిరం యొక్క పూర్తి సమాచారం , ఇతరత్రా అంశాలను జాగృతి ప్రత్యేక సంచికలో పూర్తి స్థాయిలో పొందుపరిచారనీ, సంచికను ప్రతీ ఒక్కరూ చదవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అట్టి జాగృతి ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు .అయోధ్య లో బాల రాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా ఈ నెల 22న ప్రతీ ఇంటిలో ఐదు అపైన దీపాలను వెలిగించి ఊరంతా



దీపావళి పండుగను తలపించేలా ఏర్పాట్లు చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యావాహ కొండేటి బాలరాజు, సహకార్యవాహ గుత్తికొండ రాజశేఖర్ ,పుల్లూరి రామారావు,సందీప్,దరిపెల్లి నర్సింగారావు, ఆవుల కుమార్, వినీత్ కొంటు సంపత్, తో పాటుగా వివిధ క్షేత్రాలకు సంబందించిన ముఖ్య కార్యకర్తలు, 300 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కూరపాటి సమ్మయ్య



కరీంనగర్ కలెక్టరేట్ ముందు నిరసన వ్యక్తం చేస్తున్న భార్య గీత, కుటుంబ సభ్యులు

- హన్మాజీపల్లి గ్రామనికి చెందిన కూరపాటి సమ్మయ్య ఆత్మహత్యాయత్నం
- పెట్రోల్ పోసుకుని నిరసన తెలిపిన భార్య గీత, కుటుంబ సభ్యులు
- గన్నేరువరం ఎంపీపీ వేధిస్తున్నాడని కలెక్టర్, పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు.

## కలెక్టరేట్ ముందు ఆత్మహత్యాయత్నం...

**కరీంనగర్, వెలుతురు జనవరి 17:** కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలం హన్మాజీపల్లి గ్రామానికి చెందిన కూరపాటి సమ్మయ్య అలియాస్ దుకాణం సంపత్ ను గత నెల రోజుల నుండి గన్నేరువరం మండల ఎంపీపీ లింగాల మల్లారెడ్డి వేడిస్తున్నాడని బుధవారం కలెక్టరేట్ ముందు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. ఎంపీపీ ని కఠినంగా శిక్షించాలని తన భర్త ఆత్మహత్యాయత్నానికి కారణమైన లింగాల మల్లారెడ్డిని అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ, మాకు ప్రాణం భయం ఉందని ఆవేదన వ్యక్తం చేసారు. అధికారాన్ని ఉపయోగించి కొట్టించి, చిత్రహింసలు పెట్టి భయభ్రాంతులకు గురిచేసరని నా భర్త ఆత్మహత్యయత్నానికి కారణమయ్యాడని తెలుపుతూ కుటుంబసభ్యులు పెట్రోల్ పోసుకోబోగా సంఘటన స్థలం లో వున్నా పోలీసులు అడ్డుకున్నారు.

వెలుతురు తెలుగు దిన పత్రిక CLASSIFIEDS












## నేడు మండల వ్యాప్తంగా విద్యుత్తుకు అంతరాయం

**- సహాయక ఇంజనీర్ హైమద్ అలీ**



**కొల్చారం,జనవరి 17 (వెలుతురు):** మెదక్ జిల్లా కొల్చారం మండల వ్యాప్తంగా గురువారం విద్యుత్తు అంతరాయం ఉంటుందని విద్యుత్తు సహాయక ఇంజనీరు హైమద్ అలీ ఒక ప్రకటనలో తెలిపారు. కౌడిపల్లి మండల కేంద్రంలోని 33/133 కె.వి ఈ హెచ్ టి సబ్ స్టేషన్ లో మెయింటెనెన్స్ పనులు జరుగుతున్నందున గురువారం ఉదయం 11 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు విద్యుత్తు అంతరాయం ఉంటుందని తెలియజేశారు. ఈ విషయమై కొల్చారం మండల ప్రజలు విద్యుత్ శాఖకు సహకరించాలని కోరారు.

## కంగ్టి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సాధారణ సర్వసభ్య సమావేశములో పాల్గొన్న ఎమ్మెల్యే పట్లోల సంజీవ రెడ్డి

**వెలుతురూ ప్రతినిధి కంగ్టి:** సంగారెడ్డి జిల్లా నారాయణ ఖేడ్ నియోజకవర్గంలోని కంగ్టి మండలకేంద్రములో జరిగిన సాధారణ సర్వ సభ్య సమావేశంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే పట్లోలా





సంజీవ్ రెడ్డి అనంతరం లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు అలాగే ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలను వాటి ప్రయోజనలను ప్రజలకు వివరంగా తెలియజెయవలసిందిగా అధికారులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ సంగీత వెంకట్ రెడ్డి. జడ్పీటీసీ లలిత ఆంజనేయులు, వైస్ ఎంపీపీ రేఖ చంద్రశేఖర్ పాటిల్,పిఎసిఎస్ మారుతీ రెడ్డి,మండలం పార్టీ అధ్యక్షులు,సర్పంచ్లు, ఎంపీటీసీలు అధికారులు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయిని తరలిస్తున్న ముగ్గురు వ్యక్తుల అరెస్టు

**శంకర్‌పల్లి, జనవరి 17 (వెలుతురు):** శంకర్ పల్లి మండల పరిధిలోని ఇంద్రారెడ్డి నగర్ గ్రామం ఓ ఆర్ ఆర్ సర్వీస్ రోడ్డు మీదుగా నిషేదిత డ్రగ్స్ (గంజాయి) ని తరలిస్తున్నట్లు నమ్మదగిన సమాచారం మేరకు మోకిలా పోలీస్ వారు బుధవారం రోజు ఉదయం 6 గంటల సమయంలో ఇంద్రారెడ్డి నగర్ ఓ ఆర్ ఆర్ సర్వీస్ రోడ్డు వద్దకు చేరుకొని ఇద్దరు మగ వ్యక్తులు, ఒక ఆడమనిషి రెండు సంచులతో ఉండటం గమనించి వారి సంచులు చేయగా అందులో కొన్ని బ్రౌన్ కలర్ పార్సిల్ 22 ప్యాకెట్స్ కనబడడంతో వారిని విచారించగా అందులో 44 కేజీల గంజాయి ఉన్నట్లు మోకిలా పోలీసు వారు తెలిపారు. ఆ ముగ్గురు వ్యక్తులు మహారాష్ట్ర రాష్ట్రానికి సంబంధించిన వారీగా గుర్తించారు. ఇట్టి గంజాయిని స్వాధీన పరుచుకుని నిందితులను అదుపులోకి సుకున్నామని పోలీసు వారు తెలిపారు.





## తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలు

**ఆయన్ష్ భార్గవ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చెర్వుగట్టు లో అన్నదానం**

**ట్రస్ట్ చైర్మన్ బోదుల మురళి, శనార్తి తెలంగాణ మండల రిపోర్టర్ గంగాపురం సాయి**

**వెలుతురు న్యూస్ నారాయణపూర్:** ప్రశ్నించే గొంతుక ప్రజల సమస్యలపై నిత్యం పోరాడే వ్యక్తి తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలను బుధవారం అయాన్ష్ భార్గవ్ సేవా ట్రస్ట్ ఫౌండర్ బోదుల మురళి,సంస్థాన్ నారాయణపురం శనార్తి తెలంగాణ మండల రిపోర్టర్ గంగాపురం సాయి గౌడ్ ఆధ్వర్యంలో కలిసి నల్గొండ జిల్లా నార్కట్



పల్లి మండలం చెరువుగట్టు లోని జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో అభాగ్యులకు అన్నదాన నిర్వహించారు..ఈ సందర్భంగా ట్రస్ట్ ఫౌండర్ మురళి మాట్లాడుతూ ప్రజల కోసం నిత్యం క్యూ న్యూస్ వేదికగా చేసుకొని పోరాడుతూ సమస్యలను పరిగణంలోకి తీసుకొని వేలాదిమంది పేదల బాదాలను తెలుసుకొని న్యాయం చేయగలిగిన వ్యక్తి తీన్మార్ మల్లన్న అన్నారు..ట్రస్టు ఆధ్వర్యంలో తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు..మేము చేస్తున్న సేవా కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందిస్తున్న వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





### హనుమాన్ దేవస్థానం నుండి శబరిమలకు ఇరుముళ్ళు కట్టుకుని

## బయలుదేరిన అయ్యప్ప స్వాములు

**తుర్కయంజాల్ వెలుతురు జనవరి 17:** స్వామియే శరణమయ్యప్ప బుధవారం రోజున తుర్కయంజాల్ హనుమాన్ దేవస్థానం నుండి శబరిమలకు ఇరుముళ్ళు కట్టుకుని కన్నె స్వాములు, కత్తి స్వాములు, గంటసాములు, గధ స్వాములు, గురు స్వాములు కలిసి బయలుదేరినారు, ఈ కార్యక్రమంలో తూళ్ళ నరసింహ గౌడ్ గురుస్వామి, గౌని శ్రీనివాస్ గౌడ్ గురుస్వామి, గౌని రాజు గౌడ్ గురుస్వామి, ప్రతాప్ గురుస్వామి, గంగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి గురు స్వామి, శ్రీనివాస్ గురుస్వామి, గౌని వీరస్వామి గురుస్వామి, మల్లేష్ గురుస్వామి, మహేష్ గురుస్వామి, వెంకటేష్ గురుస్వామి, దేశగౌని ముఖేష్ కన్నెస్వామి, దేశగౌని నరేందర్ గౌడ్, తూళ్ళ శ్రీనివాస్ గౌడ్, రామ్ రెడ్డి, కృష్ణారెడ్డి తూళ్ళ నిశాంత్ గౌడ్, వీరు అందరి కలిసి శబరిమల యాత్ర బయలుదేరినారు స్వామియే శరణమయ్యప్ప





## గ్రామాల అభివృద్ధికి ఏ పనులు చేపడితే బాగుంటుందో క్షేత్రస్థాయిలో పనులు గుర్తించాలి

**జిల్లా కలెక్టరు హనుమంతు కే.జెండగే**

**యాదాద్రి భువనగిరి జిల్లా వెలుతురు జనవరి 17:** గ్రామ పంచాయితీల అభివృద్ధి ప్లాన్ (జీపీడీపీ) రూపొందించి ఈనెల 27 లోగా గ్రామ సభలలో తీర్మాణాలు చేపట్టాలని, ఉపాధి హామీ పనులలో కూలీల శాతం పెరిగేలా క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టరు హనుమంతు కే.జెండగే మండల అభివృద్ధి అధికారులను ఆదేశించారు.

బుధవారం నాడు కలెక్టరేటు సమావేశ మందిరంలో మండల అభివృద్ధి అధికారులు, ఎపిఓలు, టిసి.లతో ఆయన గ్రామ పంచాయితీ అభివృద్ధి ప్లాన్ (జీపీడీపీ) తీర్మాణాలు, ఉపాధి హామీ పనులను మండలాల వారిగా సమీక్షించారు. గ్రామాల అభివృద్ధికి సంబంధించిన అన్ని శాఖల సమన్వయంతో 2024-25 సంవత్సరానికి గాను గ్రామ పంచాయితీ సెక్రటరీ నోడల్ అధికారిగా గ్రామ అభివృద్ధి ప్లాన్ రూపొందించుకొని ఈనెల 27 న గ్రామ సభల ద్వారా తీర్మాణాలు రూపొందించాలని, జనవరి 31 లోగా సంబధిత ఆన్లైన్ సైట్ లో అప్లోడ్ చేయాలని తెలిపారు. గ్రామ పంచాయితీలలో చేపట్టిన పనుల తీర్మాణాలను పరిశీలించి గ్రామ పంచాయితీలలో కవర్ కాని పనులను మండల స్థాయి అభివృద్ధి ప్లాన్ ద్వారా (ఎంపీడీపీ) వచ్చే ఫిబ్రవరి 7 వ తేదీలోగా తీర్మాణం చేపట్టి 10 వ తేదీ లోగా అప్ లోడ్ చేయాలని, అలాగే జిల్లా స్థాయిలో ఫిబ్రవరి 16 లోపు తీర్మాణం పూర్తి చేసి 20 వ తేది లోగా అప్ లోడ్ చేయాలని ఆదేశించారు. పారిశుద్యం, త్రాగునీరు, తదితర గ్రామ పంచాయితీల అవసరాలను, అభివృద్ధిని దృష్టిలో వుంచుకొని తీర్మాణాలు చేపట్టాలని సూచించారు. ఉపాధి హామీ పనులలో ఎలాంటి అలసత్వం ఉండవద్దని, గ్రామాల అభివృద్ధికి ఏ పనులు చేపడితే బాగుంటుందో క్షేత్రస్థాయిలో పనులు గుర్తించాలని, పనులపై స్పష్టమైన అవగాహన ఉండాలని, గ్రామాలలో అర్హులైన ప్రతి ఒక్కరికి



పని కల్పించాలని, కూలీల శాతం పెరిగేలా క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గ్రామ అవసరాలను బట్టి తీర్మాణించిన పనులను త్వరితగతిన ఆమోదం పొంది పనులను ప్రారంభించాలని, ప్రధానమైన పనులు ఫామ్ పాండ్స్, ఫిష్ పాండ్స్, ఇంకుడు గుంతలు, నీటి సంరక్షణ పనులు, వ్యవసాయ అనుబంధ పనులు, వ్యక్తిగత పనులకు ప్రాధాన్యతనిచ్చేలా పనులను గుర్తించి ప్రతిపాదనలు తయారు చేయాలని, పనులకు హాజరు అయ్యే కూలీలకు వంద శాతం మొబైల్ యాప్ ద్వారా హాజరు చేపట్టాలని, చేసిన పనులకు భువన సాఫ్ట్ వేర్ లో అప్లోడ్ చేయాలని, పనులలో నాణ్యత పాటించాలని, ఎం.బి. రికార్డులు చేపట్టి కూలీలకు సకాలంలో వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని, స్వచ్ఛభారత్ సంబంధించి అన్ని కార్యాలయాలలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధించే విధంగా చర్యలు తీసుకోవాలని, స్వచ్ఛ భారత్ పారిశుద్యం పనులపై ఇంటింటి సర్వే త్వరగా పూర్తి చేయాలని, మురికి కాలువల చివరి భాగంలో ప్రజలకు అవసరమైన కమ్యూనిటీ సోక్ పిట్స్ ఏర్పాటు చేసి పారిశుద్యం మెరుగుపరచాలనితెలిపారు. నర్సరీలలో అన్ని మొక్కలు వంద శాతం బ్రతికేలా, పెరిగేలా సంరక్షణ చర్యలు పకడ్బందీగా చేపట్టాలని, నర్సరీలలో ప్రజలకు అవసరమైన కరివేపాకు, కుంకుడు, గంగరేగి, సీతాఫలం, ఈత, బొడ్డుమల్లె, సీతమ్మ జెడ, కాగితం పూల చెట్లు పెంచేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి శుక్రవారం వాటరింగ్ డే చేపట్టి ప్లాంటేషన్ మొక్కలకు వాటరింగ్ చేపట్టాలని, సంబంధిత ఫోటోలను అప్లోడ్ చేయాలని తెలిపారు. మండల కార్యాలయాలు, పరిసరాలు ఎలాంటి చెత్తచెదారం లేకుండా పరిశుభ్రంగా ఉండాలని, అలాగే ఉపాధి హామీ సంబంధించిన రికార్డులు, రిజిష్టర్ల నిర్వహణ శుభ్రంగా, క్రమపద్ధతిగా ఉండాలని, సరైన చోట వాటిని భద్రపరచాలని ఆదేశించారు.

సమీక్షా సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు జి.వీరారెడ్డి, జిల్లా పరిషత్ ముఖ కార్యనిర్వహణ అధికారి సి.హెచ్. కృష్ణారెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, ఎ.పి.డి. శ్యామల, తదితరులు పాల్గొన్నారు.






## ప్రేక్షకులకు అసౌకర్యం కలుగకుండా టెస్ట్ మ్యాచ్ నిర్వహించాలి

**టెస్ట్ క్రికెట్ మ్యాచ్ నిర్వహణకు సంబంధించిన భద్రతా ఏర్పాట్ల పరిశీలించిన రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఐపిఎస్**

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఉప్పల్ వెలుతురు జనవరి 17:** జనవరి 25 నుండి 29 వ తేదీల మధ్య ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఐదు రోజుల పాటు జరగనున్న టెస్ట్ క్రికెట్ మ్యాచ్ నిర్వహణకు సంబంధించిన భద్రతా ఏర్పాట్ల గురించి రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఐపిఎస్, డిసిపి మల్కాజ్ గిరి పద్మజ ఐపిఎస్, హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ప్రతినిధులతో ఉప్పల్ స్టేడియంలో సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో సీపీ శ్రీ సుధీర్ బాబు ఐపీఎస్ గారు మాట్లాడుతూ, ఉప్పల్ స్టేడియంలో జరిగే క్రికెట్ మ్యాచ్‌ల నిర్వహణ ఎంతో ప్రతిష్టాత్మకమైనదని, రాచకొండ కమిషన రేట్ పరిధిలో క్రికెట్ పోటీలు నిర్వహించడం గొప్ప అవకాశం అని, తగిన విధంగా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ప్రేక్షకులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా బందోబస్తు ఏర్పాట్లు చేయాలని, భారీ సంఖ్యలో ప్రేక్షకులు వచ్చే అవకాశం ఉంటుంది కాబట్టి అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో జరుగనున్న టెస్ట్ క్రికెట్ మ్యాచ్ నిర్వహణలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా అవసరమైన అన్ని రకాల సెక్యూరిటీ పరమైన




జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. టికెట్ల పంపిణీ సక్రమంగా జరిగేలా చూడాలని , హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ప్రతినిధులతో సమన్వయం చేసుకోవాలని అధికారులకు సూచించారు. కూల్ డ్రింక్స్, ఇతర ఆహార పదార్థాల ధరలు నిబంధనల మేరకు ఉండేలా చర్యలు తీసుకోవాలని హెచ్ సి ఎ అధికారులను ఆదేశించారు. స్టేడియం పరిసరాల్లో సీసీటీవీలను ఏర్పాటు చేయాలని సూచించారు.ప్రేక్షకులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా



ఉండేందుకు అవసరమైన పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రతీ ఒక్కరి కదలికలూ సీసీటీవీ కెమెరాల్లో నిక్షిప్తం అవుతాయని పేర్కొన్నారు. పాసుల జారీలో తగిన విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించాలని అధికారులను ఆదేశించారు. నకిలీ టికెట్లు అమ్మేవారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని, టికెట్ల పంపిణీ పూర్తి పారదర్శకంగా జరుగుతుందని తెలిపారు.

ఈ సమావేశంలో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జగన్ మోహన్ రావు, వైస్ ప్రెసిడెంట్ దల్జిత్ సింగ్, హెచ్ సి ఎ సెక్రెటరీ దేవరాజు డిసిపి మల్కాజ్ గిరి పద్మజ ఐపిఎస్, అడ్మిన్ డీసీపీ ఇందిర, ఎస్బి డీసీపీ కరుణా కర్, ట్రాఫిక్ డీసీపీ మల్కాజిగిరి అదనపులు డీసీపీ వెంకట రమణ, రఫిక్ తదితరులు పాల్గొన్నారు.


నూతన గౌడ సంఘం
NUTHANA GOUDA SANGAM-TELANGANA
NGS
(Regd.No. 46/2021)
ముద్దగోని రామ్మోహన్ గౌడ్
సలహాదారులు
ఉడుతల బాలకృష్ణ గౌడ్
నూతన గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు
మహేష్ కుమార్ గౌడ్ గారికి
ఎం.ఎల్.సి. గా ఎన్నికైనందున వారికి
హార్ధిక శుభాకాంక్షలు
NUTHANA GOUDA SANGAM
జి. అంజా గౌడ్
సోషల్ మీడియా ఇంచార్జ్
NUTHANA GOUDA SANGAM-TELANGANA STATE




## తెలుగు రాష్ట్రాలకు కొత్తగా 9మంది ఐపిఎస్‌లు

### తెలంగాణకు ఆరుగురు..ఎపికి ముగ్గురు కేటాయింపు

**న్యూఢిల్లీ,జనవరి17(వెలుతురు):** తెలుగు రాష్ట్రాలకు కొత్త ఐపీఎస్ అధికారుల్ని కేటాయిస్తూ కేంద్ర హోం మంత్రిత్వ శాఖ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తం 9మంది అధికారులను కేటాయించారు. ఇందులో ఆంధ్రప్రదేశ్‌కు ముగ్గురు.. తెలంగాణకు ఆరుగురిని కేటాయించింది. ఈ అధికారులంతా 2022 బ్యాచ్‌కు చెందిన వాళ్లు. తెలంగాణకు అయేషా ఫాతిమా, మంధారే సోహం సునీల్, సాయి కిరణ్, మనన్ భట్, రాహుల్ కాంత్, రుత్విక్ సాయిని కేటాయించారు. ఇటీవల ఢిల్లీ పర్యటనలో కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కలిసిన సీఎం రేవంత్ రెడ్డి అదనంగా ఐపీఎస్ అధికారులను కేటాయించాలని విజ్ఞప్తి చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఆరుగురిని కేటాయించారు. ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన అధికారుల పేర్లపై స్పష్టత రావాల్సి ఉంది.

## తాటి చెట్టు ఎక్కిన తరవాత గుండెపోటు

### చెట్టుపైనే ప్రాణాలు వదిలిన గీతకార్మికుడు

**యాదాద్రి భువనగిరి,జనవరి17(వెలుతురు):** మోత్కూర్ పరిధిలోని రాజన్నగూడెంలో విషాదం నెలకొంది. తాటి చెట్టుపైనే గుండెపోటుతో గీత కార్మికుడు మృతి చెందాడు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు వచ్చి గీత కార్మికుడి డెడ్‌బాడీని తాటి చెట్టుపై నుంచి కిందకు దించారు. లక్ష్మయ్య(68) అనే గీత కార్మికుడు కల్లు గీసేందుకు బుధవారం ఉదయం తాటి చెట్టు ఎక్కాడు. కల్లు గీస్తుండగానే ఆయనకు గుండెపోటు వచ్చింది. దీంతో చెట్టుపైనే లక్ష్మయ్య ప్రాణాలొదిలాడు. స్థానిక రైతులు లక్ష్మయ్యను గమనించి పోలీసులకు సమాచారం అందించారు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు.. మృతదేహాన్ని కిందకు దించారు. లక్ష్మయ్య మృతితో ఆయన కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## ప్రపంచం గర్వించదగ్గ రీతిలో అంబేద్కర్ విగ్రహం

### మంత్రి మేరుగ నాగార్జున వెల్లడి

**విజయవాడ,జనవరి17(వెలుతురు):** ప్రపంచం గర్వించదగిన రీతిలో అంబేద్కర్ విగ్రహం మన రాష్ట్రంలో ఏర్పాటైందని మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. ఈనెల 19వ తేదీన విగ్రహం ఆవిష్కరణ వైభవంగా నిర్వహిస్తామన్నారు. తుమ్మలపల్లి క్షేత్రయ్యవారి కళాక్షేత్రంలో డా.బీ.ఆర్ అంబేద్కర్ రాష్ట్రస్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మయన్మార్ నుంచి వచ్చిన బౌద్ధ భిక్షువులు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతూ.. అంబేద్కర్ విగ్రహం పెడతామని మోసం చేసిన వ్యక్తి చంద్రబాబు. గత పాలనలో అవమానాలు.. అవహేళనలు.. దాడులు.. చూశాం. సీఎం జగన్ వల్లే మేం రాజ్యాధికారం పొందగలిగాం. విజయవాడ నడిబొడ్డున అంబేద్కర్ విగ్రహం పెడతానని సీఎం చెప్పారు. చెప్పినట్లుగానే రూ. 425 కోట్లతో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేశారని మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి ఆదిమూలపు సురేష్, ఎమ్మెల్యే మల్లాది విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## కుక్కలదాడిలో జాతీయ పక్షి నెమలి మృత్యువాత

**యాదాద్రి భువనగిరి,జనవరి17(వెలుతురు):** కుక్కలదాడిలో జాతీయ పక్షి నెమలి మృత్యువాత పడింది. ఈ సంఘటన యాదగిరిగుట్ట ఆలయం కొండ కింద గల బస్ స్టేషన్ వద్ద చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. బుధవారం ఉదయం బస్ స్టేషన్ పరిసరాల్లో నెమలి సంచరిస్తున్న సమయంలో ఈఘటన జరిగింది. స్థానికుడు గుజ్జ భాస్కర్ ఫారెస్ట్ అధికారులు సమాచారం ఇచ్చి నెమలిని అప్పగించారు. నెమలికి పంచనామా జరిపి ఖననం చేస్తామని అటవీ శాఖ అధికారులు తెలిపారు. కాగా, కొండ కింద ఆలయం, నూతన బస్ స్టాప్ వద్ద ఆహారం కోసం నెమలి కిందికి వచ్చినట్లు తెలుస్తున్నది. గాయపడిన నెమలిని చూసి స్థానికులు గుర్తించే లోగా మృత్యువాత పడింది.

## మణిపూర్‌లో మరోమారు హింస

### కుకీలు, భద్రతా బలగాల మధ్య కాల్పుల్లో కమాండర్ మృతి

**ఇంఫాల్,జనవరి17(వెలుతురు):** మణిపూర్‌లోని భద్రతా బలగాలు, కుకీల మధ్య బుధవారం ఉదయం ఎన్‌కౌంటర్ జరిగింది. తెంగ్నౌపాల్ జిల్లాలోని సరిహద్దు పట్టణం మోరేలోమణిపూర్



కమాండోను ఉగ్రవాదులు కాల్చిచంపినట్లు అధికారులు తెలిపారు. నివేదిక ప్రకారం.. ఎస్‌బిఐ మోరే సమీపంలోని భద్రతా పోస్ట్‌పై ఉగ్రవాదులు బాంబులు విసిరి కాల్పులు జరిపారని అన్నారు.ఈ ఘటనలో ఓ పోలీస్ కమాండర్ మరణించారని, మరొకరికి తీవ్ర గాయాలయ్యాయని అన్నారు. గతంలో ఓ పోలీసు అధికారి హత్యకు సంబంధించి సరిహద్దు పట్టణంలో ఇద్దరు కుకీలను బలగాలు అరెస్టు చేశాయి. దీంతో 48 గంటల తర్వాత కుకీలు భద్రతా దళాల పోస్ట్‌పై కాల్పులు జరిపారని అన్నారు. జనవరి 16 అర్ధరాత్రి 12 నుండి తెంగ్నౌపాల్‌లో పూర్తి కర్ఫ్యూ విధించింది. ఇంఫాల్ పశ్చిమ జిల్లాలోని కౌత్రుక్ గ్రామంలో గ్రామ వాలంటీర్లు, కుకీల మధ్య మంగళవారం రాత్రి రెండు గంటలకు పైగా కాల్పులు జరిగిన సంగతి తెలిసిందే. దీంతో ఆ ప్రాంతంలో భారీగా భద్రతా బలగాలను మోహరించాయి.

## జగన్ పాలనలో వ్యవసాయం నిర్వీర్యం

### మాజీ ఎమ్మెల్యే యరపతినేని విమర్శ

**గుంటూరు,జనవరి17(వెలుతురు):** అభివృద్ధికి చిరునామాగా ఉన్న ఏపీని జగన్ వచ్చి నాశనం చేశారని టీడీపీ మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐదేళ్ల జగన్ పాలనలో రాష్ట్రం భ్రష్టు పట్టిందని అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ... పోలీసు వ్యవస్థను భ్రష్టు పట్టించారని.. వారికి చెడ్డపేరు తెచ్చారని మండిపడ్డారు. రాష్ట్రంలో పేదవాడు బతికే పరిస్థితి లేదన్నారు. జగన్ పాలనలో వ్యవసాయ రంగం అన్ని విధాల నిర్వీర్యమైందని విమర్శించారు. పంటలు నష్టపోయి రైతులు ఇబ్బంది పడుతుంటే ఏనాడైనా వారిని పరామర్శించారా అని



ప్రశ్నించారు. ప్రజా సంక్షేమం ఏ మాత్రం పట్టని వ్యక్తి ముఖ్యమంత్రిగా ఉండడం దౌర్భాగ్యమన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ చాప చుట్టేయడం ఖాయమని స్పష్టం చేశారు. రాజారెడ్డి రాజ్యాంగం అమలు చేసి ప్రజలను ఇబ్బంది పెట్టారన్నారు. జగన్‌ను ఇంటికి పంపేందుకు ఐదు కోట్ల మంది ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. తనపై తప్పుడు ప్రచారం చేసే సాక్షి మీడియాకు ప్రజలే బుద్ధి చెబుతారని యరపతినేని శ్రీనివాసరావు హెచ్చరించారు.

# అంబేడ్కర్ పేరుతో దోపిడీ : విగ్రహం ఏర్పాటులో అవినీతి

### టిడిపి నేతల ఆరోపణలు

**అమరావతి,జనవరి17(వెలుతురు):** అంబేద్కర్ పేరుని అడ్డంపెట్టుకుని వందల కోట్ల రూపాయల దోపిడీకి వైసీపీ ప్రభుత్వం తెరలేపిందని తెలుగుదేశం పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనంద్ బాబు ఆరోపించారు. మహాత్ముడి పేరుతో దోపిడీకి పాల్పడడం దారుణమన్నారు. బుధవారం నాడు శాఖమూరులో అంబేద్కర్ స్మృతి వనం ప్రాజెక్టును టీడీపీ దళిత నేతలు పరిశీలించారు. దొంగిలించిన విగ్రహాలు, స్మృతి వనం ప్రాజెక్టు నిర్వీర్య ప్రాంతాలను నేతలు పరిశీలించారు.

హైదరాబాద్‌లో రూ.150 కోట్లతో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటయితే.. ఏపీలో కూడా అలాంటి విగ్రహానికే రూ.400కోట్లు ఎలా అయ్యాయని ప్రశ్నించారు. తెలుగుదేశం ప్రభుత్వం రూ.137కోట్లతో 125అడుగుల అంబేద్కర్ విగ్రహన్ని నిర్మించ తలపెట్టిన స్మృతి వనాన్ని జగన్ ప్రభుత్వం నాశనం చేసిందని మండిపడ్డారు.

రూ.36కోట్లతో 26శాతం పనులు కూడా చంద్రబాబు ప్రభుత్వ హయాంలోనే పూర్తి అయిందని తెలిపారు. టీడీపీ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన అంబేద్కర్ ప్రాజెక్టు కంటే.. వైసీపీ ప్రభుత్వం అంబేద్కర్ చిన్న విగ్రహం పేరుతో రూ.400కోట్ల దోపిడీకి పాల్పడుతోం దన్నారు. వైసీపీ ప్రభుత్వ కనుసన్నుల్లోనే అంబేద్కర్ విగ్రహాలు దోపిడీకి గురయ్యాయని నక్కా ఆనంద్ బాబు అన్నారు. రాజధాని అమరావతి లాగానే అంబేద్కర్ స్మృతి వనాన్ని కూడా జగన్మోహన్‌రెడ్డి ఏర్పాటుకు అడ్డంకులు సృష్టిస్తున్నారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య అన్నారు. గత ఐదేళ్లలో దళితుల పట్ల జగన్మోహన్‌రెడ్డి చేసిన పాపాలు ఎప్పటికీ పోవని చెప్పారు. అంబేద్కర్, ఆయన రాసిన రాజ్యాంగం పైనా సీఎం జగన్మోహన్‌రెడ్డికి ఏమాత్రం చిత్తశుద్ధి, గౌరవం లేదని మండిపడ్డారు. ఒక వర్గం వారిని అణిచివేయడానికే అంబేద్కర్ విగ్రహాన్ని విజయవాడలో పెట్టారన్నారు. బాబూ జగ్జీవన్ రామ్ భారీ విగ్రహాన్ని ఏపీలో ఎందుకు ఏర్పాటు చేయలేదని వర్ల రామయ్య ప్రశ్నించారు.

# కోలుకుంటున్న మాజీ సిఎం కెసిఆర్

### ఫామ్‌హౌజ్‌లో ఊతకర్ర సాయంతో అడుగులు

### వీడియోను పోస్ట్ చేసిన ఎంపి సంతోష్

**గజ్వేల్,జనవరి17(వెలుతురు):** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్.. గాయం నుంచి మెల్ల మెల్లగా కోలుకుంటున్నారు. తాజాగా కేసీఆర్ ఆరోగ్యానికి సంబంధించి వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. మొన్నటి వరకు బెడ్‌కే పరిమితం అయిన కేసీఆర్.. ఇప్పుడు నెమ్మదిగా అడుగులో అడుగు వేసుకుంటూ నడుస్తున్నారు. వైద్య సిబ్బంది సహాయంతో ఆయన నిదానంగా నడుస్తున్నారు. పక్కనే వైద్య సహాయకుడు ఉండగా.. ఊతకర్ర సాయంతో కేసీఆర్ మెల్లగా అడుగులు వేస్తూ నడుస్తున్నారు. ఇంటి హాల్ మొత్తం నడిచారు. ఊతకర్ర పట్టుకుని కేసీఆర్ నడుస్తుండగా.. తీసిన వీడియోను ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్ షేర్ చేశారు. దీంతో వీడియో కాస్తా వైరల్ అయ్యింది. కేసీఆర్ త్వరగా కోలుకుంటున్నారని బీఆర్ఎస్ శ్రేణులు సంబరపడిపోతున్నారు. కేసీఆర్ త్వరగా కోలుకుని, ప్రజల్లోకి రావాలని కోరుకుంటూ కామెంట్స్ పెడుతున్నారు. డిసెంబర్




8న కేసీఆర్ తన ఫామ్‌హౌస్‌లో కాలు జారి కింద పడగా.. తుంటి ఎముక విరిగిపోయింది. దాంతో వైద్యులు ఆయనకు శస్త్ర చికిత్స చేసి తుంటి ఎముక రీప్లేస్ చేశారు. ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయిన తరువాత 8 వారాల పాటు రెస్ట్ అవసరం అని వైద్యులు చెప్పగా.. హైదరాబాద్ నందినగర్‌లోని తన ఇంట్లో ఉంటూ రెస్ట్ తీసుకుంటున్నారు. వైద్యుల పర్యవేక్షణలో అవసరమైన చికిత్స తీసుకుంటూ, వ్యాయామం చేస్తూ త్వరగా కోలుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలోనే.. తాజాగా ఆయన నడుస్తున్న వీడియోను సంతోష్ కుమార్ షేర్ చేశారు. జూబ్లీహిల్స్ నందినగర్ లో విశ్రాంతి తీసుకున్న కేసీఆర్.. ఆరోగ్యం కుదటపడడంతో మళ్లీ ఫామ్ హౌస్ షిఫ్ట్ అయ్యారు. అక్కడే వైద్యుల పర్యవేక్షణలో చికిత్స తీసుకుంటున్నారు. ఎప్పటికప్పుడు కేసీఆర్ ఆరోగ్య పరిస్థితిని వైద్యులు, సహాయకులు పర్యవేక్షిస్తున్నారు. ఈ క్రమంలో ఆయన ఊత కర్ర సాయంతో నడక ప్రాక్టీస్ చేస్తున్నారు. గత ఆదివారం ఎర్రవల్లి ఫామ్ హౌస్‌లో ఎవుసం చేసుకుంటానని, అవసరమైన ఎరువులు పంపాలని ములుగు మండలం వంటిమామిడిలోని ఎరువుల వ్యాపారి ఏనుగు బాపురెడ్డికి కేసీఆర్ ఫోన్ చేసిన సంగతి తెలిసిందే. ఆరోగ్యం బాగుందని, గజ్వేల్ వస్తానని... అందరిని కలుస్తానని చెప్పారు.

# అయోధ్య వ్యతిరేక కూటమిలో లాలూ

### ప్రతిష్ఠాపనకు వెళ్లడం లేదని ప్రకటన

**పాట్నా,జనవరి17(వెలుతురు):** ఇండియా కూటమి నేతలు ఒక్కొక్కరుగా అయోధ్య కార్యక్రమాన్ని బహిష్కరిస్తున్నారు. తొలుత కాంగ్రెస్ అగ్రనేతలు ప్రతిష్టాపనను బహిష్కరించగా, ఇప్పుడు వారి అడుగుజాడల్లో మిగతావారు కూడా నడుస్తున్నారు. ఈనెల 22న అయోధ్యలో జరగనున్న రామమందిర శంకుస్థాపన కార్యక్రమంలో తాను పాల్గొనబోనని ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ స్పష్టం చేశారు. బుధవారం ఉదయం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. 'నేను అయోధ్యలో రామమందిర శంకుస్థాపన కార్యక్రమానికి వెళ్లను' అని అన్నారు. ఇంకా నిర్మాణం దశలోనే ఉన్న రామ మందిర ప్రాణప్రతిష్ఠపై కొన్ని రోజులుగా మత పరమైన అంశాన్ని రాజకీయం చేస్తున్నారంటూ బీజేపీ, ప్రధాని మోదీపై విపక్షాలు తీవ్ర స్థాయిలో మండిప డుతున్నారు. ఈ క్రమంలో పలువురు తాము ఈ వేడుకకు రామని తేల్చి చెప్పేస్తున్నారు. ఇప్పటికే కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ, ఎంపీ రాహుల్ గాంధీ, ఆ పార్టీ చీఫ్ మల్లికార్జున ఖర్గే, ఎన్సీపీ అధినేత శరద్



పవార్, మమతా బెనర్జీ సహా పలువురు నేతలు ఈ కార్యక్రమ ఆహ్వానాన్ని తిరస్కరించిన విషయం తెలిసిందే. తాజాగా లాలూ కూడా ఆ కూటమిలో చేరారు. అయోధ్య రథయాత్రను అద్వానీ ప్రారంభించిన సందర్భంగా బీహార్‌లో నాడు సిఎంగా ఉన్న లాలూ రథయాత్రను అడ్డుకుని అద్వానీని అరెస్ట్ చేశారు. రాబోయే లోక్‌సభ ఎన్నికల కోసం మహాకూటమి మిత్రపక్షాల మధ్య సీట్ల పంపకాల ఏర్పాటులో జాప్యంపై స్పందించిన లాలూ.. సీట్ల పంపకాలకు ఏర్పాట్లకు చాలా సమయం పట్టవచ్చని బదులిచ్చారు. సీట్ల పంపకంపై లాలూ చేసిన వ్యాఖ్యకు పలువురు సీనియర్ జేడీ(యూ) నేతలు అనేక సందర్భాల్లో సీటు షేరింగ్ కసరత్తు నెమ్మదిగా సాగడంపై తమ ఆందోళనను వ్యక్తం చేశారు. బీహార్ ముఖ్యమంత్రి, జేడీ(యూ) అధ్యక్షుడు నితీష్ కుమార్ కూడా అంతకుముందు ఇండియా కూటమి తన భవిష్యత్తు వ్యూహాలను త్వరగా ఖరారు చేయాలని అన్నారు.

# బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే షకీల్‌కు బిగ్ షాక్

### రోడ్డు ప్రమాద ఘటనలో కేసు నమోదు

**హైదరాబాద్,జనవరి17(వెలుతురు):** బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే షకీల్‌కు బిగ్ షాక్ తగిలింది. ప్రజాభవన్ ముందు జరిగిన రోడ్డు ప్రమాదం కేసులో కీలక మలుపు చోటుచేసుకుంది. ఈ కేసులో బీఆర్ఎస్ నేత, బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ పేరును పంజాగుట్ట పోలీసులు ఎఫ్ఐఆర్‌లో చేర్చారు. తన కొడుకు సాహిల్ అలియాస్ రాహిల్ దుబాయ్‌కు పారిపోయేందుకు షకీల్ సహకరించినట్లు పోలీసులు గుర్తించారు. రోడ్డు ప్రమాద ఘటన తర్వాత.. సాహిల్ దుబాయ్ పారి పోయేందుకు మొత్తం పది మంది సహాయం చేసినట్లు అనుమానిస్తున్నారు. అందులో ఇద్దరిని పోలీసులు ఇప్పటికే అరెస్టు చేశారు. మరో ముగ్గురు పరారీలో ఉన్నారు. ఇందులో షకీల్ కూడా తన కొడుకు కోసం సహకరించినట్లు గుర్తించారు. ఇక.. ఇప్పటికే సాహిల్ అలియాస్ రాహిల్‌పై లుక్ అవుట్ నోటీసులు జారీ చేశారు. అతన్ని దుబాయ్ నుంచి రప్పించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రజా భవన్ ముందు సాహిల్ గత నెల 23వ తేదీన కారుతో బీభత్సం సృష్టించిన విషయం తెలిసిందే. నిర్లక్ష్యపూరిత డ్రైవింగ్‌తో ప్రజాభవన్ ఎదుట బారీకేడ్లను తన




కారుతో ఢీకొట్టాడు. ఘటన సమయంలో కారులో ఇద్దరు యువకులు, ముగ్గురు యువతులు ఉన్నారు. ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు. కారు ప్రమాద విజువల్స్ సీసీ కెమెరాల్లో రికార్డయ్యాయి. వాటి ఆధారంగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. ఈ వ్యవహారంలో నిర్లక్ష్యపూరితంగా వ్యవహరించిన పోలీస్ సిబ్బందిపైనా వేటు వేశారు. సోహెల్‌ను దుబాయ్ నుంచి రప్పించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. పోలీసులు కేసును తప్పుదోవ పట్టించారన్న విషయం సీపీ శ్రీనివాస్ రెడ్డి దృష్టికి వెళ్లింది. దీంతో ఆయన అంతర్గత విచారణకు ఆదేశించారు. సీపీ ఆదేశాల మేరకు వెస్ట్ జోన్ డీసీపీ విజయ్ కుమార్ ఎంక్వైరీ చేశారు. ప్రజాభవన్ నుంచి పోలీస్ స్టేషన్ దాకా ఉన్న సీసీ టీవీ ఫుటేజీ పరిశీలించారు.


స్టేషన్‌లోని కెమెరాలను చూశారు. సోహెల్‌ను స్టేషన్‌కు తీసుకొచ్చినట్లు గుర్తించారు. నైట్ డ్యూటీలో ఉన్న పోలీసులు సోహెల్‌ను తప్పించి అబ్దుల్ ఆసిఫ్ ను నిందితుడిగా చేర్చినట్లు డీసీపీ విజయ్ కుమార్ కు అర్థమైంది. ఆ రోజు నైట్ డ్యూటీలో సీఐ దుర్గారావు, ఏఎస్ఐ విజయ్‌కాంత్ ఉన్నట్లు గుర్తించారు. విచారణ జరుపుతున్న సమయంలో ఇన్‌స్పెక్టర్ దుర్గారావు అస్వస్థతకు గురికాగా.. అతన్ని కేర్ హాస్పిటల్‌కు తరలించారు. తర్వాత ఇన్‌స్పెక్టర్ దుర్గారావును సీపీ శ్రీనివాస్ రెడ్డి సస్పెండ్ చేశారు.

# అయోధ్యలో రామ్ లల్లా ఆలయ నిర్మాణం పూర్తి

### రామమందిరం నిర్మాణ కమిటీ చైర్మన్ నృపేంద్ర మిశ్రా

**న్యూఢిల్లీ,జనవరి17(వెలుతురు):** అయోధ్యలో రామ్ లల్లా ఆలయ నిర్మాణం పూర్తయిందని రామమందిరం నిర్మాణ కమిటీ చైర్మన్ నృపేంద్ర మిశ్రా బుధవారంనాడు తెలిపారు. అసంపూర్తిగా ఉన్న రామాలయంలో ప్రాణప్రతిష్ఠ జరుగుతోందంటూ ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో మిశ్రా తాజా ప్రకటన ప్రాధాన్యత సంతరించుకుంది. రామలల్లా ఆలయంలో గర్భగుడి ఉందని, అది పూర్తయిందని వెల్లడించారు. మందిరం పూర్తయింది. గర్భగుడి, ఐదు మండపాలతో గ్రౌండ్ ఫ్లోర్‌లో ఆలయం ఉంది. ఆ ఆలయం పూర్తయింది. మొదటి అంతస్తు నిర్మాణంలో ఉంది. అందులో రామ్ దర్బార్ ఉంది. రెండో అంతస్తు కేవలం అనుష్ఠాన్ కోసం ఉంది. అందులో వివిధ రకాల యోగాలు, అనుష్టానాలు జరుగుతాయి అని ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో మిశ్రా తెలిపారు. యోధ్య రామాలయంలో ప్రాణప్రతిష్ఠకు ఈనెల 22వ తేదీ మధ్యాహ్నం 12.30 గంటలకు శుభముహూర్తం నిశ్చయమైందని మిశ్రా చెప్పారు. ప్రార్థనలు, ప్రతిష్ఠాపనకు ముందు జరిగే కార్యక్రమాలకు ఇప్పటికే మొదలయ్యాయని, రామ్‌లల్లా విగ్రహాన్ని గురువారం ఉదయం గర్భగుడిలోకి తీసుకురావచ్చని తెలిపారు.

ముహూర్తం సమయానికి ప్రాణప్రతిష్ట జరుగుతుందని చెప్పారు. గర్భగుడిలో ప్రతిష్ఠించడానికి మైసూరుకు చెందిన శిల్పి అరుణ్ యోగిరాజ్ చెక్కిన నల్లరాతి రామ్‌లల్లా విగ్రహం ఎంపికైంది. మంగళవారంనాడు ప్రారంభమైన రామ్‌లల్లా ప్రతిష్ఠాపన ఉత్సవాలు ఏడురోజుల పాటు జరుగుతాయి. వేలాది మంది వీఐపీ అతిథులకు రామ్ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు ఆహ్వానాలు అందజేసింది. కార్యక్రమానికి హాజరయ్యే వారికి ఆహ్వానాలు, గిఫ్టులు



ఇచ్చేందుకు ట్రస్టు తగిన ఏర్పాట్లు చేస్తోంది. అతిథులకు మోతిచూర్ లడ్డూలు ప్రసాదంగా పంపిణీ చేయనుంది. దేశవ్యాప్తంగా 11,000 మందికి పైగా అతిథులకు ట్రస్టు ఆహ్వానాలు పంపింది.

## శ్రీశైలంలో ఘనంగా శ్రీచండీశ్వర హోమం

**శ్రీశైలం,జనవరి17(వెలుతురు):** మకర సంక్రమణ సందర్భంగా శ్రీశైల ఆలయంలో సంక్రాంతి బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఆరోరోజు బుధవారం ఆలయంలో శ్రీ స్వామిఅమ్మవార్లకు విశేష పూజాకార్యక్రమాలను నిర్వహించారు. యాగశాలలో శ్రీ చండీశ్వరస్వామికి ప్రత్యేక పూజలు, పూర్ణాహుతి, కలశోద్వాసన, త్రిశూలస్నానం, మహదాశీర్వచనాన్ని భక్తిశ్రద్ధలతో జరిపారు. పూర్ణాహుతిలో నారికేళాలు, సుగంధద్రవ్యాలు, నూతన వస్త్రాలు హోమగుండంలో వేశారు. అనంతరం వసంతోత్సవాన్ని , చండీశ్వరస్వామికి పుష్కరిణిలో అవభృథస్నానాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ధర్మకర్తల మండలి అధ్యక్షులు రెడ్డివారి చక్రపాణిరెడ్డి, కార్యనిర్వహణాధికారి డి.పెద్దిరాజు, సభ్యులు మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ప్రజల సమస్యలను పరిష్కారించే విధానంలో
# స్పష్టమైన మార్పు కనబడాలి
### జిల్లా అధికార యంత్రాంగంతో ఉన్నత స్థాయి సమీక్షలో మంత్రి జూపల్లి



**వనపర్తి జనవరి 17 (వెలుతురు):** సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన కొనసాగిస్తున్నారని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బుధవారం వనపర్తి జిల్లా సమీకృత కలెక్టరేట్ సముదాయంలో జిల్లా అధికార యంత్రాంగంతో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను పరిష్కారించే విధానంలో స్పష్టమైన మార్పు కనబడాలన్నారు.సమస్యలు పరిష్కరించి ప్రజలకు న్యాయం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. మనం ప్రజా సేవకులం మాత్రమే అని గుర్తించాలన్నారు. సమస్యలు విన్నవించుకోవడానికి వచ్చిన ప్రజలతో మర్యాదగా మసలుకోవాలని హితవు పలికారు. అంతిమంగా ప్రజల చేత శభాష్ అనిపించుకునేలా అధికారులు పని తీరు ఉండాలని చెప్పారు. వేసవి కాలంలో తాగునీటి ఇబ్బందులు లేకుండా ఇప్పటినుంచే ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు సాగాలని అధికారులను ఆదేశించారు.

# సీఎం జగన్‌కు మరో చెల్లెలు షాక్
### కాంగ్రెస్‌లోకి వైయస్ వివేకానందరెడ్డి కుమార్తె సునీత రెడ్డి

**అమరావతి జనవరి 17 (వెలుతురు):** ఏపీలో వైసీపీ చీఫ్, సీఎం జగన్ కు మరో చెల్లెలు షాక్ ఇవ్వబోతోంది. జగన్ సోదరి, వైయస్ వివేకానందరెడ్డి కుమార్తె డాక్టర్ నర్రెడ్డి సునీత రెడ్డి ప్రత్యక్ష రాజకీయాలు అడుగు పెడుతున్నారు. ఆమె త్వరలో కాంగ్రెస్ లో చేరబోతున్నారు. షర్మిల పీసీసీ అధ్యక్షురాలుగా ఏపీలో చక్రం తిప్పబోతున్న సమయంలో సునీత కూడా కాంగ్రెస్‌లో జాయిన్ అవ్వాలనుకోవడం రాజకీవర్గాల్లో సంచలనం సృష్టిస్తోంది.వైఎస్ వివేకానంద రెడ్డి హత్య తరువాత ఆమె కుమార్తె సునీతా రెడ్డి యాక్టివ్ అయ్యారు. వివేకా హత్య కేసులో సీబీఐ విచారణకు కీలకమైన సమాచారం ఇచ్చారు. అంతేకాదు.. కోర్టుల్లో కేసుల్లో కూడా సునీత ఇంప్లీడ్ అయ్యారు. తన తండ్రిని చంపిన వారికి శిక్ష పడాలని న్యాయ పోరాటం చేస్తున్నారు. ఇప్పుడు



ఏపీలో ప్రత్యక్ష రాజకీయాల్లోకి సునీత అడుగు పెట్టబోతున్నారు.వైఎస్ జగన్ కు అపోజిట్ గా కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నారు. ఇప్పటికే సోదరి షర్మిల ఏపీ పీసీసీ పగ్గాలు చేపట్టడంతో తాను కూడా ఆ పార్టీలోనే జాయిన్ అవ్వాలని సునీత నిర్ణయించారు. అంతే కాదు పార్టీ ఆదేశిస్తే కడప ఎంపీగా లేదంటే పులివెందుల ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయాలని సునీత నిర్ణయించుకున్నట్లు తెలుస్తుంది.

### 67వ ఎస్జిఎఫ్ తెలంగాణ
# రాష్ట్ర అంతర్ జిల్లా ఎంపిక పోటీలు

**జనగామ, జనవరి 17 (వెలుతురు):** 67వ ఎస్జిఎఫ్ తెలంగాణ రాష్ట్ర అంతర్ జిల్లా 14 సంవత్సరాల బాల బాలికల కబడ్డీ ఛాంపియన్షిప్ 2023-2024ఎంపిక పోటీలు జనగామ లోన్




ఐ జెడ్పీహెచ్ఎస్ హైస్కూల్‌లో ప్రారంబమైనాయి.ఈ పోటీలు ఈ నెల 18 వరకు జరుగనున్నాయి.అంత ఎస్జిఎఫ్ స్టేట్ సెక్రటరీ డాక్టర్ కెరామ్ రెడ్డి ఆద్వర్యం లో నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమానికి మునిసిపల్ ఎల్ కమిషనర్ ఎల్.తాజ్మోహన్ రెడ్డి హాజరైకినారు.

### నిండుగా కొనసాగుతున్న
# నిత్య జనగణమన కార్యక్రమం

**హైదరాబాద్ జనవరి 17(వెలుతురు):** నిత్య జనగణమన కార్యక్రమం నిండుగా కొనసాగుతున్నది. నేటి పతాకావిష్కరణ కార్యక్రమానికి శివసేన తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంధ్రపు సుదర్శన్




అతిథిగా హాజరయ్యారు. ముందుగా జాతీయ జెండాను ఎగరవేసిన ఆయన అందరితో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం జాతీయ జెండా, జాతీయ అభిమానం గురించి ఎన్నో విషయాలు మాట్లాడారు. కార్యక్రమంలో నిర్వాహకులు నెలాంటి మధు, వందే ప్రజా శ్రీనివాస్ ఉపేంద్ర ప్రసాద్ దుబె, కరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మోదీ చేస్తున్నది రాజకీయం కాదు, అది ధర్మనీతి
### శ్రీరామ జన్మభూమి ఆలయ ప్రధాన అర్చకుడు ఆచార్య సత్యేంద్ర దాస్



**లక్నో జనవరి 17(వెలుతురు):** ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య లో కొత్తగా నిర్మించిన రామ మందిరం ప్రారంభోత్సవంపై రాజకీయ వివాదం నెలకొన్న విషయం తెలిసిందే. మత పరమైన అంశాన్ని రాజకీయం చేస్తున్నారంటూ బీజేపీ, ప్రధాని మోదీపై విపక్షాలు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. ప్రతిపక్ష నేతల విమర్శలపై శ్రీరామ జన్మభూమి ఆలయ ప్రధాన అర్చకుడు ఆచార్య సత్యేంద్ర దాస్ స్పందించారు. మోదీ చేస్తున్నది రాజకీయం (రాజనీతి) కాదని, అది ధర్మనీతి (ధర్మ మార్గం) అని అన్నారు. 'రాజనీతి కాదు.. ధర్మనీతి. కొందరు ప్రధాని మోదీ గురించి చులకనగా మాట్లాడుతున్నారు. దానికి బీజేపీ సమాధానం చెబుతుంది. అయినా నేను ధర్మనీతికి చెందిన వాడిని. నేను చేయాల్సిందల్లా రామభక్తులకు సేవ చేయడమే. నేను ఓ పూజారిని. నాకు రాజకీయాలతో సంబంధం లేదు' అంటూ వ్యాఖ్యానించారు.ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో కొత్తగా నిర్మించిన రామ మందిరం) ప్రారంభోత్సవం ఈనెల 22న జరగనున్న విషయం తెలిసిందే. అయితే, ఈ ప్రాణప్రతిష్ట కార్యక్రమం పేరుతో భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని కేంద్రం రాజకీయం చేస్తోందని ప్రతిపక్ష పార్టీల నేతలు ఆరోపిస్తున్నారు.

రామాలయ ప్రారంభోత్సవ వేడుకలను ఆరెస్సెస్, బీజేపీ పూర్తిగా మోదీ కార్యక్రమంగా మార్చాయని విమర్శిస్తున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే రామాలయ ప్రారంభ వేడుకలను పొలిటికల్ ప్రాజెక్ట్‌గా కాషాయ పార్టీ మార్చిందని ఆరోపిస్తున్నారు. పూర్తి కాని ఆలయాన్ని ఎన్నికల ముందు ప్రారంభించడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఈ కార్యక్రమానికి తాము దూరంగా ఉంటామని కాంగ్రెస్ పార్టీ సహా ఇతర పార్టీల నేతలు తేల్చి చెప్పేశారు. ఈ మేరకు ప్రాణ ప్రతిష్ట ఆహ్వానాన్ని కూడా తిరస్కరించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చే ఆలోచన బీఆర్ఎస్ పార్టీకి లేదు
### మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్

**రాజన్న సిరిసిల్ల జనవరి 17 (వెలుతురు):** కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చే ఆలోచన బీఆర్ఎస్ పార్టీకి లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వంద రోజుల్లో అమలు చేయకుంటే ప్రజలే ప్రభుత్వాన్ని కూల్చుతారని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. కరీంనగర్ ఎంపీ బండి సంజయ్కాంగ్రెస్ ప్రభుత్వం కూలబోతుంది అని హెచ్చరిక చేయడం, కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కలిసి పని చేద్దాం అని మాట్లాడడం విచిత్రంగా ఉందని పేర్కొన్నారు. జిల్లాలోని ఇల్లంతకుంట మండల కేంద్రంలో బుధవారం ఎంపీటీసీ ఒగ్గు నర్సయ్య ఇంట్లో మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే



రసమయి బాలకిషన్‌తో కలిసి మీడియా సమా వేశంలో మాట్లాడారు. బండి సంజయ్ నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చే ఆలోచన బీఆర్ఎస్‌కు లేదని స్పష్టం చేశారు. 39 మంది ఎమ్మెల్యేలు, శాసనమండలిలో మెజారిటీ సభ్యులతో బీఆర్ఎస్ బలమైన ప్రతిపక్షంగా ఉందని పేర్కొన్నారు.బీఆర్ఎస్ ప్రజా సమస్యలపై పోరాటం చేస్తోందని చెప్పారు. అనవసరంగా బీఆర్ఎస్ పార్టీపై బండి సంజయ్ చేస్తున్న ఆరోపణలు సరికాదని..బండి సంజయ్ నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని హితవు పలికారు. కేసీఆర్ ప్రభుత్వం పదేళ్ల ప్రజల ఆశీర్వాదంతో ఎన్నో గొప్ప పనులు చేసిందన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చకుంటే ప్రతిపక్ష పార్టీగా బీఆర్ఎస్ పోరాటం తప్పకుండా చేస్తోందన్నారు.

# డబుల్ బెడ్రూమ్ పనులు త్వరితగతిన పూర్తి చేసి అర్హులకు అందచేయాలి..
### డబుల్ బెడ్రూమ్లలో అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలి..
### డబుల్ బెడ్రూమ్లపై సమీక్ష సమావేశంలో మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్

**మేడ్చల్ - మల్కాజిగిరి,జనవరి 17 (వెలుతురు):** జిల్లా వ్యాప్తంగా ఇంకా నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్రూమ్ల పనులను త్వరితగతిన పూర్తి చేసిన అర్హులైన లబ్ధిదారులకు అందచేయాలని ఈ విషయంలో సంబంధిత శాఖల అధికారులు వెంటనే అవసరమైన చర్యలు చేపట్టాలని మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, గ్రేటర్ హైదరాబాద్ (జీహెచ్ఎమ్సీ) అధికారులతో ప్రత్యేకంగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు ఎన్ని డబుల్ బెడ్రూమ్లు అర్హులైన వారికి అందచేశారు.

పనులు జరుగుతున్న డబుల్ బెడ్రూమ్ల పురోగతి ఎలా ఉంది... ఏఏ స్థితిలో ఉన్నాయనే వివరాలను ఆర్ అండ్ బీ ఈఈ శ్రీనివాస మూర్తి, రెవెన్యూ డివిజన్ అధికారులు (ఆర్డీవోలు), సంబంధిత మండలాల అధికారులను అడిగి తెలుసుకొన్నారు. పెండింగ్లో ఉన్న డబుల్ బెడ్రూమ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాల్సిందిగా ఈ విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ గౌతమ్ సమావేశంలో అధికారులను ఆదేశించారు. డబుల్ బెడ్రూమ్ నిర్మాణాలు పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులకు అందచేయాల్సిన అవసరం ఉందని... దీనిని దృష్టిలో



పెట్టుకొని త్వరితగతిన పనులు పూర్తి చేయా లని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ఆయా మున్సిపాలిటీలు, మండలాల వారీగా మంజూరైన లబ్దిదారులకు అందచేయా ల్సిన డబుల్ బెడ్రూమ్ ఇండ్ల విషయమై జీహెచ్ఎమ్సీ ఇంజినీర్లను కలెక్టర్ గౌతమ్ వివరాలను అడిగి తెలుసుకొ న్నారు. దీనికి సంబంధిత జీహెచ్ఎంసీ ఇంజనీర్లు లబ్ధిదారుల మరణాలు (డెత్ కేసు), లబ్ధిదారుల ఫోన్ నెంబర్లతో నాట్ ట్రేసబుల్, రిజర్వేషన్ కల్పించిన వారికీ కులం (క్యాస్ట్) సర్టిఫికెట్ జారీ పెండింగ్లో ఉండటం వంటి కొన్ని సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనికి స్పందించి కలెక్టర్ గౌతమ్ డెత్ కేసులలో లబ్ధిదారుల కుటుంబ సభ్యులను సంప్ర దించి స్పౌస్ కానీ వారి పిల్లల్లో ఒకరి పేరును కుటుంబ సభ్యు లందరి సమక్షంలో నిర్ణయించి లిఖిత పూర్వకంగా ఆమోద పత్రం పొంది వారి పేరుపై డబుల్ బెడ్రూమ్కు సంబంధించి పట్టా సర్టిఫికెట్ అందచేసేలా అవసరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా సూచించారు. నాట్ ట్రేసబుల్ కేసులలో ర్యాండమైజేషన్లో ఫారం-32లో అందుబాటులో ఉన్న వివరాల ప్రకారం లబ్దిదారులను గుర్తించాల్సిందిగా అధికారులకు వివరించారు. అలాగే లబ్ధిదారులకు సంబంధించిన కుల ధ్రువీకరణ పత్రాలను పరిశీలించి త్వరగా జారీ చేయాలని సంబంధిత తహశీల్దార్లు, ఆర్డీవోలను కలెక్టర్ గౌతమ్ సమావేశంలో ఆదేశించారు. జిల్లాలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీలో ఎదురయ్యే సమస్యల గురించి అడిగి తెలుసుకొని... అందుకు అవసరమైన సలహాలు, సూచనలను కలెక్టర్ గౌతమ్ సమావేశంలో తెలిపారు.

ఈ సమావేశంలో ఆర్ అండ్ బీ ఈఈ శ్రీనివాసమూర్తి, ఆర్డీవోలు... జీహెచ్ఎంసీ ఇంజనీర్లు, ఆయా మండలాల తహశీల్దార్లు, ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్య రామాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన నిలిపివేయాలి
### అలహాబాద్ హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం

**అలహాబాద్ జనవరి 17(వెలుతురు):** అయోధ్య రామాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని నిలిపివేయాలంటూ అలహాబాద్ హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌కు చెందిన భోలా దాస్ అనే వ్యక్తి ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి సంబంధించి శంకరాచార్య లేవనెత్తిన అభ్యంతరాలను పేర్కొంటూ పిటిషన్‌లో ప్రస్తావించారు. కార్యక్రమం సనాతన సంప్రదాయానికి విరుద్ధమని పేర్కొన్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు ఆలయ ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేస్తుందని దుయ్యబట్టారు.ఈ పిటిషన్‌పై వెంటనే విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ నెల 22న అయోధ్యలో విగ్రహ ప్రతిష్ఠాపన జరుగనున్న విషయాన్ని కోర్టు ఎదుట పిటిషన్‌లో ప్రస్తావించారు. ప్రధాని నరేంద్ర మోదీ విగ్రహ ప్రతిష్ఠాపన చేయనున్నారని.. యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ సైతం పాల్గొంటున్న విషయాన్ని పిటిషనర్ తెలిపారు. కార్యక్రమం ఎందుకు నిర్వహించకూడదో పిటిషన్‌లో ప్రస్తావించారు. ప్రాణ ప్రతిష్ఠపై శంకరాచార్యులు అభ్యంతరం తెలిపారని, అలాగే ఆలయం ఇంకా నిర్మాణ దశలోనే ఉందని తెలిపారు. అసంపూర్తిగా ఉన్న ఆలయంలో ఎలాంటి దేవతా విగ్రహాన్ని ప్రతిష్ఠించకూడదన్నారు.అలాగే ప్రస్తుతం పుష్యమాసం నడుస్తుందని.. ఈ మాసంలో ఎలాంటి మతపరమైన కార్యక్రమాలు జరుగవని పేర్కొన్నారు. రాబోయే



లోక్‌సభ ఎన్నికల్లో రాజకీయ ప్రయోజనం కోసం భారతీయ జనతా పార్టీ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని ఆయన పిటిషన్‌లో ఆరోపించారు. పిటిషనర్ న్యాయవాది అనిల్ కుమార్ బింద్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొంటున్న కార్యక్రమాన్ని నిలిపివేయాలని పిల్ దాఖలు చేసినట్లు పేర్కొన్నారు. హైకోర్టులో త్వరగా పిటిషన్ విచారణకు స్వీకరించేలా చూస్తామన్నారు.మరోవైపు, జనవరి 22న భజన, కీర్తనలు నిర్వహించాలని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వులను సవాలు చేస్తూ దాఖలైన పిల్‌ను విచారించేందుకు అలహాబాద్ హైకోర్టు నిరాకరించింది. ఈ ఏడాది యూపీలోని అన్ని దేవాలయాల్లో భజన-కీర్తనలు నిర్వహించాలని, రామచరిత్ మానస్ పఠించాలని, అన్ని నగరాల్లో రథ, కలశ యాత్ర చేపట్టాలని ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది.

### ఎల్బినగర్ నుండి మల్కాపూర్ వరకు
# ఆరు లేన్‌ల విస్తరణ కోసం అధికారులతో జిల్లా కలెక్టర్ శశాంక సమీక్ష సమావేశం

**రంగారెడ్డి జిల్లా, (వెలుతురు):** బుధవారం రంగారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎల్బినగర్ నుండి మల్కాపూర్ వరకు ఆరు లేన్‌ల విస్తరణ కోసం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ శశాంక సమీక్ష సమేవేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్‌బి నగర్‌లోని ఎన్‌హెచ్-65లోని మహావీర్ హరిణి వనస్థలి పార్క్ (డీర్ పార్క్) వద్ద %ఖవీ% 15/0 నుండి 40/0 వరకు %ఖవీ% 15/0 నుండి 40/0 వరకు జరగాల్సిన జాతీయ రహదారి మర్మతుల కోసం, ఆరు లేన్‌ల సర్వీస్ రోడ్ల విస్తరణ సమస్యను పరిష్కరించడానికి భూమిని సేకరించడంలో సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు.

ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి సుధాకర్ రెడ్డి, జిల్లా జాతీయ రహదారి రోడ్ అండ్ బిల్డింగ్ ఈఈ ధర్మారెడ్డి, ఇబ్రహింపట్నం ఆర్డిఓ అనంత రెడ్డి, తహశీల్దార్లు, జిల్లా సర్వే లాండ్ ఏ.డి.శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పులులపై విషప్రయోగంతో కలకలం...

**గ్రామస్థుల దుందుడుకు చర్యలపై కలవరం**

**త్వరలో మహారాష్ట్ర, తెలంగాణ అటవీ అధికారులు భేటీ**

**పులుల రోణ చర్యలపై సమగ్ర అధ్యయనం**

**ఆదిలాబాద్,జనవరి17(వెలుతురు):** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పులులపై విషప్రయోగం ఇప్పుడు కలకలం రేపుతోంది. పులుల సంఖ్య పెరుగుతున్న క్రమంలో కొందరు దుర్మార్గులు వాటిని మట్టుబెట్టడం ఆందోళన కలిగిస్తోంది. పదేళ్లుగా పులుల సంచారం పెరిగింది. తడోబా, తిప్పేశ్వరం నుంచి పులుల రాకపోకలు కొనసాగుతున్నాయి. జిల్లాలో 2015లో మొదటిసారిగా కదంబా అడవుల్లో పులిని గుర్తించారు. ఇక ఆ తర్వాత క్రమంగా పులుల సంతతి పెరుగుతూ వచ్చింది. కాగా, ఇటీవల జరుగుతున్న ఘటనలు వాటి మనుగడను ప్రశ్నార్థకం చేస్తున్నాయి. కాగజ్‌నగర్ అటవీ ప్రాంతంలో రెండు పులులు మృతి చెందిన ఘటనపై ఈనెల మూడో వారంలో మహారాష్ట్ర, తెలంగాణ అటవీశాఖ అధికారుల మధ్య అంతర్రాష్ట్ర సమావేశం నిర్వహించాలనే నిర్ణయానికి వచ్చారు. ఎన్‌టీసీఏ సూచనల మేరకు రెండు రాష్ట్రాల మధ్య పులుల ఆవాసాలు, కారిడార్‌ల పరిరక్షణ కోసం తీసుకోవాల్సిన చర్యలు, అనుసరించాల్సిన వ్యూహాలపై జాయింట్ మీటింగ్ ఉండనున్నది. అప్పటిలోగా పులుల అన్వేషణను ఒక కొలిక్కి తీసుకురావాలని అధికారులు భావిస్తున్నారు. కాగజ్‌నగర్ పరిధి దరిగాం అటవీ ప్రాం తంలో రెండు పులులు మృతి చెందడంతో కలకలం రేగింది. ఇందులో ఒక పులి కళేబరాన్ని ఈ నెల 6న గుర్తించారు. రెండు పులుల మధ్య జరిగిన ఘర్షణలో ఆడపులి మృతి చెందినట్లుగా నిర్ధారించారు. ఇక ఇంకో పులి గాయాలతో అడవుల్లో తిరుగుతున్నట్లు అధికారులు ప్రకటించారు. ఇక ఆ తర్వాత రెండు రోజులకే మరో పులి కళేబరాన్ని అధికారులు గుర్తించారు. రెండు రోజుల వ్యవధిలోనే రెండు పులులు మృత్యువాత పడడం అటవీ శాఖ, జిల్లా ప్రజలను ఉలిక్కి పడేలా చేసింది. అటవీశాఖ ఉన్నతాధికారులు విచారణ చేపట్టారు. చనిపోయిన పశువుపై విషం చల్లడంతో.. ఆ మాంసాన్ని తిన్న పులి చనిపోయిందని అధికారులు ప్రకటించారు. ఈ మేరకు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వరుసగా రెండుపులుల మృతి అటవీ శాఖ వైఫల్యాలను ఎత్తి చూపుతున్నది. ఎస్15, ఎస్9 పులుల మరణం అటవీ అధికారుల పర్యవేక్షణాలోపాన్ని చూయిస్తున్నది.

రెండేళ్ల క్రితం ఎస్6 పులి నాలుగు పిల్లలకు జన్మనివ్వగా, ఇందులో ఒకటి గతంలోనే చనిపోయింది. మిగతా పిల్లలు ఎక్కడ ఉన్నాయనేది ఇప్పటివరకు తెలియదు. అయితే 8 నుంచి 10 వరకు పులులు స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్నాయని గతంలో అధికారులు ప్రకటించారు. వాటి సంతతి 30 వరకు పెరిగిందని భావిస్తున్నారు.అవి ఎక్కడ ఉన్నాయనే సమాచారాన్ని మాత్రం అధికారులు ఇప్పటివరకు ధ్రువీకరించడం లేదు. గోప్యతా కారణాలు చూపుతూ, జిల్లాలో ఎన్ని పులులు ఉన్నాయ నే విషయాన్ని కచ్చితంగా వెల్లడించడం లేదు. కొత్తగా వచ్చిన పులులు ఇక్కడ ఇమడలేక, సరైన ఆవాసం, కావాల్సిన జత కుదరక తిరిగి వేరే ప్రాంతాలకు వెళ్తున్నాయి. అయితే ఈ పులుల సంచారంపై అటవీ అధికారులు పూర్తిస్థాయిలో పర్యవేక్షించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ నుంచి పులులు 12 మార్గాల్లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోకి ప్రవేశిస్తున్నాయి. కొన్ని ప్రాణహిత నదిని దాటి ఇంద్రావతి, తడోబా అభయారణ్యాలకు వెళ్తున్నాయి. కానీ కవ్వాల్ అభయారణ్యం వైపు వెళ్లడం లేదని తెలుస్తున్నది.



విషప్రయోగంతో పులులు చనిపోయిన ఘటనతో ఒక్కసారిగా ఉలిక్కిపడ్డ జిల్లా అటవీ శాఖ, మిగిలిన పులుల జాడ కోసం అడవిని జల్లెడ పడుతున్నది. ఆసిఫాబాద్ డివిజన్ పరిధిలోని వాంకిడి మండలం సర్కేపల్లి చుట్టూ ఉన్న భారీ గుట్టలు, దట్టమైన అడవిని నలువైపులా ట్రాకింగ్ చేశారు. ఈ క్రమంలోనే అధికారులు మూడు పులుల పాదముద్రలను గుర్తించినట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఎస్-9, ఎస్-15 మృతి చెందగా, ఎస్-9(మగపులి) జతగా ఉన్న ఎస్-6(ఆడపులి)తో పాటు వాటి పిల్లలైన మరో రెండు పులుల పాదముద్రలు గుర్తించినట్లు తెలిసింది. దీంతో ఆ మూడు పులులు సురక్షితంగా ఉన్నట్లు అధికారులు భావిస్తున్నారు.

అయితే ఈ ఆరు పులుల్లో ఒకటి ఎప్పటి నుంచో తల్లిదండ్రులను వదిలేసి వేరుగా సంచరిస్తున్నదని, విషం తిన్న పులుల్లో అది ఉందా లేదా అనేది ఇప్పుడు సందేహంగా మారింది. ఈ విషయంలో అధికారికంగా స్పష్టత రావాల్సి ఉంది.విషప్రయోగం చేసినట్లుగా అనుమానిస్తు న్న ఆరుగురిని అధికారులు ఇప్పటికే అదుపులోకి తీసుకున్నారు. తామే విషప్రయోగం చేసినట్లు ఒప్పుకున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఇకపోతే కాగజ్‌నగర్‌లో పులి మృతి చెందిన ఘటనపై ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చాయి. తమ ఎద్దును చంపిందన్న కోపంతోనే విషప్రయోగం చేసి పులిని హతమార్చినట్లు విచారణలో ముగ్గురు అంగీక రించినట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు. విచారణ పూర్తయ్యాక ఘటనకు బాధ్యులైన అటవీశాఖ సిబ్బందిపైనా చర్యలు ఉంటాయని అధికారులు చెబుతున్నారు. దరిగాం గ్రామంతో పాటు సర్కేపల్లి, రెంగరీట్ గ్రామాలకు చెందిన 6 నుంచి 8 మందిని అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. దీంతో గడిచిన కొన్నిరోజులుగా ఆయా గ్రామాల్లో టెన్షన్ నెలకొంది. కాగా విషం తిన్నట్లు అనుమానిస్తున్న మిగిలిన పులులతో పాటు, కనిపించకుండా పోయిన పులుల ఆచూకీ కోసం సెర్చ్ ఆపరేషన్ కొనసాగిస్తున్నారు. పులుల ఆచూకీ తెలిసే వరకు ఈ సెర్చ్ ఆపరేషన్ కొనసాగేలా ఉంది.

# సాగునీటి రంగంపై సమగ్ర పరిశీలన

**ప్రాజెక్టుల పేరుతో వృధా ఖర్చులు**

**కాళేశ్వరం నిర్వహణ సాధ్యమేనా!**

**కరీంనగర్,జనవరి17(వెలుతురు):** తెలంగాణ రాష్ట్రానికి శాశ్వత ప్రయోజనం కలిగే రీతిలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం సాగాల్సి ఉంది. తెలంగాణ రాష్ట్ర ప్రజల ఉజ్వల భవిష్యత్తు రూపకల్పనలో భాగంగానే ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టినట్టు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పదేపదే చేసిన ప్రకటన డొల్ల అని తేలిపో యింది. ప్రాజెక్టుల పేరుతో అప్పులకుప్పను తయారు చేసి పెట్టారు. నోట్లతో కాలేశ్వరం కట్టారు. పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని కాంగ్రెస్ పగ్గాలు చేపట్టాక స్పష్టం చేశారు. రాష్ట్రానికి శాశ్వత ప్రయోజనం కలిగేలా కాల్వలు, చెక్ డ్యామ్‌లను నిర్మించాల్సి ఉంది. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా చేపట్టిన నిర్మాణాలతో పాటు రిజర్వాయర్ల నిర్మాణాలతో శాశ్వత నీటి సమస్యకు పరిష్కారం దక్కగలదని భావించారు. కానీ ఇదంతా ఓ ధనయజ్ఞంగా మారిందని ఆలస్యంగా తేలింది. గతంలో ప్రతిపాదించిన గంధమల, బస్వాపూర్ రిజర్వాయర్లు ఎంత త్వరగా పూర్తయితే అంత త్వరగా ఫలితాలుంటాయి. తెలంగాణలో ఉన్న మంజీరా, దుంధుబి, కనగల్‌వాగు, మూసీ, పాకాల లాంటి ఉపనదుల మీద చెక్‌డ్యాంల నిర్మాణం జరగాలి. ఒక్కసారి ఈ చెక్‌డ్యాంలు, చెరువులు పూర్తిగా నిండితే పంటలు పండుతుంటాయి. గోదావరి



నదిపై కడుతున్న బ్యారేజీల వల్ల ఉత్తర కరీంనగర్ జీవధారగా అవుతుందంటున్నారు. సింగూర్ నిండితే మెదక్ జిల్లాకు మెతుకుసీమ పేరు సార్థకమవుతుందని తెలిపారు. ఎస్సారెస్పీ ఎప్పటికీ నిండి నీళ్లతో ఉండాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఎస్సారెస్పీ ప్రాజెక్టుపై మిషన్ భగీరథ ఆధారపడి ఉందని, మిడ్ మానేరు నీళ్లు వచ్చే నాటికి బ్యారేజీలన్నీ పూర్తికావాల్సి ఉంది. కాల్వల నిర్మాణం, చెక్‌డ్యాంల నిర్మాణం, చెరువులు నింపుకోవడానికి ఏర్పాట్లు పూర్తియితే ఆశించిన ఫలితం దక్కగలదు. అప్పర్ మానేరు నుంచి లోయన్ మానేరు ఒక జీవధార లాంటిది. కాకతీయ కాలువ మరో జీవధార. గోదావరి మీద కడుతున్న బారేజీల వల్ల ఉత్తర కరీంనగర్ కూడా ఒక జీవధార లాగా అవుతుందని నమ్మించారు. కానీ కాళేశ్వరం ఇప్పుడు మెయింటెన్ చేయడమే ఓ సమస్యగా మారింది. దీనికి విపరీతమైన విద్యుత్ ఖర్చు కానుంది. సింగూరు ఒక్కసారి నిండితే ఐదు సంవత్సరాల దాకా ఇబ్బంది ఉండదు. సింగూర్ నుంచి కొండపోచమ్మ, మల్లన్నసాగర్ వరకు జీవధారే. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఎప్పటికీ నిండి నీళ్లతో ఉండాల్సిన అవసరం ఉంది. మిడ్‌మానేరు నీళ్లు వచ్చే సరికి బ్యారేజీలన్ని పూర్తి కావాలి. కరువు ప్రాంతాలు సస్యశ్యామలం కావడానికి ఎంత త్వరగా వీలుంటే అంత త్వరగా సాగునీరు ఇవ్వాల్సి ఉంటుంది. అందుకు అనుగుణంగా ప్రాజెక్టులను పూర్తిగా సమీక్షించాల్సి ఉంది. వచ్చే వర్షాకాలం నాటికి పూర్తి ఉపయోగంలోని రావాలంటే చెరువులు నింపడం తప్పనిసరి.

# అంబేద్కర్ ఆలోచనలకు అనుగుణంగా జగన్ పాలన

**పేదరికం విద్యకు అడ్డు కాకూడదని విప్లవాత్మక నిర్ణయాలు**

**రాష్ట్రస్థాయి సమావేశంలో మంతరి ఆదిమూలపు సురేశ్**

**విజయవాడ,జనవరి17(వెలుతురు):** అంబేద్కర్ ఆలోచనలకు అనుగుణంగా సీఎం జగన్ పాలన ఉందని మంత్రి ఆదిమూలపు సురేశ్ అన్నారు. పేదరికం విద్యకు అడ్డు కాకూడదని జగన్ విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారని మంత్రి సురేష్ అన్నారు. అంబేద్కర్ ఆలోచనలకు అనుగుణంగా సీఎం జగన్ పాలన సాగుతోందన్నారు. తుమ్మలపల్లి క్షేత్రయ్యవారి కళాక్షేత్రంలో డా.బీ.ఆర్ అంబేద్కర్ రాష్ట్రస్థాయి సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రులు ఆదిమూలపు సురేష్, నాగార్జున, ఎమ్మెల్యే మల్లాది విష్ణు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మయన్మార్ నుంచి వచ్చిన బౌద్ధ భిక్షువులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. బడుగు, బలహీన,అణగారిన,దళిత వర్గాలకు సీఎం పెద్ద పీట వేశారని అన్నారు. చిట్టచివరి వారికి సైతం సంక్షేమం అందాలనే లక్ష్యంతో ఆయన పనిచేస్తున్నారు. అవినీతి లేని పాలన.. పారదర్శకత.. జవాబుదారీ తనం మా ప్రభుత్వం ఎంచుకున్న ప్రధాన లక్ష్యాలు. నేను ఉన్నాను...నేను విన్నానని పాదయాత్రలో ప్రజల కష్టాలు తెలుసుకున్నారు.



ఈ నాలుగున్నరేళ్లలో సీఎం జగన్ అండగా నిలిచారని మంత్రి అన్నారు. ప్రపంచం గర్వించదగిన రీతిలో అంబేద్కర్ విగ్రహం మన రాష్ట్రంలో ఏర్పాటైందని మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. ఈనెల 19వ తేదీన విగ్రహం ఆవిష్కరణ వైభవంగా నిర్వహిస్తామన్నారు. సమాజంలో ఉన్న అసమానతలను తొలగించేందుకు కృషి చేసిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్.. అని ఆయన భావజాలాన్ని భుజాన వేసుకుని పాలన చేస్తున్న ఒకే ఒక్కడు సీఎం జగన్ అని మంత్రి మేరుగ నాగార్జున కొనియాడారు. అంబేద్కర్ ఆలోచనలతో పాలన చేస్తూ చరిత్ర పుటల్లో సీఎం జగన్ తన పేరు లిఖించుకున్నారన్నారు. సీఎం జగన్ భావితరాల భవిష్యత్తు కోసం పనిచేస్తున్నారని మంత్రి అన్నారు. అంబేద్కర్ విగ్రహం పెడతామని మోసం చేసిన వ్యక్తి చంద్రబాబు అని అన్నారు. గత పాలనలో అవమానాలు.. అవహేళనలు.. దాడులు.. చూశాం. సీఎం జగన్ వల్లే మేం రాజ్యాధికారం పొందగలిగాం. విజయవాడ నడిబొడ్డున అంబేద్కర్ విగ్రహం పెడతానని సీఎం చెప్పారు. చెప్పినట్లుగానే రూ. 425 కోట్లతో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేశారని మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. ఇంగ్లీష్ మీడియం పెడుతుంటే తెలుగు భాషను చంపేస్తున్నారని నానా యాగీ చేశారు. సీఎం జగన్ ధైర్యంగా పేదలకు ఇంగ్లీష్ మీడియం విద్యను అందిస్తున్నారు.

ఈ రోజు మావంటి వారు క్యాబినెట్‌లో ఉన్నారంటే సీఎం జగనే కారణమని మంత్రి అన్నారు. 25 అడుగుల అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు ఒక చరిత్ర అని ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. సీఎం జగన్ ఆలోచన అభినందనీయమని.. భారతదేశంలో ఏపీ అగ్రగామిగా నడవాలంటే అంబేద్కర్ ఆలోచనలతోనే సాధ్యమన్నారు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగించే ప్రభుత్వం.. వైఎస్ జగన్ ప్రభుత్వమని విష్ణు అన్నారు.

# టోల్‌ప్లాజాల వద్ద భారీగా రద్దీ...

**తిరుగు ప్రయాణాలతో రోడ్లన్నీ కిటకిట**

**హైదరాబాద్,జనవరి17(వెలుతురు):** సంక్రాంతి పండుగ నేపథ్యంలో పల్లెలకు వెళ్లిన ప్రజలు మళ్లీ పట్నం బాట పట్టడంతో రహదారుల్లో రద్దీ ఏర్పడింది. పలు మార్గాల్లో తీవ్ర ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. పండుగ సెలవులు ముగియడంతో హైదరాబాద్ నగరానికి తిరిగి వస్తున్నారు. ఈ క్రమంలో హైదరాబాద్‌కు వచ్చే రహదారులపై ఉన్న టోల్‌ప్లాజాల వద్ద వాహనాల రద్దీ పెరిగింది. ముఖ్యంగా ఆంధ్రా ప్రాంతం నుండి వేల వాహనాల్లో ప్రజలు హైదరాబాద్ చేరుకుంటున్నారు. దీంతో విజయవాడ-హైదరాబాద్ రహదారిపై ఉన్న టోల్ ప్లాజాల వద్ద వాహనాల రద్దీ భారీగా పెరిగింది. చౌటుప్పల్ మండలం పంతంగి టోల్ ప్లాజా వద్ద హైదరాబాద్ వైపు 10 టోల్ బూత్‌లను అధికారులు ఓపెన్ చేశారు. అదేవిధంగా కేతేపల్లి మండలం కొర్లపాడ్ టోల్ ప్లాజా వద్ద 8 బూత్‌లు ఓపెన్ చేశారు. ఫాస్టాగ్ సిస్టం ద్వారా సెకన్ల వ్యవధిలోనే వాహనాలు టోల్ గేట్ దాటుతున్నాయి. సూర్యాపేట, ఘట్ కేసర్ టోల్ ప్లాజా వద్ద ఆంధ్రప్రదేశ్ నుంచి హైదరాబాద్‌కు వచ్చే వాహనాల వల్ల భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడిందని పోలీసులు చెబుతున్నారు. ఘట్ కేసర్ టోల్ ప్లాజా వద్ద మొత్తం 12 బూత్?లకుగానూ 6 బూత్?లను హైదరాబాద్ వైపు తెరిచారు. జనగామ, వరంగల్, నిజామాబాద్, సిద్దిపేట్, విజయవాడ, కర్నూల్, ఘట్ కేసర్ టోల్ ప్లాజా మీదుగా వాహనాలు హైదరాబాద్ చేరుకుంటున్నాయి. ట్రాఫిక్ నియంత్రణకు రాచకొండ పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. అండర్ పాస్‌లు లేని చోట, క్రాసింగ్‌ల వద్ద బారికేడ్లు ఏర్పాటు చేశారు.



# డబ్బు రాజకీయం జోగురామన్నదే

**డీసీసీబీ ఛైర్మన్ అడ్డి భోజారెడ్డి విమర్శ**

**ఆదిలాబాద్,జనవరి17(వెలుతురు):** అభివృద్ధి కోసమే కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు డీసీసీబీ ఛైర్మన్ అడ్డి భోజారెడ్డి స్పష్టం చేశారు. బుధవారం ఆదిలాబాద్ పట్టణంలోని ప్రజా సేవా భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. డబ్బు కోసమే పార్టీ మారినట్లు మాజీ ఎమ్మెల్యే జోగు రామన్న చేసిన వ్యాఖ్యలను ఖండించారు. డబ్బు కోసం రాజకీయం చేసిన చరిత్ర రామన్నదే అన్నారు. రిమ్స్ లో అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలను అమ్ముకున్నారని ఆరోపించారు. అమ్ముడు పోయారన్న వ్యాఖ్యలపై దీపాయిగూడలోని హనుమాన్ మందిరంలో ప్రమాణం చేయడానికి రావాలని సవాల్ చేశారు. కాంగ్రెస్ నాయకులు వెంకట్ రెడ్డి, జంగు పటేల్, భోజారెడ్డి, సుజాత్ అలీ, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# హిట్ అండ్ రన్‌కు వ్యతిరేకంగా ర్యాలీ

**ఆదిలాబాద్,జనవరి17(వెలుతురు):** కేంద్ర ప్రభుత్వం తీసుకురానున్న హిట్ అండ్ రన్ చట్టానికి వ్యతిరేకంగా ఆదిలాబాద్‌లో లారీ డ్రైవర్లు, క్లీనర్ల సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ చట్టం వల్ల నిరుపేద డ్రైవర్లు ఇబ్బందులకు గురవుతారని ఆ సంఘం నాయకులు తెలిపారు. హిట్ అండ్ రన్ చట్టాన్ని రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టరేట్ వరకు ర్యాలీ చేపట్టారు.

# ఉట్నూరులో ఇంటర్ లీగ్ పోటీలు

**ఆదిలాబాద్,జనవరి17(వెలుతురు):** ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్‌లో బుధవారం ఇంటర్ లీగ్ సొసైటీ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. గిరిజన, సాంఘీక, బీసీ,జనరల్, మైనారిటీ సొసైటీలకు చెందిన 5వేల మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఈ పోటీలను ఎంపీ సోయం బాపూరావు, ఎమ్మెల్యేలు వెడ్మ బొజ్జు, అనిల్ జాదవ్ లు ప్రారంభించారు. ఈ క్రీడోత్సవానికి గిరిజన సంక్షేమ కార్యదర్శి వెంకట్ నర్సింహారెడ్డి, ఐటీడీఏ పీవో చాహత్ బాజ్ పై, సాంఘీక సంక్షేమ శాఖ కార్యదర్శి నవీన్ నికోలాస్ హాజరైయ్యారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

# మేడిగడ్డ కుంగుబాటుపై విచారణ

**రంగంలోకి దిగిన డీజీ రాజీవ్ రతన్**

**జయశంకర్ భూపాలపల్లి,జనవరి17(వెలుతురు):** కాళేశ్వరం ప్రాజెక్టులో కీలకమైన మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటుపై విచారణ చేపట్టేందుకు విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీ రాజీవ్ రతన్ రంగంలోకి దిగారు. బుధవారం ఆయన ఎస్పీ శ్రీనివాసులుతో కలిసి కాళేశ్వరం హరిత హోటల్‌లో ఇంజినీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. మేడిగడ్డతోపాటు కన్నెపల్లి పంప్ హౌస్ మునకకు కారణాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. బ్యారేజీని విజిలెన్స్ ఆఫీసర్లు పరిశీలిస్తున్నారు. వారంతా రెండ్రోజుల పాటు విచారణ చేపట్టి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనున్నట్లు తెలుస్తోంది.

# సుప్రీం తీర్పుకు వైసిపి వక్రభాష్యాలు

**టిడిపి ఎంపి కనకమేడల విమర్శలు**


**అమరావతి,జనవరి17(వెలుతురు):** స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పునకు వైసీపీ వక్రభాష్యం పలుకుతోందని టీడీపీ ఎంపీ కనకమేడల రవీంద్ర కుమార్




అన్నారు. ద్విసభ్య ధర్మాసనం తీర్పులో భిన్నాభిప్రాయాలు ఉన్నాయన్నారు. వీటిని యథాతథంగా చెప్పినా వైసిపి కావాలనే తప్పుదోవ పట్టించేలా మాట్లాడుతోందని అన్నారు. బుధవారం ఆయన ఎన్టీఆర్ భవన్ లో మాట్లాడుతూ.. 'కోర్ట్ తీర్పులను కూడా రాజకీయాలకు వాడుకునే స్థాయికి వైసీపీ, సాక్షి పత్రిక దిగజారింది. జస్టిస్ అనిరుద్ బోస్ ధర్మాసనం 82 పేజీల తీర్పు ఇచ్చింది. సెక్షన్ 17ఏ వర్తింపునకు సంబంధించి ఇద్దరు జడ్జి లు భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తపరిచారు. దీనితో ఈ అంశాన్ని చీఫ్ జస్టిస్ ముందు ఉంచుతామని చెప్పారు. లార్జర్ బెంచ్‌కి ఈ అంశాన్ని రిఫర్ చేయాలని కోరతామని పేర్కొన్నారు. 2021 డిసెంబర్ 9న ఈ అంశంపై కేసు పెట్టారు. 2018 జులై 26న 17ఏ అమల్లోకి వచ్చింది. ఈ కేసులో 2018లో దర్యాప్తు చేసినట్టు ఎలాంటి ఆధారాలు లేవని కోర్టు పేర్కొంది. జస్టిస్ అనిరుద్ బోస్ 17ఏ వర్తించదు అని, భేలా త్రివేది వర్తిస్తుంది అని చెప్పారు. అడ్వకేట్ జనరల్ స్థాయిలో ఉండి పొన్నావోలు సుధాకర్ రాజకీయ వ్యాఖ్యలు చేయడం తగదు. సాక్షి కోర్ట్ ధిక్కరానికి పాల్పడింది. పొన్నావోలు చేసిన వ్యాఖ్యలను కోర్టు చెప్పినట్టు నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా. సీఎం జగన్ కోర్టుల్లో స్టే తెచ్చుకుని పబ్బం గడుపుతున్నారు. ఆయన జేబుసంస్థ సీఐడీ చంద్రబాబుపై కేసులు పెట్టిందని కామెంట్స్ చేశారు.


# మోడల్ మున్సిపాలిటీగా నల్లగొండ అభివృద్ధి: కోమటిరెడ్డి

**నల్లగొండ,జనవరి17(వెలుతురు):** నల్లగొండను మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతానని రోడ్లు, భవనాల శాఖ మంత్రికోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. బుధవారం నల్లగొండలో మున్సిపల్ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయంలో కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. నల్లగొండ నలువైపులా ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ నిరుపేదల సొంతింటి కలను నిజం చేస్తామన్నారు. 6 గ్యారంటీలను 100 శాతం అమలు చేస్తామని స్పష్టం చేశారు. క్యాబినెట్‌లో కల్యాణలక్ష్మి, షాదీముబారక్, ఆర్థిక సహాయంతో పాటు తులం బంగారం పై నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. మంత్రి వెంట కలెక్టర్ హరి చందన దాసరి, అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ కందుకూరి వెంకటేశ్వర్లు, పబ్లిక్ హెల్త్ ఈఈ సత్యనారాయణ, ఆర్డీవో రవి, తదితరులు పాల్గొన్నారు.






ఆధునిక సమాజం మరో ప్రమాదంలో ఉంది.. ఆ ప్రమాదం పేరే 'బ్రెయిన్ క్'...పేరుకు తగ్గట్టే ఈ బ్రెయిన్ క్ ఒక్కసారి వచ్చిందంటే లైఫ్ ఒక్కసారిగా రివర్స్ అవుతుంది. 50 ఏళ్లు దాటిన ప్రతి అయిదుగురు మహిళల్లో ఒకరికి, ప్రతి ఆరుగురు పురుషుల్లో ఒకరికి ఈ క్ వచ్చే అవకాశం ఉందని ప్రపంచ ఆరోగ్య గణాంకాల సారాంశం. కానీ సరైన చికిత్సతో, మనో నిబ్బరంతో ఈ క్ను తట్టుకొని తిరిగి సాధారణ జీవితాన్ని గడుపుతున్న వాళ్లూ ఉన్నారు.



# బ్రెయిన్ స్ట్రోక్...
## మామూలు జీవితం సాధ్యమే!

### అసలు ఇంతకీ బ్రెయిన్ స్ట్రోక్ అంటే ఏమిటి? తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏంటి?

మెదడుకు రక్త సరఫరా నిలిచిపోయినప్పుడు ఎదురయ్యే సమస్య 'బ్రెయిన్ స్ట్రోక్'. మరో మాటలో చెప్పాలంటే...పక్షవాతం. ఎవరికైనా రావచ్చు. దీనికి వయోభేదం లేదు. ఈ స్ట్రోక్ ఒక్కోసారి మరణానికి దారి తీయడమో లేక ఆ వ్యక్తి పూర్తిగా అంగవైకల్యానికి గురికావడమో జరుగుతుంది. 2030 నాటికి ఈ స్ట్రోక్ బారిన పడేవాళ్ల సంఖ్య రెండింతలు అవుతుందని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. దురదృష్టవశాత్తూ ఈ మధ్య ఈ స్ట్రోక్‌కు గురైన వాళ్లలో 19 ఏళ్ల వయసు వాళ్లు కూడా ఉంటున్నారు. దీని బారిన పడుతున్న వారిలో ఎక్కువ మంది అంగవైకల్యానికి గురవుతున్నారు. పూర్తిగా తమ పని చేసుకోలేని స్థితిలో పూర్తిగా అన్నిటికీ వేరొకరి మీద ఆధారపడాల్సిన పరిస్థితి వస్తోంది.

### కారణాలు

డయాబెటిస్, హైపర్‌టెన్షన్ లక్షణాలు ఉన్నవారే ఈ మధ్య కాలంలో ఎక్కువగా స్ట్రోక్ బారిన పడుతున్నారు.

### మరికొన్ని...

1) ధూమపానం, మద్యపానం... ఇవన్నీ ప్రధానమైనవి. కానీ, మన చేతుల్లో ఉన్నవే. వీటిని ఎంత నియంత్రించుకుంటే స్ట్రోక్ రాకుండా శరీరాన్ని కాపాడుకోవచ్చు.

2) వయసు మీరడం, జెనిటిక్ డిస్‌పొజిషన్ వంటివి కూడా స్ట్రోక్ రావడానికి కారణాలే!

### పరిస్థితులు మారుతున్నాయి!

ఆహారపు అలవాట్లు మారిపోతున్నాయి. జంక్ ఫుడ్, వేళకాని వేళలో ఆహారం తినడం, స్ట్రెస్ లెవల్స్ ఎక్కువగా ఉండటం ఇవన్నీ స్ట్రోక్‌కు దారి తీస్తున్నాయి. యువతీయువకుల్లో చాలా మంది ఈ స్ట్రోక్‌కు గురవుతున్నారు. అయితే వీళ్లు రికవర్ కావడానికి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. అలా కొంత మంది పూర్తిగా నయమై మళ్లీ మామూలు స్థితికి వచ్చినవాళ్లూ ఉన్నారు. బ్రెయిన్‌కు ఎదైనా బలమైన గాయం తగిలితే మెదడు వాచిపోతుంది. దీన్ని వైద్య పరిభాషలో 'డిఫ్యూజ్ ఎక్సోనెల్ ఇంజ్యూరీ' అంటారు. ఇలాంటి కేసుల్లో కూడా స్ట్రోక్ వస్తే రికవర్ కావడం ఒకప్పుడు కష్టంగా ఉండేది. అయితే ఇప్పుడు పరిస్థితి మారుతోంది.

### మానసిక స్థైర్యమే అసలైన వైద్యం!

స్ట్రోక్‌కు గురైన వాళ్లకు రీహ్యాబిలిటేషన్ చాలా ముఖ్యం.

బ్రెయిన్ స్ట్రోక్‌కు గురైన పేషెంట్లు మానసికంగా ఎంతో క్రుంగిపోతారు. ఒక్కోసారి డిప్రెషన్‌లోకి వెళిపోతారు. ఓ స్నేహితునిగా, ఓ మెంటర్‌గా పేషెంట్ల మానసిక స్థితిని మెరుగుపరచాల్సిన బాధ్యత డాక్టర్‌పైన, కుటుంబసభ్యులపైన ఎప్పుడూ ఉంటుంది.

ఈ స్ట్రోక్‌కు గురైన వారు వారంతట వారు ఏ పని చేసుకోలేరు కాబట్టి ఆ బాధ్యత అంతా రీహ్యాబిలిటేషన్ సిబ్బంది మీదే ఉంటుంది. ఇందులో పేషెంట్ కుటుంబ సభ్యుల పాత్ర కూడా కీలకమే.

పేషెంట్ ఆహారపు అలవాట్లు, అతని ఇష్టాయిష్టాలు కేవలం వారి హెల్పర్‌కే తెలుస్తాయి. ఇవన్నీ రీహ్యాబిలిటేషన్‌లో డాక్టర్లకు సరైన చికిత్స అందించడానికి తోడ్పడతాయి.

పేషెంట్‌కూ అన్ని వేళలా చికిత్స అందించడానికి ఫిజియోథెరపిస్ట్, ఆక్యుపేషనల్ థెరపిస్ట్, సైకాలజిస్ట్, ఫిజియాట్రిస్ట్, పారామెడికల్ డాక్టర్లు సిద్ధంగా ఉండేలా చూసుకోవాలి.

### డైట్ చార్ట్ ఏంటి?

లోకొలెస్ట్రాల్, ఫైబర్ కంటెంట్ ఎక్కువ ఉన్న ఆహారం తీసుకోవడం ఎంతో మంచిది.

రీహాబ్‌లో ఇచ్చే డైట్‌నే ఫాలో కావాల్సిన అవసరం ఉంది. ఇంటికెళ్లాక కూడా వీటిని ఫాలో అయితే మళ్లీ స్ట్రోక్ వచ్చే అవకాశాలు తగ్గించుకోవచ్చు.


### పూర్తిగా నయం అవుతుందా..?

స్ట్రోక్ పూర్తిగా నయమవుతుందా అంటే కచ్చితంగా చెప్పలేం. పేషెంట్ రీహాబ్‌లో చేరిన మూడు నెలలు చాలా కీలకం. మామూలు జీవితంలోకి వెళ్లి, ఉద్యోగాలకు వెళ్తున్న వాళ్లూ ఉన్నారు. ఒక వేళ వీల్‌చైర్‌కే పరిమితమైనా, వాళ్ల పనులు వారు స్వతంత్రంగా చేసుకోగలుగుతారు. అయితే రికవరీ అనేది వారి శారీరక, మానసిక పరిస్థితుల మీద ఆధారపడి ఉంటుంది. ఎవరైతే సరైన సమయంలో స్ట్రోక్‌కు సరైన కారణం గుర్తించి, వైద్యం చేయించుకుంటే వారికి భవిష్యత్తులో ఏ ప్రమాదమూ ఉండదు.

---

## కాలేయాన్ని కడిగేస్తుంది..!

జీలకర్రలో శరీరానికి కాలసినన్ని యాంటీఆక్సిడెంట్లు, ఇతర పోషకాలతో పాటు కొన్ని ముఖ్యమైన తైలాలు, ఫైటోకెమికల్స్ పుష్కలంగా ఉన్నాయి. ఇవి కాలేయం లోని మలినాలను తొలగించడమే కాకుండా, జీర్ణశక్తినీ, వ్యాధినిరోధక శక్తినీ పెంచు తాయి. ఇతర పోషకాలతో పాటు జీలకర్రలోని, విటమిన్‌సి,కెరోటిన్, ఐరన్, పొటాషియం, మెగ్నీషియం, జింక్ శరీరంలోని హానికారక ఫ్రీరాడికల్స్‌ను నిలువరిస్తాయి. ఇందుకు ఒక టీస్పూను జీలకర్ర పొడి, అరస్పూను పటిక బెల్లంతో పరగడుపున తింటే చాలు!



శ్వాసకోశాల్లో ఏర్పడే ఇన్‌ఫెక్షన్లను, ఆస్తమా, బ్రాంకైటిస్ వంటి శ్వాసకోశ వ్యాధులను నియంత్రించ డంలో జీలకర్ర బాగా తోడ్పడుతుంది. జలుబు, దగ్గును తగ్గించడంలోనూ, ఛాతిలోని కఫాన్ని తొలగించడం లోనూ సమర్థవంతగా పనిచేస్తుంది. అందుకు స్పూను జీలకర్రను నీళ్లల్లో వేసి మరిగించి చల్లారాక తాగాలి.

జీలకర్రలోని కాపర్, జింక్, వంటివి ఎముక మజ్జను ఉత్తేజితం చేయడం ద్వారా, ఎర్ర రక్తకణాలు, ప్లేట్‌లెట్ల ఉత్పత్తి మెరుగవుతుంది.

రోజూ జీలకర్రను వాడటం వల్ల చర్మం కందిపోవడం, బొబ్బలు రావడం, మొటిమలు ఏర్పడటం వంటివి దాదాపు ఉండవు. జీలకర్రలో పాస్ఫరస్‌తో పాటు ఉండే క్యుమినాల్‌డిహైడ్, థైమాల్ వంటివి శరీరంలోని వ్యర్థాలను తొలగించడంలో కీలకంగా పనిచేస్తాయి.



## కిడ్నీలు సురక్షితంగా!

నిరంతరం పని చేస్తూ ఉండే కిడ్నీలను సురక్షితంగా కాపాడుకోవలసిన బాధ్యత మనదే! కాబట్టి వాటిలోని మలినాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయడం కోసం 'కి డ్నీ క్లెన్సింగ్' జ్యూస్‌లు తాగుతూ ఉండాలి.

**క్రాన్‌బెర్రీ జ్యూస్:** మూత్రపిండాల సమస్యలకు ఇది దివ్యౌషధం. మూత్రనాళ ఇన్‌ఫెక్షన్లను పారద్రోలి మూత్రాశయం, మూత్రమార్గాల్లోని బ్యాక్టీరియాను వెళ్లగొడుతుంది.

**బీట్‌రూట్ జ్యూస్:** దీన్లో యాంటీ కేన్సర్, యాంటీ ఆక్సిడెంట్ గుణాలుంటాయి. మూత్రం క్షారత్వాన్ని తగ్గిస్తుంది.

**పుచ్చరసం:** దీన్లో 92 శాతం నీరు ఉంటుంది. ఈ రసం తాగితే మూత్రపిండాల్లోని రాళ్లు కరిగి విసర్జించబడతాయి.

## పసిపిల్లల చర్మ సంరక్షణ కోసం..



పసిబిడ్డల మీదున్న ప్రేమ కొద్దీ వారి కోసం ఎంత ఖరీదైన కాస్మొటిక్స్‌నైనా తీసుకొస్తారు. కానీ, ఇప్పుడు మార్కెట్లో లభిస్తున్న చాలా ఉత్పత్తులు రసాయనాలతో నిండి ఉంటున్నాయి. ఇవి పిల్లల చర్మపు మృదుత్వాన్ని సంరక్షించకపోగా, చర్మం పొడిబారిపోయి ఒక్కోసారి దురద, బొబ్బలు వచ్చేలా చేస్తాయి. పెద్దవాళ్లతో పోలిస్తే పసిపిల్లల చర్మం సహజంగానే మరీ సున్నితంగా ఉంటుంది. దాన్ని కాపాడే విషయంలో ఎవరైనా ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిందే! కాకపోతే, వాళ్ల కోసం కొనే నూనెలు గానీ, క్రీములు గానీ, షాంపూలు, సబ్బులు గానీ సురక్షితమైనవై ఉండాలి. ఒకవేళ అవి రసాయనాలతో ఉంటే వారి చర్మాన్నే కాదు శరీరంలోని అంతర భాగాల్ని కూడా దెబ్బ తీసే ప్రమాదం ఉంది. అందువల్ల ప్రకృతి సహజమైన ఉత్పత్తులనే పిల్లల కోసం వాడాలంటున్నారు ఆయుర్వేద నిపుణురాలు డాక్టర్ సుభాషిణీ ఎన్. ఎస్. అలాంటి ప్రకృతిసిద్ధమైన ఉత్పత్తుల్లో కొన్ని...

కలబందలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ అంశాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి చర్మం మీద వచ్చే బొబ్బలు, దురద సమస్యల్ని తగ్గిస్తాయి.

వట్టివేరులో బ్యాక్టీరియాకు, ఫంగస్‌కు వ్యతిరేకంగా పనిచేసే మూలకాలు చాలా ఎక్కువ. దురద మంటలతో పాటు రక్తస్రావం కాకుండా ఆపే గుణాలు కూడా ఎక్కువే. అందువల్ల వట్టివేరుతో తయారు చేసిన ఏ ఉత్పత్తి అయినా, పిల్లల్ని చర్మ సమస్యల నుంచి కాపాడుతుంది.

శనగలు యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి చర్మాన్ని శుభ్రం చేయడమే కాకుండా, చర్మాన్ని మృదువుగా మారుస్తాయి. శనగల ఆధారంగా తయారుచేసిన షాంపూలైతే, పిల్లల జుత్తును కాంతివంతంగా మారుస్తాయి.

వావిలాకులో కూడా బ్యాక్టీరియాను, ఫంగస్‌ను నశింపచేసే గుణాలున్నాయి. చర్మం కందిపోవడం, ఇన్‌ఫెక్షన్లకు గురికావడం వంటి సమస్యలకు గురికాకుండా, చర్మం మీద వాపు, దద్దుర్లు రాకుండా కాపాడుతుంది.

ఎర్ర తామరలో చర్మ లావణ్యాన్ని కాపాడే మూలకాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి పిల్లల చర్మ ఆరోగ్యాన్ని కాపాడతాయి.

మొత్తంగా చూస్తే పిల్లల శరీర ఆరోగ్యానికి అవసరమైన పోషకాహారం అందిస్తూనే, చర్మ రక్షణ కోసం, ప్రకృతి సహజమైన తైలాలను, క్రీములను అందించడం అవసరం. వాటివల్ల పసిపిల్లల చర్మం కోమలంగా, మృదువుగా ఉంటుంది.

## 'సెక్స్ ఎడ్యుకేషన్'... బూతుపదం కాదు!

**ఏదో పార్టీలో తల్లిదండ్రులంతా ఓ చోట చేరి చర్చించుకుంటున్నారు. కాదుకాదు, వ్యవస్థ మీద దుమ్మెత్తిపోస్తున్నారు. వాళ్ల బాధేమిటో నాకు అర్థమైంది. ఏది సెక్స్ ఎడ్యుకేషనో తెలియకపోవడం వల్ల వచ్చిన ఇబ్బంది ఇది. లైంగికత మీద సరైన అభిప్రాయం లేనివారికి లైంగిక విద్య మీద మాత్రం గౌరవం ఎందుకు ఉంటుంది?**

**'అమ్మో! ఈ కాలం పిల్లలు తెలివిమీరిపోతున్నారు'**
**'నా మట్టుకు నాకు శోభనం గదిలో అడుగుపెట్టే దాకా...'**
**'సెక్స్ ఎడ్యుకేషన్ అంటూ అవాకులూ చవాకులూ పేలుతున్న మేధావుల్ని అనాలి'**
**'ఇంటర్నెట్ వచ్చేశాక ప్రతిదీ బహిరంగమైపోతోంది'**

సెక్స్ ఎడ్యుకేషన్ అంటే... జీవన నైపుణ్య విద్య. పెద్దలతో ఎలా మాట్లాడాలి, పిల్లలతో ఎలా వ్యవహరించాలి, గురువుల్ని ఎలా గౌరవించాలి, రోడ్డు మీద వెళ్తున్నప్పుడు ఎంత జాగ్రత్తగా ఉండాలి, అపరిచితుల్ని ఏమేరకు విశ్వసించాలి, సైకిలు ఎలా తొక్కాలి, కారు ఎలా నడపాలి... ఇలా జీవితంలో పనికొచ్చే చాలా చాలా విషయాల్ని మనం పిల్లలకు నేర్పుతుంటాం. ఆపాటి జాగ్రత్తలు లేకపోతే... జీవన సమరంలో నెగ్గుకురాలేరు. ఆ పాఠాల్లో సెక్స్ ఎడ్యుకేషన్ కూడా ఒకటి.


చాలామంది భావించినట్టు, సెక్స్ ఎడ్యుకేషన్ వల్ల బాధ్యతా రాహిత్యం పెరగదు. బాధ్యత అలవడుతుంది. బీమా చేసినంత మాత్రాన నష్టాలు సంభవించవని కాదు. ఆ కష్టనష్టాల్ని తట్టుకోగల శక్తి వస్తుంది. లైంగిక విద్య ఏం చేయాలో చెప్పదు. ఏం చేయకూడదో హెచ్చరిస్తుంది. అజ్ఞానాన్ని పటాపంచలు చేస్తుంది. అపోహల్నీ భయాల్నీ తొలగించి... సరైన పరిజ్ఞానాన్ని అందిస్తుంది. విపత్కర పరిస్థితుల్లో ఎలా వ్యవహరించాలో ఎరుకపరుస్తుంది. ఫలితంగా కౌమార బాలబాలికలకు బాధ్యత తెలుస్తుంది. విశృంఖలత్వం దరిదాపుల్లోకి కూడా రాదు. అజాగ్రత్త, అశ్రద్ధ ... అన్న మాటలు నిఘంటువులోంచి మాయమైపోతాయి. ఆ ఎరుకతోనే తమచుట్టూ రక్షణ వలయం నిర్మించు కుంటారు. ప్రలోభాలకూ ఉద్వేగాలకూ లోనుకాకుండా... పరిపక్వతతో వ్యవహరిస్తారు.

బాలబాలికలకు కొన్ని సందేహాలు వస్తుంటాయి. ఎవరికి చెప్పుకోవాలో తెలియదు. ఎలా పంచుకోవాలో అర్థం కాదు. సరిగ్గా ఆ సమయంలోనే తల్లిదండ్రుల పాత్ర చాలా ముఖ్యమైంది. లైంగికత విషయంలో తమకే తగని గందరగోళం ఉంటే, తమలోనే తికమక నెలకొని ఉంటే... పిల్లలకేం చెబుతారు? చెప్పినా, ఇంకాస్త తికమకపెడతారు. మరికొంత గందరగోళపరుస్తారు. దీనివల్ల నష్టమే ఎక్కువ. అయినా, మనం ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యుగంలో ఉన్నాం. మనం చెప్పకపోతే, పిల్లలు మరో మార్గంలో తెలుసుకుంటారు. ఆ తెలుసుకునే విషయం... అసత్యం కావచ్చు, అర్ధసత్యం కావచ్చు. ఆ సమాచారం వారిని తప్పుదోవ పట్టించినా పట్టించవచ్చు. దయచేసి ఆ పరిస్థితి రానివ్వకండి. నిజాల్ని సున్నితమైన భాషలో, శాస్త్రీయ పరిజ్ఞానాన్ని జోడించి చెప్పండి. ఉప ప్రశ్నలకూ అనుబంధ ప్రశ్నలకూ ఓపిగ్గా జవాబు ఇవ్వండి.

పిల్లల ముందు తల్లిదండ్రులు ఒకరి పట్ల ఒకరు ప్రేమను వ్యక్తం చేసుకోవచ్చా, యాదృచ్ఛికంగా ఏ ఇబ్బందికరమైన భంగిమలోనో వారికి కనిపిస్తే? పిల్లల ముందు తలెత్తుకోలేని పరిస్థితే వస్తే?... తదితర ప్రశ్నలు వ్యక్తం చేస్తుంటారు చాలామంది. నిజమే, ప్రతి కుటుంబంలో ఏదో ఒక సమయంలో ఎదురయ్యే ఇబ్బందే ఇది. ఆ సమయంలో ఎలా స్పందించాలన్నది పిల్లల వయసును బట్టి ఉంటుంది. ఆ సమయంలో జీవితభాగస్వామిని ఒళ్లో కూర్చోబెట్టుకుని ఉన్నారనుకోండి, 'ఇది మీ అమ్మ సీటు' అంటూ తేలిగ్గా నవ్వేయవచ్చు. ఆ ఒక్క దృశ్యంతోనే వాళ్ల మనసులు కలుషితం అవుతాయని బెంగపడాల్సిన పన్లేదు.

### పిల్లల గదిలోకి పెద్దలు వెళ్లినా..

పెద్దల గదిలోకి పిల్లలు వెళ్లినా... అనుమతి తీసుకున్నాకే అడుగువేయడం మంచి పద్ధతి. బాల్యం నుంచీ కొన్ని ప్రాథమికమైన మర్యాదలు నేర్పితే... ఇలాంటి ఇబ్బందులు ఉండనే ఉండవు.



## పాలకూర తింటే కిడ్నీలో రాళ్లు వస్తాయా?

ఆకుకూరను కట్‌చేసి 5 నిమిషాల పాటు ఉప్పు నీటిలో ఉంచాలి. ఆ తర్వాత మంచినీటిలో మూడుసార్లు కడగాలి. దీని వల్ల ఆకు కూరలపై ఉన్న రసాయన అవశేషాలన్నీ తొలగిపోతాయి.

కడిగిన ఆకుకూరను కట్ చేసి తాళింపు వేసుకోవాలి.

ఆకుకూరలో ఉన్న నీటితోనే కూర మగ్గుతుంది. ఇలా ఉడికిన కూరను డైరెక్ట్‌గా తినొచ్చు. పప్పులో తాళింపు వేసుకోవచ్చు. ఇతర కూరగాయలు, మాంసాహారంతో కూడా కలిపి వండుకోచ్చు.



ఇలా వండుకున్న ఆకుకూరల్లో అన్ని పోషకాలు ఉంటాయి. ఉడికించి నీళ్లు పారబోస్తే చాలా విటమిన్లు పోతాయి.

ఇక పాలకూర తింటే కిడ్నీలో రాళ్లు వస్తాయా? అనే ప్రశ్నకు సమాధానం ఏమిటంటే... పాలకూర తింటే రాళ్లు రావు. కానీ రాళ్లు వచ్చే అవకాశం ఉన్నవారిలో ఒక్సాలేట్స్ వల్ల రాళ్లు ఏర్పడవచ్చు. సరైన మోతాదులో నీటి పదార్థాలు తీసుకోనివారు, ఎక్కువగా ఎండలో తిరిగే వారికి కిడ్నీలో రాళ్లు ఏర్పడే అవకాశం ఎక్కువ. వీలైనంత వరకు ఎక్కువ నీళ్లు తాగాలి. ఆహారంలో నీటి పదార్థాలు ఉండేలా చూసుకోవాలి.

## గవర్నర్ తమిళిసై ట్విట్టర్ అకౌంట్ హ్యాక్

**హైదరాబాద్, జనవరి 17 (వెలుతురు):** తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ ట్విట్టర్ (ఎక్స్) అకౌంట్ హ్యాక్‌కు గురైంది. సైబర్ నేరగాళ్లు గవర్నర్ ట్విట్టర్ అకౌంట్‌ను హ్యాక్ చేసినట్లు రాజ్ భవన్ అధికారులు వెల్లడించారు. ఈ మేరకు సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అధికారుల




ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న సైబర్ క్రైమ్ పోలీసులు ఘటనపై దర్యాప్తు చేపట్టారు.కాగా, ఇటీవలే దేశంలోని పలువురు ప్రముఖుల ఎక్స్ ఖాతాలు హ్యాక్‌కు గురవుతున్న విషయం తెలిసిందే. ఇటీవలే రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా సోషల్ మీడియా అకౌంట్ హ్యాక్ అయ్యింది. గతంలో ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఎక్స్ ఖాతా కూడా హ్యాక్‌కు గురైంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ ట్విట్టర్ ఖాతా కూడా హ్యాక్ అయిన విషయం తెలిసిందే. ఇప్పుడు గవర్నర్ ఎక్స్ ఖాతా హ్యాక్ అవడం తీవ్ర కలకలం రేపుతోంది.తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ ట్విట్టర్ (ఎక్స్) అకౌంట్ హ్యాక్‌కు గురైంది. సైబర్ నేరగాళ్లు గవర్నర్ ట్విట్టర్ అకౌంట్‌ను హ్యాక్ చేసినట్లు రాజ్ భవన్ అధికారులు వెల్లడించారు. ఈ మేరకు సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అధికారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న సైబర్ క్రైమ్ పోలీసులు. ఘటనపై దర్యాప్తు చేపట్టారు.కాగా, ఇటీవలే దేశంలోని పలువురు ప్రముఖుల ఎక్స్ ఖాతాలు హ్యాక్‌కు గురవుతున్న విషయం తెలిసిందే. ఇటీవలే రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా సోషల్ మీడియా అకౌంట్ హ్యాక్ అయ్యింది. గతంలో ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఎక్స్ ఖాతా కూడా హ్యాక్‌కు గురైంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ ట్విట్టర్ ఖాతా కూడా హ్యాక్ అయిన విషయం తెలిసిందే. ఇప్పుడు గవర్నర్ ఎక్స్ ఖాతా హ్యాక్ అవడం తీవ్ర కలకలం రేపుతోంది.

## జల్లికట్టు నిర్వహణలో వైసీపీ అరాచకం

**చిత్తూరు జనవరి 17(వెలుతురు):** జల్లికట్టు నిర్వహణలో వైసీపీ అరాచకం సృష్టించింది. జిల్లాలోని గుడిపల్లి మండలంలోని కోట చంబగిరి గ్రామంలో పార్టీలకు అతీతంగా గ్రామస్తులందరూ కలిసి జల్లికట్టును నిర్వహించడానికి అన్నీ ఏర్పాట్లు చేసుకున్నారు. అయితే ఇదంతా తామే చేసినట్లుగా వైసీపీ నేతలు గొప్పలకు పోయారు.. అలాగే ఇందుకు సంబంధించి వైసీపీ బ్యానర్లను కూడా కట్టారు. దీంతో గ్రామస్తులు



మూకుమ్మడిగా వైసీపీ నేతల చర్యలను ఖండించారు.వైసీపీ బ్యానర్లు ఎందుకు ఇక్కడ ఏర్పాటు చేశారని పలువురు గ్రామస్తులు వైసీపీ శ్రేణులను నిలదీశారు. జల్లికట్టును తామే నిర్వహిస్తున్నామని వైసీపీకి చెందిన పలువురు గ్రామస్తులతో వాగ్వాదానికి దిగారు. దీంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ చెలరేగడంతో అక్కడ తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. నిర్వాహకులైన నగేష్, మురగ రాజ్‌పై వలంటీర్ భర్త సోముతో పాటు వైసీపీకి చెందిన సంజయ్, నవీన్, రాజేంద్రలు రాళ్లతో దాడి చేశారు.ఈ దాడిలో నగేష్, మురుగరాజు తలకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఏరియా హాస్పిటల్‌కి తరలించారు.

## ఎపి ప్రయోజనాలను విస్మరించిన జగన్

### అభివృద్ధిని పట్టని సిఎం: కాల్వ

**అనంతపురం,జనవరి17(వెలుతురు):** రాష్ట్ర విభజన తరవాత ఆంధ్రుల సంక్షేమాన్ని, రాష్ట్రాభివృద్ధిని టిడిపి కాంక్షిస్తుంటే అందుకు భిన్నంగా జగన్ రాష్ట్ర వినాశనాన్ని కోరుకుంటున్నారని టిడిపి నేత మాజీమంత్రి కాల్వ శ్రీనివాసులు రెడ్డి అన్నారు. అవినీతికి కేరాఫ్‌గా ఉన్న జగన్ ప్రత్యేకహోదాతో పాటు ఇతర అంశాలను మాట్లాడడం లేదన్నారు. ఎపి సంక్షేమంపై మాట్లాడకపోవడం మరింత విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. విపక్షంలో ఉండగా రాష్ట్రంలో జరిగే అభివృద్ధిని నిరంతరం అడ్డుకుంటూ వచ్చిన జగన్ ఇప్పుడు అధికారం చేపట్టాక పూర్తి సర్వనాశనం చేశారని మండిపడ్డారు. అవాస్తవాలను ప్రచారం చేస్తున్న వైకాపా నేతలకు ప్రతిపక్షనేత చందంబాబును విమర్శించే అర్హత లేదన్నారు. చంద్రబాబు హయాంలో టిడిపి ప్రభుత్వం ప్రతిసంక్షేమ కార్యక్రమాన్ని పారదర్శకంగా చేపట్టి నిర్వహిచిందని అన్నారు. వైకాపా ప్రవర్తిస్తున్న అరాచక ప్రవర్తనను ప్రజలు గమనిస్తున్నారన్నారు. వారికి ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు.రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చీకటి జీవోలతో అరాచక పాలన సాగిస్తున్నాడని కాలవ శ్రీనివాసులు విరుచుకుపడ్డారు. ప్రజా స్వామ్య విలువలను, రాజ్యాంగం ప్రసాదించిన హక్కులను వైసీపీ ప్రభుత్వం కాలరాస్తోందన్నారు. వైసీపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక నిర్ణయాలపై హైకోర్టు చాలాసార్లు మొట్టికాయలు వేస్తున్నా జగన్ తీరు మారడంలేదన్నారు. జగన్ రెడ్డి దుష్టపాలనపై రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత ఉందన్నారు. ప్రజాస్వామ్యం పట్ల ఏమాత్రం గౌరవం లేని ముఖ్యమంత్రి నేతృత్వంలో కొంతమంది పోలీసు అధికారులు ప్రతిపక్ష పార్టీ నాయకులపైన, కార్యక్రమాలపైనా దుర్మార్గంగా వ్యవహరి స్తున్నారన్నారు. రాష్ట్రంలో సైకో జగన్ పాలన పోయి ప్రజలకు సుపరిపాలన అందించే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని అన్నారు.

## నేటి ఎన్టీఆర్ వర్ధంతికి ఏర్పాట్లు

**అనంతపురం,జనవరి17(వెలుతురు):** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతిని ఈనెల 18నఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు జిల్లా టిడిపి నేతలు తెలిపారు. జిల్లా పార్టీ కార్యాలయంలో ఉదయం ఎన్టీఆర్ వర్ధంతి నిర్వహిస్తామన్నారు.పార్టీ శ్రేణులంతా అన్ని ప్రాంతాల్లో వర్ధంతిని ఘనంగా నిర్వహించుకోవాలని కోరారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గం కేంద్రాలు, మండల కేంద్రాల్లో నిర్వహించాలన్నారు. ఇందుకోసం మెగా రక్తదాన శిబిరాలు, సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచ స్థాయిలో చాటినా... ప్రజల్లో రాజకీయ చైతన్యం తీసుకువచ్చిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందని అన్నారు. ఎన్టీఆర్ సినీనటుడిగా ఉన్న సమయంలోనే రాష్ట్రంలో కరవు నెలకున్న సమయంలో దిల్లీలో జోలిపట్టి భిక్షమెత్తి ప్రజలను ఆదుకున్నారని కొనియాడారు. పార్టీపెట్టిన తొమ్మిదినెలలోనే అధికారంలోకి వచ్చి పేదలకు శాశ్వత పక్కాగృహ నిర్మాణ పథకం వంటి సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనుడని అన్నారు.

## లిఫ్ట్‌లో ఇరుక్కుపోయిన గార్డు

### కాపాడి ఆస్పత్రిలో చేర్చిన పోలీసులు

**నిజామాబాద్,జనవరి17(వెలుతురు):** నిజామాబాద్ పట్టణంలో దారుణ ఘటన చోటు చేసుకుంది. కోటగల్లి షాపింగ్ కాంప్లెక్స్ లిఫ్ట్‌లో బుధవారం బ్యాంకు సెక్యూరిటీ గార్డు ఇరుక్కుపోయి.. రెండు కాళ్లు బయట, బాడీ లోపల ఉండిపోయింది. దీంతో వెంటనే అప్రమత్తమైన బ్యాంకు సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న ఫైర్ రెస్క్యూ టీం సహాయక చర్యలు చేప్పటారు. సెక్యూరిటీ గార్డ్ ని ప్రాణాలతో బయటకు తీశారు. సెక్యూరిటీ గార్డు గంటన్నర నరకం అనుభవించాడు. ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడు. ఈ ప్రమాదంలో సెక్యూరిటీ గార్డ్ మహేందర్ గౌడ్ రెండు కాళ్లు బయట.. బాడీ లిఫ్ట్‌లో ఇరుక్కుపోవడంతో కాళ్లు, చేతులు విరిగిపోయాయి.

# పోటీ నుంచి తప్పుకున్న వివేక్ రామస్వామి

### అమెరికా అధ్యక్ష రేసులో ఆసక్తి

### అమోవా నుంచే ట్రంప్‌కు లైన్ క్లీయర్

**వాషింగ్టన్,జనవరి17(వెలుతురు):** అమెరికా అధ్యక్ష ఎన్నికల రేసు నుంచి భారత సంతతి వ్యక్తి వివేక్ రామస్వామి వైదొలిగారు. మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఆయన మద్ధతు ప్రకటించారు. 2024 అమెరికా అధ్యక్ష ప్రాథమిక ఎన్నికల్లో భాగంగా అయోవా రాష్ట్రం నుంచి ప్రెసిడెన్షియల్ నామినేషన్ కోసం రిపబ్లికన్ పార్టీ నిర్వహించిన ఎన్నికల పక్రియలో పేలవ రీతిలో వెనుకబడడంతో రామస్వామి ఈ నిర్ణయం తీసుకున్నారు. ఫిబ్రవరి 2023లో ఆయన అధ్యక్ష ఎన్నికల రేసులోకి దూసుకొచ్చి హాట్ టాపిక్‌గా మారారు. ఇమ్మిగ్రేషన్, 'అమెరికా ఫస్ట్' నినాదాలతో ఆయన ఆకర్షించారు. తన బలమైన అభిప్రాయాలతో మొదట్లో చాలామందిని ఆకట్టుకున్నారు. ప్రెసిడెన్షియల్ రేసులో రిపబ్లికన్ ఓటర్లలో దృష్టిని ఆకర్షించగలిగారు. అయితే రామస్వామి ప్రచార వ్యూహం, విధానాలు మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నినాదాలకు దగ్గరగా ఉండడం మైనస్ అయ్యింది. దానికి తోడు రామస్వామిపై ట్రంప్ బహిరంగంగానే విరుచుకుపడుతూ వచ్చారు. ఒహియో స్థానికుడైన వివేక్ రామస్వామి కేరళ నుంచి అమెరికాకు వలస వెళ్లిన తల్లిదండ్రులకు జన్మించాడు. అధ్యక్ష ఎన్నికల రేసులో నిలిచి ప్రధాన పోటీదారుల్లో ఒకరిగా నిలిచిన విషయం తెలిసిందే.



వివేక్ రామస్వామి దారుణంగా విఫలమైన అయోవా రాష్ట్రం రిపబ్లికన్ కాకస్‌లో మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఘన విజయం సాధించారు. దీంతో రిపబ్లికన్ ప్రెసిడెన్షియల్ నామినేషన్ పక్రియలో ఆయన తన స్థానాన్ని మరింత పటిష్ఠం చేసుకున్నారు. అయోవా ఓటింగ్‌ను బట్టి చూస్తే రామస్వామికి అంత సానుకూలత లేదని స్పష్టమవుతోంది. రామస్వామిని డొనాల్డ్ ట్రంప్ బహిరంగంగా వ్యతిరేకించారు. 'మోసం' అంటూ సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేయించారు. దీంతో భారతీయ-అమెరికన్ అయిన వివేక్ రామస్వామికి ఆదరణ తగ్గిపోయింది. అయోవాలో రామస్వామికి 7.7 శాతం ఓట్లు రావడంతో ఆయన నాలుగవ స్థానంలో నిలిచారు. ప్రైమరీలో కీలకమైన అయోవా కాకసస్ ఎన్నికల్లో ట్రంప్ మెజారిటీ ఓట్లు సాధించారు. ఐరాస మాజీ రాయబారి నిక్కీ హేలీ, ఎలోరిడా గవర్నర్ రాన్ డిశాంటిస్‌లను వెనక్కి నెట్టి ట్రంప్ ముందు వరుసలో దూసుకుపోయారు. దీంతో రెండో స్థానం కోసం రాన్ డిశాంటిస్, నిక్కీ హేలీ మధ్య పోటీ నెలకొంది. ఇదే ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ తరఫున అధ్యక్ష అభ్యర్థిత్వం కోసం పోటీపడిన భారతీయ అమెరికన్ వివేక్ రామస్వామి ఏమాత్రం ప్రభావం చూపలేకపోయారు. దీంతో ఆయన కీలక నిర్ణయం తీసుకున్నారు.

2024 అధ్యక్ష ఎన్నికల బరిలో నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. రిపబ్లికన్ పార్టీ తరఫున అధ్యక్ష అభ్యర్థిని ఎన్నుకునేందుకు కొన్ని నెలల పాటు ప్రైమరీ ఎన్నికలు జరగనున్నాయి. అయోవాలో రిగిన పోలింగ్.. రిపబ్లికన్ అభ్యర్థిని ఎన్నుకునే పక్రియలో మొదటిది. అక్కడ ప్రస్తుతం విపరీతమైన మంచు కురుస్తున్నప్పటికీ ప్రజలు పెద్ద ఎత్తున ప్రజలు ఎన్నికల పక్రియలో పాల్గొనడం విశేషం. 1600 పోలింగ్ కేంద్రాల్లో జనం ఉత్సాహంగా ఓటింగ్ పక్రియలో పాల్గొన్నారు. స్థానిక కాలమానం ప్రకారం సోమవారం రాత్రి 7 గంటలకు పోలింగ్ ప్రారంభమైంది. ఇక ట్రంప్ అమెరికా అధ్యక్ష అభ్యర్థిత్వానికి పోటీ పడుతుండటం వరుసగా ఇది మూడోసారి. 2016లో ట్రంప్ అధ్యక్ష పదవి చేపట్టిన విషయం తెలిసిందే. ఆ తర్వాత 2020లో డెమొక్రటిక్ నేత జో బైడెన్ చేతిలో ఓటమిపాలయ్యారు. ఆ తర్వాత మళ్లీ ఇప్పుడు అధ్యక్ష పీఠం కోసం బరిలోకి దిగారు. అయితే, ఈ సారి ట్రంప్‌కు ఎన్నో అవాంతరాలు ఎదురయ్యాయి. ఇటీవలే ట్రంప్‌పై రెండు రాష్ట్రాలు వేటు కూడా వేశాయి. ప్రైమరీ ఎన్నికల్లో పోటీ చేయకుండా కొలరాడో, మైన్ రాష్ట్రాలు ఆయనను నిషేధించాయి. దీనిపై ఆయన అమెరికా సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

2020 అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ ఓటమి అనంతరం ఆయన మద్దతుదారులు నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన జో బైడెన్‌ను అడ్డుకునేందుకు 2021 జనవరి 6న యూఎస్ క్యాపిటల్‌పై దాడికి దిగిన విషయం విదితమే. వారిని సమర్థించి, హింసను ప్రేరేపించినట్టు ట్రంప్‌పై అభియోగాలున్నందున వచ్చే ఏడాది జరిగే అధ్యక్ష ఎన్నికల్లో పోటీకి ఆయన అనర్హుడని కొలరాడో సుప్రీంకోర్టు ఇటీవల స్పష్టం చేసింది.

# విపక్షాలకన్నా ముందుగానే శంఖారావం

### ఎన్నికల సన్నద్ధతలో వైసిపి అధినేత జగన్

### ప్రణాళికలు సిద్దం చేస్తున్న అనుచరగణం

**విజయవాడ,జనవరి17(వెలుతురు):** మరోమారు గెలుపే లక్ష్యంగా వైసిపి అధినేత, సిఎం జగన్ అడుగులు వేస్తున్నారు. రాజకీయాల్లో వస్తున్న మార్పులను గమనిస్తూ.. అందుకు అనుగుణంగా అభ్యర్థులను మారుస్తూ ముందుకు సాగుతున్నారు. తెరపైకి కొత్తవారిని తీసుకుని వస్తున్నారు. షర్మిల రాకతో పాటు, జనసేన, టిడిపి కూటమితో పాటు బిజెపిలు కూడా ప్రత్యర్థులుగానే ఉండనున్నారు. వీరిని ఎదుర్కొంటూ ముందుకు సాగాల్సి ఉంది. ఈ క్రమంలో నోటిఫికేషన్ రాక ముందు నుంచే ప్రజల్లో వైసీపి వాదం బలంగా వ్యాప్తి చేయాలని జగన్ పక్కా ప్లాన్ చేస్తున్నారు. అందులో బాగంగా 25న భీమిలి నుంచి ఎన్నికల శంఖారావం పూరించ నున్నారు. ఇప్పటికే అభ్యర్థుల జాబితాను దాదాపు ఖరారు చేస్తూ ఇన్‌ఛార్జులను నియమిస్తున్నారు. ఆఖరి నిమిషంలో ఒకట్రెండు తప్ప పెద్దగా మార్పులు ఉండబోవని వైసీపీ నేతలు చెబుతున్నారు. ఎన్నికల నాటికి ఎలాంటి అసంతృప్తి లేకుండా సాఫీగా ఎన్నికలకు వెళ్లేందుకు ముందే అభ్యర్థులను ఖరారు చేస్తున్నారు.

ఉన్నవారు ఉంటారు..పోయేవారు పోతారు..ఉన్నవారితోనే పోరాడాలనే పట్టుదలతో ఉన్నారు. దీనికితోడు తను నియమించిన వలంటీర్ల వ్యవస్థ బాగా పనిచేయగలదన్న ధీమాలో ఉన్నారు. అలాగే అన్ని కుటుంబాల కు అంతోఇంతో ఆర్థిక సాయం అందినందున వారే తన ఓటు బ్యాంకుగా భావిస్తున్నారు. ప్రతి ఇంటికి సంక్షేమం అందించామని దాన్నే జోరుగా ప్రచారం చేయాలని భావిస్తున్నారు. ఇంటింటికీ నేతలు వెళ్లి గతానికి ఇప్పటికి తేడాను వివరించాలని చెబుతున్నారు. వైనాట్ 175 నినాదాన్ని బలంగా వినించాలని చూస్తున్నారు. ఇప్పటికే వైఎస్ఆర్‌సీపీలో 59 మంది ఇన్‌ఛార్జులను



నియమిస్తూ మూడు జాబితాలను విడుదల చేశారు. ఇప్పుడు నాల్గో జాబితాపై కసరత్తు చేస్తోంది. జగన్ జిల్లా పర్యటనకు వెళ్లే నాటికి దాదాపు అన్ని నియోజకవర్గాల ఇన్‌ఛార్జుల నియామకాలు పూర్తి చేయాలని ప్లాన్ చేస్తున్నారు. నోటిఫికేషన్ వచ్చే నాటికి వారంతా ప్రజల్లో ఉండాలని వైసీపీ నినాదమే జనంలో ఉండేలా చూస్తున్నారు.పొత్తులతో ప్రతిపక్షాలు ఇంకా చర్చల దశలో ఉన్నారు. ఇంకా అభ్యర్థుల ఎంపికపై ఎలాంటి కసరత్తు చేయలేదు. పొత్తుల్లో భాగంగా సీట్లు ఖరారు చేసుకొని అభ్యర్థులను ప్రకటించే నాటికి అసంతృప్త రాగాలు తీవ్ర స్థాయిలో ఉంటాయని వైసీపీ భావిస్తోంది. ఆ వివాదాలను చల్లార్చే పనిలో ప్రతిపక్షాలు బిజీ అవుతాయని అది తమకు బాగా కలిసి వస్తుందని అంటున్నారు. దాన్ని ప్రజలకు చూపించి న్యూట్రల్ ఓటు బ్యాంకును తమవైపు తిప్పుకోవచ్చని భావిస్తోంది. ఓవైపు షర్మిల కూడా దూసుకొస్తున్నారు. మరోవైపు టీడీపీ, జనసేన కూటమి ఇలా అన్ని వైపుల నుంచి ఒత్తిడి పెరగ ముందేఅభ్యర్థులు ఖరారు చేయడంతోపాటు, ప్రజల్లోకి వెళ్లాలని వైసీపీ ప్లాన్. పార్టీ నేతలంతా గ్రామాల్లో ఇంటింటికీ తిరిగే టైంలోనే అధ్యక్షుడు జగన్ కూడా జిల్లాలు చుట్టేయాలని ప్లాన్ చేస్తున్నారు.ఈక్రమంలో నోటిఫికేషన్‌కు ముందే ఎన్నికల సన్నద్ధతతో ముందుకు సాగనున్నారు. ఇందుకోసం జనవరి 25న భీమిలిలో ఎన్నికల శంఖారావం పూరించనున్నారు. అధికారిక కార్యక్రమాలు తగ్గించుకొని పూర్తిగా పార్టీపైనే ఫోకస్ పెట్టబోతున్నారు. ఓవైపు బహిరంగ సభల్లో పాల్గొంటూనే పార్టీకి అనుబంధంగా ఉండే సంఘాల నేతలతో ముచ్చటించనున్నారు. సర్పంచ్‌లు, ఇతర స్థానిక ప్రజాప్రతినిధుల తో సమావేశం కానున్నారు. నోటిఫికేషన్ వెలువడే నాటికి రోజుకు రెండు సభల్లో పాల్గొనేలా వ్యూహాన్ని జగన్ రచిస్తున్నట్లు సమాచారం. ప్రతిపక్షాలు తీసుకొచ్చే మేనిఫెస్టుకు దీటుగా తాము అమలు పరిచిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని భావిస్తున్నారు.

అదే టైంలో మరో ఆకర్ష ణీయమైన ఎన్నికల హామీ పత్రం కూడా సిద్ధమవుతున్నట్టు తెలుస్తోంది. ఎన్నికల నాటికి వంద సభల్లో పాల్గొని తమ విధానాలు, అమలు చేసిన పథకాలు, అమలు చేయబోయే పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రత్యర్థులపై పైచెయి సాధించేలా వ్యూహాన్ని రచిస్తున్నారు. నూటికి నూరుశాతం ఎన్నికల హామీని అమలు చేశమన్న ప్రచారం హైలెట్ చేయాలన్నది వ్యూహంగా ఉంది.

# పట్టణాలకు బయలుదేరిన ప్రజలు

### సరదాగా సాగిన సంక్రాంతి

### ముగ్గుల పోటీలు...కోడిపందాలు

### సంబరంగా ముగిసిన వేడుకలు


**కోనసీమ,జనవరి17(వెలుతురు):** సంక్రాంతి పండుగ సంబరాలు ఆంధ్రాలో సరదాగా సాగింది. కనుమ, ముక్కనుమ ముగియడంతో ప్రజలు మళ్లీ పట్టణాల బాట పట్టారు. ముక్కనుమ ముగియడంతో బుధవారం నుంచే మళ్లీ పట్టణాలకు చేరుకునేందుకు పయనమయ్యారు. దీంతో రోడ్లన్నీ మళ్లీ వాహనాలతో రద్దీగా మారాయి. గత పక్షం రోజులుగా పల్లెల్లో రంగవల్లులతో కళకళలాడాయి. ముగ్గులు,ఎడ్ల పందాలు అలరించాయి. మహిళలు, చిన్నారులు ముగ్గులను తీర్చిదిద్దారు. సూర్యుడు దక్షిణాయం నుంచి ఉత్తరాయణంలో ప్రవేశించే శుభఘడియల్లో సంక్రాంతి సంబరాలు సరదాగా సాగాయాయి. గంగిరెద్దుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. హరిదాసులకు బియ్యం, కూరగాయలను ఇచ్చారు. చిన్నారులకు భోగి పళ్లు పోశారు. బొంగరాలు, గోలీలాటలు ఆడారు. గాలిపటాలను ఎగురవేశారు. సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టేలా సంబరాలు జరుపుకున్నారు. పలుచోట్ల కూచిపూడి నృత్యప్రదర్శన, తప్పెట గుళ్లు,దక్షిణ మధ్య రైల్వేవారి డప్పుల ప్రదర్శన, మహిళల సంప్రదాయక ప్రదర్శన, జానపద నృత్యాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. సంక్రాంతి పండగ గ్రామాలకు సరికొత్త శోభను తెచ్చిపెట్టింది. ఆయా గ్రామాలకు వచ్చిపోయే వాహనాలతో రహదారులు సందడిగా మారాయి. ఆర్టీసీ బస్సులు పండగ రోజు రద్దీని తలపించాయి. మొత్తంగా సంక్రాంతి సంబరాలు అంబరాన్ని తాకాయి. ఎక్కడికక్కడ సంప్రదాయ క్రీడలతో యువత కదం తొక్కింది. వేకువజామునే లేచి రోడ్లపై కట్టెల పొయ్యిలతో భోగిమంటలు వేశారు. ఇళ్ల ముందు రంగవల్లులు, గొబ్బిళ్లు, ఏ ఇంట చూసినా పిండివంటల ఘుమఘుమలే కనిపించాయి. పల్లె, పట్టణం అని తేడా లేకుండా వాడవాడలా భోగి పండగను ప్రజలు ఆనందోత్సాహాల మధ్య సంతోషంగా చేసుకొన్నారు. గ్రామాల్లో చూసినా హరిదాసులు, సన్నాయి మేళాలు, గంగిరెద్దుల ఆట, కోడి పందేల జోరుతో పండగ వాతావరణం ఉట్టిపడింది. ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. సంక్రాంతి పండగకు ధాన్యరాశుల రాకతో రైతన్నలు ఆనందోత్సాహాలతో ఎద్దుల పందేలకు సై అంటే సై అంటూ బండలాగుడు పందేలకు శ్రీకారం చుట్టారు. పోలీసులు ఈసారి కోడి పందేలు సంప్రదాయంగా నిర్వహించుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లో కత్తులు కట్టకూడదని గట్టి నిఘా ఏర్పాటు చేశారు. అయినాకొన్నిచోట్ల ప్రజాప్రతినిధుల జోక్యంతో కత్తులు కట్టి మరీ కోడి పందేలు నిర్వహించారు. గ్రామాలతో పాటు లంకల్లో పెద్దఎత్తున వీటిని ఏర్పాటు చేశారు. పందేలు చూడటానికి జనం పెద్దఎత్తున తరలివచ్చారు. పోలీసలు నిఘా ఫలితంగా ఎక్కడా అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోలేదు. కొన్నిచోట్ల కత్తులుకట్టి కోడి పందేలు ఆడినట్లు ఫిర్యాదులు వచ్చాయి. సంప్రదాయ ఆటలైన కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, కుస్తీపట్లు, రాళ్లు ఎత్తటం, కోలాటం వంటివి ఆడారు. ఇకపోతే కోనసీమలో కోడిపందాల కారణంగా కోట్లు చేతులు మారాయని అంటున్నారు. సంప్రదాయం పేరిట యధేచ్ఛగా పందాలు నిర్వహించారు. ప్రజాప్రతినిధుల అండతో జిల్లా వ్యాప్తంగా కోడిపందేలు పెద్దఎత్తున చేపట్టారు. సంప్రదాయం ముసుగులో నిర్వహించిన పందేల్లో వేలాది కోళ్లు నేలకొరిగాయి. ఇదే సందర్భంలో పందెంరాయుళ్లు చెలరేగిపోయారు. జిల్లాల్లో ప్రధాన బరుల్లో నిర్వహించిన పందేల్లో కోట్లు చేతులు మారాయి. అమలాపురం పట్టణానికి ఆనుకునే గ్రామీణ మండల పరిధిలోనూ విచ్చలవిడిగా బరులు వెలిశాయి. మండలాల్లో భారీ స్థాయిలో పందేలు నిర్వహించారు. గ్రామాల్లో పెద్దబరుల్లో పందేలు నిర్వహించారు. అనేక ప్రాంతాల్లో పందేలు నిరాటంకంగా సాగాయి.

కోడి పందేలు అనగానే అందరినోట కోజల అంటే పందెంలో ఓడిపోయిన కోళ్ల మాటే.. నిర్వాహకులు కోజల పంపిణీలో తలమునకలయ్యారు.

లువురు ప్రజాప్రతినిధులు, నేతలు పందేలను వీక్షించారు. వందలాదిగా తరలివచ్చిన కార్లు, వేల సంఖ్యలో ద్విచక్ర వాహనాలు, జనంతో తిరునాళ్లను తలపించింది.

## అయోధ్య నుంచి బాబుకు ఆహ్వానం..

**అమరావతి,జనవరి17(వెలుతురు):** అయోధ్య రామాలయంలో శ్రీరామ ప్రాణప్రతిష్ట కార్యక్రమానికి రావాల్సిందిగా ఇప్పటికే అనేక మంది ప్రముఖులకు ఆహ్వానాలు వెళ్లాయి. ఇందులో రాజకీయ, సామాజిక, వివిధ రంగాల ప్రముఖులు ఉన్నారు. తాజాగా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుకు కూడా అయోధ్యకు రావాలని ఆహ్వానం వచ్చింది. ఈనెల 22న అయోధ్య రామజన్మభూమి దేవాలయంలో ప్రాణప్రతిష్ట వేడుక జరుగనుంది. ఈ కార్యక్రమానికి రావాల్సిందిగా చంద్రబాబుకు శ్రీ రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ప్రతినిధులు ఆహ్వానం పంపారు. మరోవైపు అయోధ్యలో ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాలు ఈనెల 16 నుంచి ప్రారంభమయ్యాయి. 16 నుంచి 21 వరకు ప్రాణప్రతిష్ట కార్యక్రమాలు జరగనున్నాయి. జనవరి 18న ఆలయ గర్భగుడిలో రామ్‌లల్లా విగ్రహాన్ని ఉంచనున్నారు. 22వ తేదీ మధ్నాహ్నం 12:20 గంటలకు ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం మొదలుకానుంది. మధ్యాహ్నం 2:00 గంటల వరకు ఈ కార్యక్రమం జరుగనుంది.



Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at **SRI SHANTHI PUBLICCATIONS** H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. **EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609.** Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com